ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక




ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి
Publisher&Editor: 9391690609,Office :7893003409
aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com

సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

## కూకట్ పల్లిలో డ్రగ్స్ కలకలం
## ఆరుగురు అరెస్ట్



మంగళవారం 3 జూన్ 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 72 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

### తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నేరవేర్చే దిశగా
# ప్రజా ప్రభుత్వం

తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్ జూన్ 2 (అక్షరం న్యూస్):**

దశాబ్దాల పోరాటంతో తెలంగాణను సాధించుకున్నామని, పదేళ్ల తర్వాత తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తున్నామని తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అన్నారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో నేడు జరిగిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించి, ప్రజలనుద్దేశించి ఆయన ప్రసంగిస్తూ, రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడమే తమ ప్రభుత్వ ప్రధాన అజెండా అని స్పష్టం చేశారు. తాము అధికార పగ్గాలు చేపట్టే సమయానికి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ తీవ్ర గందరగోళంలో ఉందని, గత పదేళ్లలో నిర్లక్ష్యానికి గురైన అనేక కీలక వ్యవస్థలను ప్రస్తుతం చక్కదిద్దే పనిలో నిమగ్నమయ్యామని తెలిపారు.

మహిళా సాధికారతకు ప్రత్యేక చర్యలు

తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు మహిళలే మూలస్తంభాలని సీఎం అన్నారు. "కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా



### దేశంలోనే సుసంపన్నరాష్ట్రంగా
# తెలంగాణ
### డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



**ఖమ్మం, జూన్ 2 (అక్షరం న్యూస్):**
తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే సుసంపన్నంగా నిలిపేందుకు సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఖమ్మంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రం కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరులకు నివాళులర్పించారు. అలాగే జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ కుల మతాలకతీతంగా విద్యార్థులకు విద్యను అందిస్తున్నామని చెప్పారు.

రెవెన్యూ శాఖ పటిష్టతకు చర్యలు

రెవెన్యూ శాఖను పటిష్టం చేసేందుకు చర్యలు చేపట్టామని, ఇందులో భాగంగా ప్రతి గ్రామానికి పరిపాలన అధికారిని నియమిస్తున్నామని భట్టి తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా

# ప్రజల వద్దకే రెవెన్యూ సేవలు
### రేపటి నుంచి అన్ని మండలాల్లో సదస్సులు : మంత్రి పొంగులేటి

**హైదరాబాద్ జూన్ 2 (అక్షరం న్యూస్):**
తెలంగాణలో గత ప్రభుత్వం స్వార్థం కోసం రెవెన్యూ వ్యవస్థను దుర్వినియోగపరచిన విధానాన్ని, జరిగిన తప్పులను సరిచేసి మొత్తం వ్యవస్థను ప్రక్షాళన చేసి భూ పరిపాలనను ప్రజల వద్దకే తీసుకువెళ్తున్నామని రెవెన్యూ. హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. సోమవారం రెవెన్యూ సదస్సులపై సోమవారం అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు కోరిన విధంగా రాష్ట్రంలో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేలా భూభారతి చట్టాన్ని అమలులోకి తీసుకు వచ్చినట్లు చెప్పారు. జూన్ 3వ తేదీ నుంచి 20 వరకు రాష్ట్ర వ్యాప్తంగా భూ భారతి చట్టంలో భాగంగా మిగిలిన అన్ని మండలాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు. అన్నీ రెవెన్యూ గ్రామాలకు తహాశీల్దార్ తో కూడిన బృందం వెళు ్తందన్నారు. ప్రజల వద్దకే రెవెన్యూ అనే నినాదంతో భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరించి పరిష్కరిస్తుందన్నారు.

ఆనాటి ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాలతో..



### మరింత పకడ్బందీగా లేఅవుట్
# రెగ్యులరైజేషన్ స్కీం..

**25 శాతం సబ్సిడీ**
**మార్చి 31 వరకు రెగ్యులరైజేషన్ అవకాశం**
**ఎల్ ఆర్ ఎస్ పై మంత్రులు సమీక్ష**

**హైదరాబాద్ జూన్ 2 (అక్షరం న్యూస్):**
ఎల్ఆర్ఎస్ పథకం అమలును వేగవంతం చేసే కార్యక్రమంలో భాగంగా 25 శాతం సబ్సిడీ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీం (ఎల్ ఆర్ ఎస్)పై ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,



# బీసీ కులగణన దేశానికి ఆదర్శంగా నిలిచింది

సిద్ధిపేట: బీసీ కులగణన దేశానికి ఆదర్శంగా నిలిచిందని మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. ఇవాళ (జూన్2) తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా సిద్ధిపేటలోని క్రికెట్ స్టేడియంలో జాతీయ జెండాను మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా కలెక్టర్ మనుచౌదరి ఆవిష్కరించారు. సిద్ధిపేట పట్టణంలోని ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భగా మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడారు. కోటి మంది



### ప్రపంచ వాయు రవాణా పరిశ్రమలో భారత
# విమానయాన రంగం కీలకపాత్ర

న్యూఢిల్లీ: అంతర్జాతీయ వైమానిక రవాణా పరిశ్రమ లో భారత్ కీలకపాత్ర పోషిస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. విమానయాన రంగం, టాలెంట్ ఫర్ టెక్నాలజీ అండ్ ఇన్నొవేటర్స్, ఓపెన్ అండ్ సపోర్టివ్ పాలసీకి ఇండియా మార్కెట్‌లో అవకాశాలు ఉన్నాయని మోదీ చెప్పారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న భారత విమానయాన రంగంలో ప్రముఖ గ్లోబల్ కంపెనీలు పెట్టుబడులు పెట్టేందుకు అద్భుతమైన అవకాశాలు ఉన్నాయని తెలిపారు. న్యూఢిల్లీలోని భారత్ మండపంలో జరుగుతున్న అంతర్జాతీయ వైమానిక రవాణా సంఘం 81వ వార్షిక సాధారణ సమావేశంలో ప్రధానమంత్రి సోమవారం నాడు పాల్గొన్నారు. విమానయాన రంగంతోపాటు అంతర్జాతీయ సహకారం, వాతావరణ కట్టుబాట్లు, సమానమైన వృద్ధి ఎజెండాను ముందుకు తీసుకువెళ్లే వేదికగా ఈ సదస్సు సాగాలని ప్రధాని మోదీ ఆకాంక్షించారు. 'ఈ సదస్సులో చర్చించిన అంశాలు ప్రపంచ వైమానిక రంగంలో కొత్త దిశకు మార్గం సుగమం కావాలి. ఈ రంగంలో లెక్కలేనన్ని అవకాశాలను మనం అందిపుచ్చుకుని, వాటిని మరింత సమర్థవంతంగా వినియోగించుకోగలమనే



## తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నేరవేర్చే దిశగా

# ప్రజా ప్రభుత్వం

మార్చాలనే లక్ష్యంతో పని చేస్తున్నాం. వారికి ఇప్పటికే రూ.21 వేల కోట్ల సున్నా వడ్డీ రుణాలను అందించాం. పాఠశాలల నిర్వహణ బాధ్యతలను కూడా మహిళా సంఘాలకే అప్పగించాం. రుణాలు ఇచ్చి బస్సులు కొనుగోలు చేయించి, వాటిని ఆర్టీసీకి అద్దెకు తీసుకుని మహిళా సంఘాలకు ఆదాయం కల్పిస్తున్నాం. త్వరలోనే క్యూఆర్ కోడ్ కార్డు ద్వారా మహిళలకు ఉచితంగా వైద్యపరీక్షలు చేయించే పథకాన్ని కూడా తీసుకురాబోతున్నాం" అని రేవంత్ రెడ్డి వివరించారు.

రైతు సంక్షేమానికి అగ్ర తాంబూలం
రైతుల సంక్షేమమే ధ్యేయంగా తమ ప్రజా ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టిందని ముఖ్యమంత్రి తెలిపారు. "మేం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోపే రూ. 2 లక్షల లోపు రైతుల రుణాలను మాఫీ చేశాం. ఈ పథకం కింద రైతుల బ్యాంకు ఖాతాల్లో రూ.26 వేల కోట్లు జమ చేశాం. సన్నవడ్లు పండించిన రైతులకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ అందిస్తున్నాం. దీని ఫలితంగా రాష్ట్రంలో సన్న వడ్ల సాగు గణనీయంగా పెరిగింది. ప్రస్తుతం రాష్ట్రంలో రూ.2.75 లక్షల టన్నుల సన్న ధాన్యం ఉత్పత్తి అవుతోంది. రైతుల భూములపై ఎలాంటి వివాదాలు లేకుండా చేయడమే మా ప్రభుత్వ లక్ష్యం. అందుకోసమే 'భూభారతి' కార్యక్రమాన్ని తీసుకువస్తున్నాం" అని ఆయన పేర్కొన్నారు.

యువత, విద్య, వైద్య రంగాలపై ప్రత్యేక దృష్టి
ఉద్యోగ నియామకాల విషయంలో దేశంలోనే తెలంగాణ అగ్రస్థానంలో ఉందని సీఎం అన్నారు. నిరుద్యోగుల ఆకాంక్షలను నెరవేరుస్తూ వారి విశ్వాసాన్ని చూరగొన్నామని చెప్పారు. సివిల్స్‌కు ఎంపికైన వారికి ప్రోత్సాహకంగా రూ.లక్ష అందిస్తున్నామని, విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంచేందుకు యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేశామని తెలిపారు. "ప్రతి నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మిస్తున్నాం. ఇందుకోసం రూ.200 కోట్లతో భవన నిర్మాణ పనులు చేపట్టాం. గురుకుల విద్యార్థులంతా ఒకే ప్రాంగణంలో ఉండాలన్నది మా ప్రభుత్వ ఉద్దేశం" అని రేవంత్ రెడ్డి అన్నారు.

తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే విద్య, వైద్య రంగాలను ప్రక్షాళన చేసిందని ముఖ్యమంత్రి గుర్తుచేశారు. ప్రభుత్వ వసతి గృహాల్లో విద్యార్థులకు డైట్, కాస్మోటిక్ చార్జీలను పెంచామని, ఉస్మానియా ఆసుపత్రికి పూర్వవైభవం తీసుకొస్తామని హామీ ఇచ్చారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం పరిమితిని రూ.10 లక్షలకు పెంచినట్టు తెలిపారు. "వందేళ్లలో జరగని కులగణనను తెలంగాణ ప్రభుత్వం చేపట్టింది. ఈ విప్లవాత్మక నిర్ణయంతో కేంద్ర ప్రభుత్వంలోనూ కదలిక వచ్చింది. రాబోయే జనగణనలో కులగణన అంశాన్ని కూడా చేర్చుతామని కేంద్రం ప్రకటించింది" అని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు.
అంతకు ముందు. గన్ పార్క్‌లో అమరవీరుల స్థూపానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులర్పించారు. ఈ వేడుకలో పలువురు మంత్రులు పాల్గొన్నారు. మరోవైపు రాజ్‌భవన్‌లో జాతీయ జెండాను ఆవిష్కరించిన గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ.. తెలంగాణ అభివృద్ధి కొనసాగాలని ఆకాంక్షించారు.

## కూకట్ పల్లిలో డ్రగ్స్ కలకలం

# ఆరుగురు అరెస్ట్

హైదరాబాద్ మహానగరంలో మరోసారి డ్రగ్స్ కలకలం రేపుగుతుంది. కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రగ్స్ విక్రయిస్తున్న ముఠాను ఎస్ఓటీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీరు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అద్దంకి నుంచి వచ్చి కూకట్‌పల్లిలోని వివేకానంద నగర్ కాలనీలో డ్రగ్స్ విక్రయిస్తున్నారు ఈ నిందితులు. కాగా, పక్కా సమాచారంతో దాడి చేసిన ఎస్ఓటీ పోలీసులు.. ఆరుగురు డ్రగ్ పెడ్లర్లను అరెస్ట్ చేశారు. ఇక, ఈ నిందితుల నుంచి సుమారు 800 గ్రాముల ఎపిడ్రిన్, హెరాయిన్, 5 మొబైల్ ఫోన్లు, రూ.50 వేల నగదును స్వాధీనం చేసుకున్నారు. అయితే, ఈ డ్రగ్ ముఠాలో తిరుపతికి చెందిన ఓ కానిస్టేబుల్ ఉన్నట్లు తెలుస్తుంది. ప్రస్తుతం అతడు పరారీలో ఉన్నట్లు హైదరాబాద్ ఎస్ఓటీ పోలీసులు వెల్లడించారు.

మరోవైపు, సికింద్రాబాద్ లో కూడా భారీగా డ్రగ్స్ ను టీఎస్ నాబ్ పట్టుకుంది. నైజీరియాకి చెందిన ఇమాన్యుయల్ ను అదుపులోకి తీసుకున్నారు. ఇమాన్యుయల్ నుంచి 150 గ్రాముల కొకైన్ పాటు ఎక్టెన్సీ పిల్స్ ను స్వాధీనం చేసుకున్నారు. రెండు కోట్ల పైచిలుకు డ్రగ్స్ ని స్వాధీనం చేసుకున్నారు టీఎస్ నాబ్ సిబ్బంది. చదువుకోవడానికి ఇండియాకు వచ్చి డ్రగ్స్ అమ్ముతున్న ఇమాన్యుయల్.. ఇండియా నుంచి వస్త్రాల ఎగుమతి పేరుతో డ్రగ్స్ వ్యాపారం చేస్తున్నట్లు గుర్తించారు. ఒకడంత వస్త్రాల ఇంపోర్ట్ ఎక్స్ పోర్ట్ పేరుతో డ్రగ్స్ బిజినెస్ కొనసాగించాడు. ఒక్క నెలలోనే కోటి రూపాయలకు పైచిలుకు డ్రగ్స్ ను ఈ నైజిరియన్ అమ్మినట్లు తేలింది. ఇండియా- నైజీరియా మధ్య పలుమార్లు తిరుగుతూ డ్రగ్స్ స్మగ్లింగ్ చేశాడని టీఎస్ నాబ్ అధికారులు వెల్లడించారు

## మరింత పకడ్బందీగా లేఅవుట్

# రెగ్యులరైజేషన్ స్కీం..

శ్రీధర్ బాబు ఈరోజు సమీక్ష నిర్వహించారు.

కాగా, అనధికార లేఔట్లలోని ప్లాట్లను క్రమబద్ధీకరించేందుకు తెచ్చిన ఎల్ఆర్ఎస్‌ను మరింత పకడ్బందీగా అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్ర వ్యాప్తంగా గత నాలుగేళ్లలో ప్లాట్లు కొనుగోలు చేసిన వారికి మార్చి 31 వరకు రెగ్యులరైజేషన్ అవకాశం ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.

పది శాతం ప్లాట్లు రిజిస్టరైన లేఔట్లలో మిగిలిన ప్లాట్లను కూడా క్రమబద్ధీకరించుకోవడానికి అవకాశమివ్వాలని నిర్ణయించింది. నిషేధిత జాబితాలోని భూములపై ??అప్రమత్తంగా ఉండాలని మంత్రులు సూచించారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో చెల్లింపులు చేసి ప్లాట్లను రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు.

# ప్రజల వద్దకే రెవెన్యూ సేవలు

ఆనాటి ప్రభుత్వం తీసుకున్న అనాలోచిత నిర్ణయాల వల్ల రైతులు వారి ప్రమేయం లేకుండానే భూ సమస్యల్లో చిక్కుకున్నారని, సమస్యల గురించి ఎవరిని సంప్రదించాలో తెలియని పరిస్థితి ఉండేదని మంత్రి అన్నారు. ఏ సమస్యకైనా కోర్టు మెట్లు ఎక్కవలసిందేనని, కానీ ఈనాడు ఈ ఇందిరమ్మ ప్రభుత్వం వారి వద్దకే వెళ్లి ఎలాంటి రుసుము లేకుండా ఉచితంగానే వారి సమస్యలను పరిష్కరిస్తుందన్నారు. ఇప్పటికే ఈ దిశగా ప్రభుత్వం చేపట్టిన చర్యలు విజయవంతమయ్యాయని అన్నారు. మొదటగా నాలుగు పైలట్ మండలాల్లో 72 రెవెన్యూ గ్రామాలలో నిర్వహించిన సదస్సుల్లో 13 వేలకు పైగా దరఖాస్తులు రెండో విడతలో 28 మండలలో 421 రెవెన్యూ గ్రామాలల్లో నిర్వహించిన సదస్సుల్లో 42 వేల దరఖాస్తులు వచ్చాయని, వచ్చిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేసి ఇప్పటి వరకు 60 శాతం వరకు భూ సమస్యలు పరిష్కరించడం జరిగిందని అన్నారు. అధికంగా సాదా బైనామాలకు సంబంధించిన దరఖాస్తులు వచ్చాయని, ఈ అంశం కోర్టు పరిధిలో ఉందని, దీనికి త్వరలో పరిష్కారం చూపిస్తామని తెలిపారు.

ప్రభుత్వానికి, ప్రజలకు రెవెన్యూ శాఖ వారధి
ప్రభుత్వానికి ప్రజలకు రెవెన్యూ శాఖ వారధిగా ఉంటుందని, ఈ విభాగం సమర్థవంతంగా పనిచేసినప్పుడే ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలు ఆకాంక్షలు నెరవేరి ప్రభుత్వం కోరుకున్న ఫలితాలు లభిస్తాయని పొంగులేటి అన్నారు. ప్రజలు కోరుకుంటున్న దిశలో రెవెన్యూ వ్యవస్థ పనిచేయాలన్నారు. గత ప్రభుత్వంలో కొందరికే పరిమితమైన రెవెన్యూ సేవలు గ్రామ స్థాయిలో అందించడానికి తమ ప్రభుత్వం కృత నిశ్చయంతో ముందుకు వెళ్తుందన్నారు. ముఖ్యంగా కలెక్టర్లు మానవీయ కోణంలో భూ సమస్యలు పరిష్కరించాలని, ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పర్యటించి భూ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. ఈ రెవెన్యూ సదస్సుల్లో భాగంగా ప్రజల వద్దకు వెళ్లే రెవెన్యూ యంత్రాంగం మానవతా దృక్పథంతో వ్యవహరించి ప్రజలతో మమేకం కావాలని, వీలైనంతవరకూ వారి సమస్య పరిష్కారం చేసేలా వ్యవహరించాలన్నారు.

## ప్రపంచ వాయు రవాణా పరిశ్రమలో భారత విమానయాన రంగం కీలకపాత్ర

నమ్మకం నాకు ఉంది. ఇవాళ వందలాది కిలోమీటర్ల దూరాలు, ఖండాతర ప్రయాణాలు కొన్ని గంటల్లోనే చేయగలుగుతున్నాం. అయితే 21వ శతాబ్దపు ప్రపంచ కలలు, మన అనంతమైన ఊహలు ఆగిపోకూడదు. నూతన ఆవిష్కరణలు, సాంకేతికత అప్‌గ్రేడేషన్ గతం కంటే ఎంతో వేగంగా ముందుకు వెళ్తున్నాయని' మోదీ అన్నారు.నాలుగు దశాబ్దాల తర్వాత ఈ ఈవెంట్ ఇండియాలో జరుగుతోందని, ఈసారి చాలా మార్పులు వచ్చాయని ప్రధాని అన్నారు. ఇవాళ ఇండియా మరింత ధీమాతో ఉందని, గ్లోబల్ ఏవియేషన్ ఎకోసిస్టమ్‌లో భారత్ అతిపెద్ద మార్కెట్ మాత్రమే కాకుండా, విధాన నాయకత్వం, నవీకరణ, సమ్మిళత వృద్ధికి ప్రతీకగా ఉన్నామని చెప్పారు. ఈరోజు గ్లోబల్ స్పేస్ ఏవియేషన్ కన్వర్జెన్స్‌లో లీడర్‌గా భారత్ నిలిచిందని, దేశీయ పౌర విమానయాన రంగంలో గత దశాబ్ద కాలంలో ఇండియా చారిత్రక ఎదుగుదల అందరికీ తెలిసిందేనని అన్నారు.
కాగా, ఐఏటీఏ 81వ వార్షిక సాధారణ సమావేశంతోపాటు ప్రపంచ వైమానికి రవాణా శిఖరాగ సదస్సు (డబ్ల్యూఏటీఎస్) కూడా జూన్ 1న మొదలై జూన్ 3 వరకూ జరుగనుంది. ఈ సమావేశంలో ప్రపంచ విమానయాన పరిశ్రమ ప్రముఖులు, ప్రభుత్వ అధికారులు, అంతర్జాతీయ ప్రసార మాధ్యమాల ప్రతినిధులు సహా 1,600 మందికి పైగా ప్రతినిధలు హాజరవుతున్నారు.

## దేశంలోనే సుసంపన్నరాష్ట్రంగా

# తెలంగాణ

తెలంగాణ రాష్ట్రంలో సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని చెప్పారు. మన ఆడబిడ్డల ప్రయాణ ఖర్చులు ఆలోచించి వారి ప్రయాణ ఖర్చులు ఉచితం చేశామని గుర్తు చేశారు. గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల విద్యుత్ వినియోగిస్తున్న వారికి ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, నిరాశ్రయులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లు కేటాయించిందన్నారు. రైతులకు రుణ మాఫీ చేసి రైతులు తిరిగి రుణ మాఫీ పొందడానికి మార్గం సుగమం చేశామన్నారు. ప్రస్తుత యాసంగికి బోనస్ చెల్లించనున్నామని చెప్పారు.

మద్దులపల్లిలో రూ.20 కోట్లతో మార్కెట్ యార్డ్
మద్దులపల్లిలో 20 కోట్ల రూపాయలు ఖర్చు చేసి మార్కెట్ యార్డ్ నిర్మించుకుంటున్నామన్నారు. ఇందిరా మహిళ శక్తి కింద మహిళా మార్ట్, మహిళ క్యాంటీన్ లు ఏర్పాటు చేశామన్నారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో స్వయం సహాయక సభ్యులతో అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలు ఏర్పాటు చేశామని చెప్పారు. గురుకులాల్లో చదివే విద్యార్థుల కు 40 శాతం డైట్, కాస్మోటిక్ చార్జీలు పెంచామని తెలిపారు. వంద ఎంబీబీఎస్ సీట్ల సామర్థ్యం కలిగిన మెడికల్ కాలేజీలను రూ.130 కోట్లతో నిర్మించామన్నారు. రూ.20 కోట్ల నిధులతో రోడ్డు ప్రమాద ఘటనలో చికిత్స అందించేందుకు అత్యవసర విభాగాలు నిర్మించామని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులతో పాటు మైనార్టీ విద్యార్థులకు పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ అందిస్తున్నామని చెప్పారు.

ఖమ్మం నగరం చుట్టూ రింగ్ రోడ్డు
ఖమ్మం నగరం చుట్టూ జాతీయ రహదారులు రానున్నాయి, రింగ్ రోడ్డుకు చర్యలు చేపట్టామని భట్టి చెప్పారు. మున్నేరు నది పై తీగల వంతెన నిర్మాణం చేపడుతున్నామని చెప్పారు. అన్ని గ్రామ పంచాయతీలలో వైకుంఠ ధామం నిర్మించామన్నారు. అక్రమంగా గనులు తరలిస్తున్న వాహనాలను సీజ్ చేసి, 825 కేసులు నమోదు చేసి కోటి 36 లక్షల జరిమాన విధించడం జరిగిందని తెలిపారు. కొత్తగా కల్లూరు పట్టణాన్ని మున్సిపాలిటీ గా ఏర్పాటు చేశామన్నారు. సర్దార్ పటేల్ స్టేడియం లో 8 కోట్ల 50 లక్షలతో సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్ ఏర్పాటు చేశామని, సీఎం కప్ పోటీలకు ఖమ్మం జిల్లా నుండి 382 మంది క్రీడాకారులు పాల్గొని 20 బంగారు పతకాలు, 12 వెండి, 15 కాంస్య పతకాలు సాధించారని అన్నారు. భూ తాపాన్ని తగ్గించడానికి ప్రభుత్వం వన మహోత్సవం ప్రారంభించిందని, 2024-25 సంవత్సరానికి గాను 31 లక్షల మొక్కలు నాటే లక్ష్యంతో ఇప్పటికే 34 లక్షల మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టామని చెప్పారు.

# బీసీ కులగణన దేశానికి ఆదర్శంగా నిలిచింది

ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయడానికి చాలా కార్యక్రమాలు చేపట్టామని వివరించారు మంత్రి పొన్నం ప్రభాకర్.

రైతులకు పెట్టుబడి సాయం పెంచామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. దేశంలో ఎస్సీ వర్గీకరణ చేసిన తొలి రాష్ట్రం తెలంగాణ అని ఉద్ఘాటించారు. నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చామని తెలిపారు. 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీ ఏర్పాటు చేస్తున్నామని ప్రకటించారు. హైదరాబాద్‌లో అంతర్జాతీయ స్థాయి పోటీలు నిర్వహించామని చెప్పుకొచ్చారు. సిద్దిపేట, గజ్వేల్, హుస్నాబాద్, దుబ్బాక మున్సిపాలిటీ అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు. డ్రగ్స్‌పై నిఘా ఏర్పాటు చేసి, నిర్మూలించామని చెప్పారు. ప్రజాపాలనే పరమావధిగా, జిల్లాను మరింతగా అన్నిరంగాల్లో అభివృద్ధి చేసుకుంటున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

విశ్వవేదికపై తెలంగాణను అగ్రగామిగా నిలబెడుతున్నాం: మంత్రి శ్రీధర్ బాబు
విశ్వవేదికపై తెలంగాణను అగ్రగామిగా నిలబెడుతున్నామని మంత్రి శ్రీధర్ బాబు (%వీఱఱఅరవతీ ాతీఱఎస్త్ఘుతీ ధీఎబ%) తెలిపారు. ఇవాళ(జూన్2) తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా కరీంనగర్‌లో జాతీయ జెండాను మంత్రి శ్రీధర్ బాబు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మీడియాతో మాట్లాడారు. అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు అందజేస్తున్నామని ప్రకటించారు. తెలంగాణకి వేల కోట్ల పెట్టుబడులు సాధిస్తున్నామని చెప్పారు. హైదరాబాద్ వేదికగా గ్లోబల్ ఈవెంట్స్‌ను నిర్వహించామని తెలిపారు. భూ భారతితో రైతుల సమస్యలు పరిష్కరిస్తున్నామని మంత్రి శ్రీధర్ బాబు వెల్లడించారు.

కాళేశ్వరం కమిషన్ ఇచ్చిన నోటీసులతో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత రాజకీయం చేస్తోందని మంత్రి శ్రీధర్ బాబు మండిపడ్డారు. తెలంగాణలో ఇతర పార్టీలకి మనుగడ లేదని చెప్పారు. బీజేపీ, బీఆర్ఎస్‌ల డ్రామాను ప్రజలు చూస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటేనని కవిత చెప్పిందని గుర్తుచేశారు. తమకు బలమైన నాయకత్వం ఉందని స్పష్టం చేశారు. ఎవరు కుట్రలు చేస్తున్నారో బీఆర్ఎస్, బీజేపీ నేతలు తెల్చుకోవాలని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు

## బి ఆర్ ఎస్ ఆధ్వర్యంలో తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు



మహబూబాబాద్ జిల్లా/ కొత్త గూడ/ జూన్ 2(అక్షరం న్యూస్) కొత్త గూడ మండలం లోని బి ఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి
ఈ సందర్భంగా బి ఆర్ఎస్ మండల అధ్యక్షుడు వేణు యాదవ్ మాట్లాడుతూ ఎన్నో ఏండ్లుగా పోరాటాలు చేసి, ప్రాణాలను సైతం లెక్కచేయకుండా స్వరాష్ట్ర సాధన కోసం ఎందరో వీరులు ఉద్యమం చేసిన చరిత్ర తెలంగాణ మట్టికి ఉందని అన్నారు.
ఈ కార్యక్రమం లో బి ఆర్ ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఈసం సాయి కిరణ్, అధికార ప్రతినిధి బానోత్ నెహ్రు నాయక్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు ధనసరి శ్రీరాములు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు సల్లూరి సారంగపాణి, మైనార్టీ సెల్ అధ్యక్షులు యాకుబ్ పాషా,మాజీ ఎంపీటీసీ మోకాళ్ళ వెంకటేష్. మాజీ సర్పంచ్ బానోత్ వీరన్న, గుంజేడు ముసలమ్మ ట్రస్ట్ బోర్డ్ మాజీ చైర్మన్ వాసం వెంకన్న, కొత్తగూడ గ్రామ పార్టీ అధ్యక్షులు దారం సమ్మయ్య, పార్టీ సీనియర్ నాయకులు కాసర్ల సాంబయ్య,తేజవత్ మురళి నాయక్, అజ్మీర రాజన్న నాయక్, జిమ్మిడి శ్రీనివాస్, పస్తం ఎల్లయ్య, పినబోయిన అశోక్, బొల్లు శ్రీను,తదితరులు పాలుగోన్నారు.

## రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో, గ్రామపంచాయతీ కార్యాలయంలో, ప్రభుత్వ పాఠశాలలో, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆవరణలో జాతీయ జెండను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శులు, పిఎసిఎస్ చైర్మన్లు,అధికారులు, నాయకులు పాల్గొన్నారు

# ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**భద్రాద్రి కొత్తగూడెం జూన్ 02**
జూన్ 2 రాష్ట్ర అవతరణ దినోత్సవం వేడుకలను జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా ముందుగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఉదయం 9:15 నిమిషాలకు ఐడిఓసి కార్యాలయం లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీసుల గౌరవ వందరాన్ని స్వీకరించారు. కొత్తగూడెం ప్రగతి మైదానంలో రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, కొత్తగూడెం శాసనసభ్యులు సాంబశివరావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ముందుగా అమరవీరుల స్తూపం వద్ద అమరవీరులకు నివాళులర్పించారు. అనంతరం మంత్రి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం మంత్రి జిల్లా ప్రజలను ఉద్దేశించి, జిల్లాలో మరియు రాష్ట్రంలో చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలపై తన సందేశాన్ని వినిపించారు. ఈ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింబించేలా ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి. అనంతరం రవాణా శాఖ, తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ, పశుసంవర్ధక శాఖ, అగ్నిమాపక శాఖ మరియు వైద్యశాఖ లు చేపడుతున్న పలు కార్యక్రమాలపై ఏర్పాటు చేసిన శకటాలు ప్రదర్శించారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. నాణ్యమైన విత్తనం – రైతన్నకు నేస్తం, విత్తు కొద్దీ పంట అనే నినాదంతో రైతులకు విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని మంత్రి మొదలుపెట్టారు. ఈ సందర్భంగా పలువురు రైతులకు వివిధ రకాల విత్తనాలను అందజేశారు. సమరయోధుల ను మంత్రి సన్మానించారు. వివిధ శాఖల వారు చేపడుతున్న



# దశాబ్దాల తెలంగాణ ప్రజల కల కాంగ్రెస్ పార్టీ, తల్లి సోనియమ్మ వల్లనే సాధ్యపడింది .

### తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాలలో పాల్గొన్న మాజీ జెడ్పిటిసి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూన్ 2 (అక్షరంన్యూస్)

తెలంగాణ ప్రజల చిరకాల స్వప్నం ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన అని, రాష్ట్ర సాధన కోసం ప్రత్యక్షంగా , తెలంగాణ ప్రజల మనోభావాలను మానవతా దృక్పథంతో అర్థం చేసుకుని నాటి కాంగ్రెస్ పార్టీకేంద్ర ప్రభుత్వం, తల్లి సోనియమ్మ దయవలన తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని, తెలంగాణ ప్రజల దశాబ్దాల కల నెరవేరిందని, మాజీ జెడ్పిటిసి డిసిసి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ అన్నారు.

జూన్ 2వ తారీఖున తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కామేపల్లి మండలం కొమ్మినేపల్లి గ్రామపంచాయతీ, కామేపల్లి మండల కేంద్రంలోని ఎమ్మార్వో, ఎండిఓ, ఐకెపి వెలుగు, ఏవో తదితర ప్రభుత్వ కార్యాలయాల్లో జరిగిన రాష్ట్ర అవతరణ దినోత్సవ కార్యక్రమాల్లో మరియు ముచ్చర్ల %ఇ%రోడ్డులో నూతనంగా ఏర్పాటైన పురుగుమందుల దుకాణము ప్రారంభోత్సవ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ మాజీ జెడ్పిటిసి మేకల మల్లిబాబు యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1956లో జరిగిన ఆంధ్ర తెలంగాణ పెద్దల ఒప్పందమును ఆంధ్ర నాయకులు ఉల్లంఘించడం వలన తెలంగాణకు సాగునీటి వనరులలో, ఉద్యోగ అవకాశాలలో, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలలో తీరని అన్యాయం జరగటం వలన 1969 లో తొలి దశ తెలంగాణ ఉద్యమం జరిగిందని, నాటి నుండి 1200 మందికి పైగా విద్యార్థులు అమరవీరులయ్యారని, రాజకీయ కుట్రల వలన ఆ ఉద్యమం ఆగిపోయిందని, తరువాత 2000 సంవత్సరం తర్వాత మలిదశ తెలంగాణ ఉద్యమం చేపట్టడం జరిగిందని, శ్రీకాంతాచారి లాంటి నిరుద్యోగులు తెలంగాణ కోసం 300 మందికి పైగా బలిదానం చేశారని, కార్మికులు కర్షకులు ఉద్యోగులు, అధికారులు ఒకే తాటిపై నిలిచి మా తెలంగాణ మాకు కావాలని పెన్ డౌన్ కార్యక్రమం, సకలజనుల సమ్మె తదితర కార్యక్రమాల వల్ల ప్రభుత్వాన్ని నిలదీయడంతో, సమస్యను అర్థం చేసుకున్న సోనియమ్మ చలవతో 2014 ఫిబ్రవరి 18 వ తారీఖున ప్రత్యేక తెలంగాణ బిల్లును లోక్ సభలో, తర్వాత రాజ్యసభలో ఆమోదించటం జరిగిందని తెలిపారు. ఆంధ్రాలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా పతనమవుతుందని తెలిసినా తెలంగాణ కోసం త్యాగం చేసిన తల్లి సోనియమ్మకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామని తెలిపారు. జూన్ 2,2014 న ఏర్పడిన తెలంగాణ ప్రభుత్వం 3లక్షల కోట్ల మిగులు బడ్జెట్ తో ఉన్నది. కానీ గత పాలకుల నిర్లక్ష్యం వలన, చేసిన అరాచకాలు దోపిడీల వలన 10 సంవత్సరాల కాలంలో ఏడు లక్షల కోట్ల అప్పుతో వెనకబడిపోయింది. ఉపయోగంలో లేకుండా కొన్ని ప్రాజెక్టులను, పథకాలను పెట్టి అధికారులు నాయకులు దోచుకున్నారని, నిరుద్యోగం పేదరికం మాత్రం అంతే ఉన్నదని, వలసలను అరికట్ట లేకపోయిందని, ఉద్యోగాలు లేక నిరుద్యోగుల జీవితాలు ఇంకా రోజురోజుకి కష్టతరం అయ్యాయని



విమర్శించారు. ఈ సమయంలో అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి హయాంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పేదల అభివృద్ధికి సంక్షేమానికి రైతాంగ అభివృద్ధికి, ఉద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపడానికి విద్య వైద్యం కొరకు ఎంత ప్రయత్నాలు చేస్తూ ఉన్నది. దానిలో భాగంగా కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా ఉచిత కరెంటు మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, మరియు మేనిఫెస్టోలో ప్రకటించకుండానే రాజు యువ వికాసం కింద నిరుద్యోగులకు రుణాల మంజూరు, రేషన్ షాపులలో సన్న బియ్యం ఇంకా బీసీల కు కులగణన జరిపించి 42 శాతం రిజర్వేషన్, ఎస్సీ రిజర్వేషన్లు లాంటి బృహత్తర కార్యక్రమాలు దేశంలో ఎక్కడా లేని విధంగా సంచలనాత్మకమైన నిర్ణయాలు తీసుకొన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ ఫతే మహమ్మద్ కామేపల్లి ఎమ్మార్వో ఎండిఓ ఏవో, వెలుగు సీసీలు, కొమ్మనేపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి, వెటర్నరీ సిబ్బంది, ధరావత్ లాలూ నాయక్, అంబడిపూడి సత్యనారాయణ,మేకల మల్లికార్జునరావు, బాదావత్ నాగరాజు, వంశీ, మాన్ సింగ్ పాటిబండ్ల ప్రసాదు, దేరంగుల తిరపయ్య రాయల నాగ శంకర్, బండి ఉపేందర్, అధికారులు అనధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# జడ్.పి.హెచ్.ఎస్ ఏనుకూరులో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు..



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూన్ 2/వైరా (అక్షరంన్యూస్)

జెడ్పిహెచ్ఎస్ ఏనుకూరులో రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా వేడుకలను నిర్వహించడం జరిగిందని ప్రధానోపాధ్యాయులు కే సైదయ్య తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులందరూ బాగా చదువుకుని భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రాన్ని భారతదేశంలో అగ్రగామి రాష్ట్రంగా రూపొందించడానికి మీ కృషి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ జి వెంకటలక్ష్మి, ఉపాధ్యాయులు రాఘవరావు, శ్రీధర్, పుల్లయ్య, విజయలక్ష్మి, కస్తూరి, వర్జినియా, కృష్ణవేణి, చంద్ర ప్రకాష్ ,శంకర్రావు, హాతిరామ్ వీరయ్య ,సులోచన, నరసింహారావు ,ఇక్బాల్ ,ప్రసాద్, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం వేడుకల్లోజాతీయ జెండాను ఎగురవేసిన..బాణాపురం ఏఈఓ షేక్ నాగుల్ మీరా



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 2 (అక్షరంన్యూస్)

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా సోమవారం బాణాపురం రైతు వేదిక కార్యాలయంలో ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు జరుపుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాణాపురం ఏఈఓ షేక్ నాగుల్ మీరా జాతీయ పతాకం ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో ఆవుల లచ్చిరెడ్డి, ఉన్నాం పూర్ణచంద్ర రావు, పచ్చ సీతారామయ్యా, మరికంటి వెంకటేశ్వర్లు, కోలేటి సత్యనారాయణ, వత్సవాయి సైదులు,మొక్క వెంకన్న, దాసు, నరసింహారావు, వెంకటప్పయ్య, పంచాయతీ సిబ్బంది, రైతులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆశలకు అనుగుణంగా నియోజకవర్గ అభివృద్ధి.



**తెలంగాణ ఉద్యమానికి కొత్తగూడెం ప్రాంతం నాంది పలికింది.**

**స్వేచ్ఛాయుత తెలంగాణ ఆవిష్కరించబడాలి.**

**ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావోత్సవాలు.**

**కొత్తగూడెం శాసనసభ సభ్యులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు.**

భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / మే 2 / అక్షరం న్యూస్ – :

ప్రాణ త్యాగాలతో, సబ్బండ వర్గాల పోరాటాలతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం సమగ్రంగా అభివృద్ధి సాధించి, నీళ్లు, నిధులు, నియామకాల డిమాండ్ అమలైనప్పుడే తెలంగాణ ప్రజలు ఆశించిన తెలంగాణ సాకారం అవుతుందని, ఆ దిశగా పాలకులు తమ కార్యాచరణను అమలు చేయాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు, సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. 11వ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో, బస్టాండు సెంటర్లోని అమరవీరుల స్తూపం వద్ద జాతీయ జెండాను ఎగురవేసి, తెలంగాణ ఉద్యమ అమరులకు నివాళులర్పించారు, సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్లో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా జరిగిన సభల్లో కూనంనేని మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతానికి, ప్రజలకు జరుగుతున్న అన్యాయాన్ని గుర్తించి తొలి, మలి దశ ఉద్యమానికి కొత్తగూడెం ప్రాంతమే నాంది పలికిందని, ఇక్కడ ప్రారంభమైన ఉద్యమం ప్రతిఒక్కరిలో స్ఫూర్తిని నింపి రాష్ట్ర సాధనకు బాటలు వేసిందన్నారు. ప్రజల ఆకాంక్షలను గుర్తించి స్వరాష్ట్రంకోసం జరిగిన పోరులో అగ్రభాగాన నిలిచింది సిపిఐనేనని, ఉద్యమాన్ని తారాస్థాయికి చేర్చి ప్రజల్లో, కేంద్రంలో కదలిక తెచ్చింది సిపిఐనేనన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణా రాష్ట్రంలో ఆ ఉద్యమ ఫలాలను ప్రజల దరిచేర్చే విధంగా ఉద్యమాలతో ప్రభుత్వాలపై వత్తిడి చేసే భాద్యతను సిపిఐ స్వీకరిస్తుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో నిర్బంధాలు లేని స్వేచ్చాయుత పాలనను ప్రజలు కోరుకుంటున్నారని, అలాంటి తెలంగాణ నిర్మాణంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలోనూ స్వేచ్ఛలేని నిర్బంధాలతో కూడిన పదేళ్ల పాలన నుంచి విముక్తి లభించినప్పటికి ఉద్యమ ఫలాలు ప్రజల దరిచేరాల్సిన అవసరం ఉందని అన్నారు. రాష్ట్రంలో నిటిపారుదల, విద్యుత్, మౌలిక సదుపాయాల వంటి అంశాల్లో అభివృద్ధి జరుగుతున్నప్పటికి అది మరింత వేగంపుంజుకోవాల్సిన అవసరం





ఉందన్నారు. ప్రజల ఆశలకు అనుగుణంగా కొత్తగూడెం నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నామని, ప్రజల అవసరాలను గుర్తించి అభివృద్ధి నిధులు వెచ్చిస్తున్నామన్నారు. కార్యక్రమాల్లో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు, సలిగంటి శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యులు దమ్మాలపాటి శేషయ్య, వాసిరెడ్డి మురళి, కందుల భాస్కర్, కంచర్ల జమలయ్య, భూక్యా శ్రీనివాస్, రత్నకుమారి, ధనలక్ష్మి, ఎస్ కె ఫహీమ్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు వైరా లో విద్యుత్ సరఫరా కు అంతరాయం..

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 2/వైరా (అక్షరంన్యూస్)

వైరా సబ్ స్టేషన్, వైరా టౌన్ –2ఫీడర్ లో మరమ్మతుల కారణంగా ఫిషర్ కాలనీ, శాంతి నగర్, సంత బజార, కోటయ్య హాస్పిటల్ ఏరియా, యాదవ్ బజార, మహాలక్ష్మి టెంపుల్ ఏరియా, బీసీ కాలనీ పరిసర ప్రాంతంలో ఉదయం 8.00 నుండి 10.00 వరుకు విద్యుత్తు సరఫరా లో అంతరాయం కలుగుతుందని వైరా విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ పి. సుందర్ కుమార్ కోరారు.కావున గృహ, వాణిజ్య, రైతులు ఇతర విద్యుత్ వినియోగదారులు, అందరు కూడా విద్యుత్ శాఖ వారికి సహకరించాలని ఏఈ సుందర్ కుమార్ కోరారు.

# త్రివేణి లో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం వేడుకలు.




ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూన్ 2 (అక్షరంన్యూస్)

ఖమ్మం నగరంలో త్రివేణి పాఠశాల యందు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం అత్యంత ఘనంగా నిర్వహించడం జరిగింది.కార్యక్రమంలో త్రివేణి పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు ఇతర సిబ్బందికీ శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అమరులైన వీరులందరికీ ముందుగా శ్రద్ధాంజలి ఘటించారు.తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తెలంగాణ ప్రగతి పథంలో నడవడానికి ఎంతో తోడ్పడుతుందని అన్నారు. తెలంగాణ సంస్కృతి సాహిత్యం వ్యవసాయం ఆర్థిక రంగాలలో అద్భుతమైన ప్రగతిని సాధించి దేశంలోనే అన్ని రాష్ట్రాల కంటే తెలంగాణ రాష్ట్రం ఉన్నత స్థానంలో ఉండాలని ఆకాంక్షించారు. తెలంగాణ రాష్ట్రం స్వీయ పరిపాలనలో దేశంలో అగ్రస్థానంలో నిలవాలని, తెలంగాణ రాష్ట్ర సాధనలో విద్యార్థుల ఉద్యోగుల పాత్ర అభినందనీయమని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా అశోక్ క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ మరియుఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం వేడుకలు.

సంగారెడ్డి/అందోల్/రాయికోడ్/జూన్ 03/అక్షరం న్యూస్:-

తెలంగాణ ఏర్పడి నేటితో 11 యేళ్లు పూర్తి చేసుకొని 12వ యేట అడుగుపెట్టింది.ఈ నేపథ్యంలో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రజలకి పలువురు ప్రముఖులు శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా సోమవారం రాయికోడ్ మండల కేంద్రం తో పాటు వివిధ గ్రామాలలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో మాసూద్ షరీఫ్, తహశీల్దార్ కార్యాలయం నందు తహశీల్దార్ విజయకుమార్,పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ నారాయణ, విద్యుత్ శాఖ కార్యాలయంలో ఇన్చార్జి ఏఈ మొహమ్మద్ హాస్సోద్దీన్ తో పాటుగా వివిధ ప్రభుత్వ కార్యాలయాలతో పాటు ప్రైవేట్ పాఠశాలలో జెండా ఎగురవేసి తెలంగాణ విశిష్టతను వివరించారు. గ్రామాల్లోని పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ సెక్రటరీలు జెండా ఎగరవేశారు.

అనంతరం పలువురు ప్రముఖులు మాట్లాడుతూ

దశాబ్దాల కాలపు కొట్లాటకు, నాలుగు కోట్ల ప్రజల తండ్లాటకు విముక్తి లభించిన రోజు నేడు.

సబ్బండ వర్గాలు ఏకమై గర్జించి,ఆత్మగౌరవం కోసం సాగిన పోరాట ఫలితం తెలంగాణ.స్వరాష్ట్ర సాధనలో అమరుల త్యాగాలు మరువలేనివి వారికి జోహార్లు అని అన్నారు.తదనంతరం రాష్ట్ర ప్రజలందరికీ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ "జై తెలంగాణ" అని నినాదాలు చేసారు.



# రైతులకు విత్తనాలు పంపిణీ చేసిన.. వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 2/ వైరా (అక్షరంన్యూస్)

వైరా మండల పరిధిలోని విప్పలమడక గ్రామంలో వ్యవసాయ శాఖ మరియు వ్యవసాయ యూనివర్సిటీ చేపట్టిన విత్తుకొద్దీపంట కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొని

ఈ కార్యక్రమంలో అభ్యుదయ రైతులకు వ్యవసాయ యూనివర్సిటీ నుంచి రైతులకు వరి వరంగల్ –44 (సిద్ది) అనే రకం మరియు మదిర 385 అనే రకం (ఎం జి జి 385 )అనే రకాన్ని రైతులకు ఎమ్మెల్యే ద్వారా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం యూనివర్సిటీ నుంచి యూనివర్సిటీలో తయారైన విత్తనాలను రైతు స్థాయిలో రైతులకి ఇచ్చి విత్తనాలను ఉత్పత్తి చేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు.

ఈ కార్యక్రమంలో వైరా వ్యవసాయ సహాయ సంచకులు తుమ్మలపల్లి కరుణశ్రీ , కెవికె శాస్త్రవేత్త చైతన్య ఉద్యానవన శాఖ అధికారి వేణు, మండల వ్యవసాయ అధికారి మంజూ ఖాన్, సొసైటీ చైర్మన్ నాయకులు బొర్రా రాజశేఖర్, గాలి శ్రీనివాసరావు, కాంగ్రెస్ నాయకులు కట్ల రంగారావు వెంకట నర్సి రెడ్డి, మచ్చ వెంకటేశ్వరావు, వ్యవసాయ విశ్వనాధికారులు వ్యవసాయ విస్తరణ అధికారులు వెంపటి కీర్తి ఎస్ సైదులు పరిటాల వెంకన్న నర్సయ్య మేడా రాజేష్ ఆలూరు వాసంతి, రైతులు కొలికొండ వీరభద్రం , శారా బంధీ, షేక్ మౌలాలి, గుత్త రామారావు , తదితరులు పాల్గొన్నారు.



# నేటి నుండి గ్రామాలలో రెవెన్యూ సదస్సులు భూ సమస్యల పరిష్కారం

ఓదెల/ పెద్దపల్లి జూన్ 02(అక్షరం న్యూస్)

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న భూభారత్ చట్టంలో భాగంగా నేటి నుండి ఓదెల మండలంలోని 22 గ్రామాలలో నేటినుండి 03. 6. 2025 నుండి 12 .6 2025 వరకు గ్రామాలలో రెవిన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని ప్రజలంతా సహకరించి వారికి ఉన్నటువంటి సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే తప్పకుండా ఆ రెవెన్యూ సదస్సులోనే సమస్య పరిష్కరిస్తామని లేనియెడల తగు సూచనలను తెలియజేస్తామని అదేవిధంగా గ్రామాలలో ఉన్న భూ సమస్యల పరిష్కారానికి ఈ రెవిన్యూ సదస్సు ఒక వేదికగా అవుతుందని మధ్య దళారుల ఆశ్రమించి విలువైన సమయాన్ని అదేవిధంగా డబ్బులు ఇచ్చి మోసపోవద్దని ఏ సమస్య అయినా నేరుగా కార్యాలయం వచ్చి నేరుగా కలవచ్చుని తప్పకుండా న్యాయం చేస్తానని కావున ప్రజలంతా సమన్వయంతో సమస్యను పరిష్కరించుకోవాలని తాసిల్దార్ దిరాజ్ కుమార్ తెలిపారు నేడు నాంసానిపల్లి చానగొండ గ్రామాలలో రెవెన్యూ సదస్సు ఏర్పాటు చేయడం జరుగుతుందని ప్రజలంతా వారికున్న భూ సమస్యలను సమస్యలను పరిష్కరించుకునేందుకు ముందుకు రావాలని తాసిల్దార్ కోరారు



# ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి పాటుపడాలి...

**టీయూడబ్ల్యూజే జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి**

**ఖమ్మం ప్రెస్ క్లబ్లో ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు..**

**జాతీయ జెండాను ఆవిష్కరించిన..**

**ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు**

ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ జూన్ 2 (అక్షరంన్యూస్)




ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి పాటుపడాలని టీయూడబ్ల్యూజే జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో సోమవారం తెలంగాణ రాష్ట్ర 12వ అవతరణ దినోత్సవం వేడుకలను జర్నలిస్టులు సోమవారం ఘనంగా నిర్వహించారు. టీయూడబ్ల్యూజే ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధులు చిర్రా రవి మాట్లాడుతూ... 1969 నుండి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడిన అమరవీరుల త్యాగం, జర్నలిస్టులు, ప్రజా సంఘాలు, కోట్లాది ప్రజల పోరాట ఫలితంగానే ఈ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకుంటున్నామన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణలో ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం ఎన్నో పథకాలు ప్రవేశ పెడుతున్నారు. కానీ దశాబ్దాల కాలంగా ఎదురుచూస్తున్న జర్నలిస్టుల చిరకాల వాంచ ఇండ్ల స్థలాల సమస్యను పరిష్కరించి వారి సంక్షేమానికి పాటుపడాలని కోరారు. తెలంగాణలో అసమానతలు లేని పరిపాలన కోసం జర్నలిస్టులు ప్రశ్నించే గొంతుకగా ఉండాలని సూచించారు. అనంతరం జర్నలిస్టులందరూ తెలంగాణ అమరవీరుల స్తూపం వరకు ర్యాలీ వెళ్లి అమరవీరులకు జోహార్లు తెలియజేస్తూ నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు టీఎస్ చక్రవర్తి, ప్రెస్ క్లబ్ కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, ఉపాధ్యక్షులు ముత్యాల కోటేశ్వరరావు, సహాయ కార్యదర్శి మూల జీవన్ రెడ్డి, ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్షులు యలమందల జగదీష్, పొన్నెబోయిన పానకాలరావు, నారని సాయి, పులి శ్రీనివాసరావు, నల్లమోతు శ్రీనివాస్, గిరి, వెంకట కృష్ణారావు, రవీందర్, ఇస్సంపల్లి వెంకటేశ్వర్లు, పెంటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు

**ఓదెల/ పెద్దపల్లి జూన్ 02(అక్షరం న్యూస్)**

తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా రెపరెపలాడిన మువ్వన్నెల జెండా తెలంగాణ అవతరణ దినోత్సవం దినోత్సవం పురస్కరించుకొని ప్రభుత్వ కార్యాలయంలో జాతీయ పతాకం ఆవిష్కరణ రెవెన్యూ కార్యాలయంలో తాసిల్దార్ దిరాజ్ కుమార్ జెండా ఆవిష్కరించారు మండల పరిషత్ కార్యాలయంలో జెండా ఆవిష్కరించిన ఎంపీడీవో జీ తిరుపతి ప్రాథమిక వైద్య కేంద్రంలో జండా ఆవిష్కరించిన ప్రధాన వైద్యాధికారి డాక్టర్ సాయి. బేజీ ఖాన్ మండల మహిళ సమైక్య కార్యాలయంలో అధ్యక్షురాలు మండల విద్యా వనరుల కేంద్రంలో ఎంఈఓ వై రమేష్ నీటిపారుదల శాఖ కార్యాలయంలో డి ఈ. .వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏవో భాస్కర్ అదేవిధంగా వివిధ ప్రభుత్వ పాఠశాలలో పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు మరియు అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ కార్యదర్శులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు ఈ సందర్భంగా తాసిల్దార్ దిరాజ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ఎంతోమంది ప్రాణ త్యాగం చేయడం జరిగిందని అమరవీరులకు ఈరోజు ఘనంగా నివాళులర్పిస్తూ ఎంతైనా అవసరమని అన్నారు త్యాగాల పునాదులపై సాధించిన తెలంగాణ అభివృద్ధి సాధిస్తూ అన్ని రంగాల్లో ముందు ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం వందరోజుల ప్రణాళిక ఒక మార్పు అభివృద్ధితో ముందుకు వెళ్తుందని తెలంగాణ రాష్ట్రం దినదినంగా అభివృద్ధి పదంలో దూసుకుపోతుందని అన్నారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ దిరాజ్ కుమార్ ఎంపీడీవో జి తిరుపతి ప్రధాన వైద్యాధికారి సాయా బేజికాన్ ఎంపీఓ మహమ్మద్ పాషా తోపాటు తాసిల్దార్ కార్యాలయం సిబ్బంది మండల పరిషత్ కార్యాలయం సిబ్బంది మరియు ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం సిబ్బంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు



# డాక్టర్ బండి కుమార్ కి ఘనమైన సన్మానం..

**శ్రీ కోటమైసమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు**

**డాక్టరేట్ అందుకున్న జర్నలిస్టు బండి కుమార్**

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 2 (అక్షరంన్యూస్)



దక్షిణ భారతదేశం తమిళనాడు రాష్ట్రంలోని కోయంబత్తూర్ ఊటీలోని జెమ్ పార్క్ హెూటల్లో జరిగిన ఇంటర్నేషనల్ పీస్ యూనివర్సిటీ వారు నిర్వహించిన డాక్టరేట్ అవార్డుల ప్రదానం కార్యక్రమంలో ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో ఖమ్మం జిల్లాకు చెందిన జర్నలిస్టు డాక్టర్ బండి కుమార్ కు అరుదైన గౌరవం దక్కింది. డాక్టరేట్ పొందిన శుభ సందర్భంగా ఖమ్మం జిల్లా, కారేపల్లి మండలం ఉసిరికాయలపల్లి గ్రామంలో కొలువుదీరిన శ్రీ కోట మైసమ్మ తల్లి ఆలయంలో ఆలయ అర్చకుడితో వేదమంత్రాలతో, ప్రత్యేక పూజలు నిర్వహించి డాక్టర్ బండి కుమార్ కి, వారి తల్లిదండ్రులకి ఉసిరికాయలపల్లి గ్రామ నాయకులు, గ్రామస్తులతో కలిసి ఘనంగా శాలువతో సన్మానించి, సత్కరించి, అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. పలువురు వక్తలు మాట్లాడుతూ... ఖమ్మం జిల్లాకు చెందిన సీనియర్ జర్నలిస్టు డాక్టర్ బండి కుమార్ గత 12 సంవత్సరాలుగా వివిధ పత్రికలకు అంకితభావం నిస్వార్ధంతో సేవలందించారు. సమాజ చైతన్యానికి, మానవతాస్ఫూర్తికి జనశ్రేయస్సు కోసం సంచలనాత్మక కథనాలతో ఆయన తన వంతుగా కలిగించిన చైతన్యానికి, రగిలించిన స్ఫూర్తితో విశేషకృషి చేశాడన్నారు. సీనియర్ జర్నలిస్టుగా ఇంతకాలం తను చేసిన సేవలకు స్పందించి, గుర్తించి ఇంటర్నేషనల్ పెస్ యూనివర్సిటీ జర్మనీ వారు ఆయనకు డాక్టరేట్ అవార్డుని ప్రధానం, సత్కారం చేసిందన్నారు. ఇది ఒక పాత్రికేయుడిగా ఆయనకు దక్కిన అరుదైన గౌరవమన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో జర్నలిస్టు పచ్చిపాల వెంకట్, ఉసిరికాయలపల్లి గ్రామశాఖ అధ్యక్షులు జాల సాంబ, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల కార్యదర్శి గూగులోత్ తేజ నాయక్, యూత్ నాయకులు మోరపాక శ్రీనివాస్, ఆదర్శ రైతు బోడ హిరాలాల్ నాయక్, గ్రామ యూత్ అధ్యక్షులు ఉండం శ్రీనివాస్, సీనియర్ నాయకులు రెడ్డెబోయిన జగ్గయ్య, ఉమ్మిడి నాగేశ్వరరావు, తదితరులున్నారు.

# అమరువీరుల త్యాగాల ఫలితమే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం...

**బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్**



బెల్లంపల్లి,జూన్ 02( అక్షరం న్యూస్)

అమరవీరులత్యాగాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని అందులో కీలకపాత్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన భూమిక పోషించిందనే విషయాన్ని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ రాష్ట్ర ఆవిర్భావ దినో త్సవ వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసిన పలు కార్యక్రమాల్లో వెల్లడించారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అమరుల త్యాగాల ఫలితంగానే ఏర్పడిందని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ తెలిపారు.సోమవారం రోజు బెల్లంపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం తోపాటు స్థానిక కాంగ్రెస్ కార్యాలయం లోను మున్సిపల్ కార్యాలయంలోనూ ఎమ్మెల్యే గడ్డం వినోద్ జాతీయపతాలను ఆవిష్కరించి సంబంధితతెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో సోమవారం రోజు ఆయన మాట్లాడా రు.బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ స్థానిక కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి ,జాతీయ పతాకాన్ని ఎగురవేసి,కేక్ కట్ చేయ డం జరిగింది. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రావడం కోసం చేసిన పోరాటాలను త్యాగాలను గుర్తు చేసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్పర్సన్ మతమారి సూరిబాబు, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ముచ్చర్ల మల్లయ్య, రాష్ట్ర టీపీసీసీ ప్రచార కమిటీ కన్వీనర్ నాతరిస్వామి , మాజీ వ్యవసాయ కమిటీ చైర్మన్ కారుకూరి రామచందర్, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ జక్కుల శ్వేతా శ్రీధర్,పార్టీ నాయకులు, కార్యకర్తలు మహిళలు నాయకురాలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బెల్లంపల్లి పట్టణ అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

**..పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ,ఎమ్మెల్యే వినోద్**

బెల్లంపల్లి, జూన్ 02( అక్షరం న్యూస్)

బెల్లంపల్లి పట్టణ అభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిందని ఎమ్మెల్యే గడ్డం వినోద్,పెద్దపల్లి పార్లమెంటు సభ్యుడు గడ్డం వంశీకృష్ణ లు పలు అభివృద్ధి పనులకు భూమిపూజ కార్యక్రమాన్ని సోమవారం నాడు చేపట్టారు. పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ హెచ్డిఎఫ్సి బ్యాంక్ లైన్ లో ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఎంపీ వంశీకృష్ణ ల సహకారంతో ఒక కోటి 11 లక్షల రూపాయల సిసి రోడ్డు,సిసి డ్రైన్ కొరకు భూమి పూజచేయడం జరిగిందని మాజీ మున్సిపల్ చైర్మన్ జక్కుల శ్వేతా శ్రీధర్ పేర్కొన్నారు. 11 వ వార్డులో రూ.20 లక్షలతో హెచ్డిఎఫ్సి బ్యాంక్ లైన్ పక్క రోడ్డు కొరకు ఎమ్మెల్యే,ఎంపీ తో భూమి పూజ చేయడం జరిగింది.34 వార్డులకు సంబంధించిన రోడ్లు డ్రైనేజీలు 15 రోజులలోనే త్వరితగతిన పనులు పూర్తిచేయాలని ఎమ్మెల్యే గడ్డం వినోద్ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేత శ్రీధర్ మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ కారుకూరి రామచందర్, తాజా మాజీ కౌన్సిలర్లు నెల్లి శ్రీలత రమేష్,బండి ప్రభాకర్,గెలి రాయలింగు, కొమ్ముల సురేష్,అప్సర్ , సీనియర్ నాయకులు సూరం బానేష్,పోలు శ్రీనివాస్, దావ రమేష్,ఖదీర్, నెల్లి సమ్మయ్య, రవీందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు,మున్సిపల్ డి ఈ,ఏ ఈ,టిపిఓ చంద్రశేఖర్, మునిసిపల్ సిబ్బంది,11వ వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## మెప్మా ఆధ్వర్యంలో ర్యాలీ

**బెల్లంపల్లి, జూన్ 02(అక్షరం న్యూస్)**

తెలంగాణ ఆవిర్భావం దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన 100 రోజుల ప్రణాళిక కార్యక్రమం నుద్దేశించి సోమవారం రోజు పురపాలక సంఘం నుండి అంబేద్కర్ కంటా చౌరస్తా వరకు ర్యాలీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లిమున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, మేనేజర్ చిట్టి బాబు,మున్సిపల్ ఆర్ ఐప్రవీణ్,మరియుఆఫీస్ సిబ్బంది,మెప్మా సిబ్బంది, టీఎంసీ దుర్గయ్య సి ఓ కిషోర్,ఆర్ పి లు అరుణ,రజిత, అంగన్వాడి టీచర్స్, ఆశ వర్కర్స్ పాల్గొనడం జరిగింది.



# తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావంలో కీలక పాత్ర కెసిఆర్

**..బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య**



**బెల్లంపల్లి, జూన్ 02( అక్షరం న్యూస్ )**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావంలో కెసిఆర్ పాత్ర ఎనలేనిదని బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య వెల్లడించారు. సోమవారం రోజు రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం టీబీజీకేఎస్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించి ఆయన మాట్లాడారు.తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం కోసం 2001లో నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల అస్తిత్వం కోసం, కెసిఆర్ స్వరాష్ట్ర సాధనకు ప్రాణత్యాగానికి సైతం వెనుకాడలేదన్నారు.రాష్ట్ర సాధనకై మహనీయుల స్ఫూర్తితో సకలజనుల సమ్మెకు పిలుపునిచ్చి ఉద్యమాన్ని ఉధృతం చేశాడని, రాష్ట్ర ఆవిర్భావం కోసం అనేకమంది అమరులు అయ్యారని అమరుల త్యాగాల ఫలితంగా రాష్ట్రం ఆవిర్భావం జరిగిందన్నారు.అసాధ్యం అనుకున్న తెలంగాణ రాష్ట్ర సాధనకై నాటి కేంద్ర ప్రభుత్వంతో కొట్లాడి 4 కోట్ల తెలంగాణ ప్రజల కలను కెసిఆర్ సాకారం చేశారని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్, టౌన్ ప్రెసిడెంట్ సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి రేవెల్లి విజయ్, టౌన్ యూత్ ప్రెసిడెంట్ సబ్బని అరుణ్,టీబీజీకేఎస్ యూనియన్ నాయకులు అనుముల సత్యనారాయణ, దాసరి శ్రీనివాస్, దుగుట శ్రీనివాస్, కుమార స్వామి, వీరస్వామి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు సుందర్ రావు, కాంపల్లి రాజన్న, మద్దెల గోపి, ఆసాది మధు,గోగర్ల సత్యనారాయణ,మచ్చ రాజేష్, గద్దల ధర్మేందర్,దాసరి సతీష్, పైడిమల్ల చంద్రశేఖర్, రంగం మహేష్, సంబోధి సురేష్, తాళ్లపల్లిమల్లయ్య,గుమ్మడి కృష్ణంరాజు,తుంగపెల్లి వెంకటేష్, రాజ లింగు, దాగం చరణ్, బండారి ప్రవీణ్,తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ జాగృతి ఎమ్మెల్సీ కవిత చేతుల మీదుగా రవీంద్ర చారి కి ఘన సన్మానం



**ఓదెల/పెద్దపల్లి జూన్ 02(అక్షరం న్యూస్ )**

తెలంగాణ యువ కెరటాలు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా తెలంగాణ జాగృతి అధ్యక్షులు ఎమ్మెల్సీ కవిత ఆధ్వర్యంలో యువ కవుల సమ్మేళనం హైదరాబాద్ తెలంగాణ సారాస్వత పరిషత్ హాల్లో కవి సమ్మేళనం నిర్వహించినారు. కవి సమ్మేళనం లో పెద్దపల్లి జిల్లా ఓదెల మండల కేంద్రానికి చెందిన యువ కవి చిత్రకారులు బ్రాహ్మండ్లపల్లి రవీంద్రా చారి నా తెలంగాణ అనే కవిత వినిపించగా కవిత శాలువా కప్పి, మెమోంటో తో ఘనంగా సన్మానించినారు ఈ కార్యక్రమంలో నాలేశ్వరం శంకర్ సందర్భంగా మాట్లాడుతూ భాష పై ఉద్యమం తప్పదు పాలకులను నిలదీసే కవిత్వం రాయాలి కవులు. కవిత్వం ఒక నిప్పు కనిక అని అన్నారు. తెలంగాణ తల్లి రూపకర్త శిల్పి బి.వి.చారి, డాక్టర్ కొండల రాయుడు, 45 మంది యువకవులు, కవయిత్రులుపాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం...



**ఓదెల/ పెద్దపల్లి జూన్ 02(అక్షరం న్యూస్)**

ఓదెల మండలంలోని పొత్కపల్లి ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు రెండున్నర దశాబ్దాల తర్వాత ఆదివారం రోజున పాఠశాల ఆవరణలో సమావేశమై తమ ఆత్మీయతను పంచుకున్నారు. 2000 సంవత్సరం పదవ తరగతి బ్యాచ్ కు చెందిన విద్యార్థులు పద్మ, రాంగోపాల్ రెడ్డి ల నాయకత్వంలో సమావేశమై తమకు నాడు పాఠాలు నేర్పిన అందుబాటులో గల గురువులను సత్కరించి తామున్న ప్రస్తుత స్థితిగతులను చర్చించుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పలువురు పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ భావోద్వేగాలకు గురయ్యారు. పొత్కపల్లి పాఠశాల అందించిన పునాది విద్యతో అనంతరం తాము ఉన్నత విద్యాభ్యాసం కొనసాగించి జీవితంలో స్థిరపడిపోయామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థిని రమాదేవి మాట్లాడుతూ.. రూపు నారాయణపేటకు చెందిన తాను అత్యంత నిరుపేద స్థితిలో దాతల సహాయంతో చదువు కొనసాగించి ఉన్నత విద్యను అభ్యసించి జీవితంలో స్థిరపడిపోయానని తెలిపారు.

పొత్కపల్లిలో విద్యాభ్యాసాన్ని ప్రారంభించిన తాను ప్రస్తుతం అనన్య చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఇతరులకు సహాయం చేస్తున్నామని తెలిపారు. సిల్వర్ జూబ్లీ ఎస్ఎస్సి బ్యాచ్ కు చెందిన ఇద్దరు ఒంటరి మహిళలు పుష్పలత మరియు మయూరి తాము విద్య ప్రాధాన్యతను గుర్తించి తమ పిల్లల ఉన్నత విద్యాభ్యాసం కోసం కృషి చేస్తున్నామన్నారు. ఈ బ్యాచ్ కు చెందిన అనేకమంది విద్యార్థులు టీచింగ్, ఐటీ రంగం, వ్యాపారం , ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తూ పొత్కపల్లి పాఠశాల తమకు అందించిన పునాది విద్యను గుర్తు చేసుకున్నారు. ఈ పాఠశాలలో గతంలో తమకు విలువైన సేవలు అందజేసి దివంగతులైన ఉపాధ్యాయులను స్మరించుకొని రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో తమ కు పాఠాలు నేర్పిన గురువులైన లింగయ్య, మంజుల, సత్యనారాయణ, శ్రీనివాసరెడ్డి మరియు పూర్వ వ్యాయామ ఉపాధ్యాయుడు మొగిలయ్యలను మెమొంటో శాలువాలతో సత్కరించారు.

ఈ సందర్భంగా మాజీ హెచ్ఎం లింగయ్య మాట్లాడుతూ.. గురువుల పట్ల పాఠశాల పూర్వ విద్యార్థులకు గల గౌరవభావం ప్రశంసనీయమని పేర్కొన్నారు. పూర్వ ఉపాధ్యాయుడు సత్యనారాయణ మాట్లాడుతూ.. రూపు నారాయణపేట విద్యార్థులు తన పట్ల కనపరిచిన ఆదరణ మరచిపోలేనిది అన్నారు. ఉపాధ్యాయుడు నోముల శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. తాము విధి నిర్వహణలో భాగంగా విద్యార్థులకు తమ శక్తి మేరకు బోధన చేశామని, అయితే అత్యంత క్రమశిక్షణతో ఉన్నత చదువులు కొనసాగించి సిల్వర్ జూబ్లీ బ్యాచ్ విద్యార్థులందరూ జీవితంలో స్థిరపడిపోవడం గురువులుగా తమకు గర్వకారణంగా ఉందని తెలిపారు. అంతేకాకుండా ఈ ఆత్మీయ సమ్మేళనం స్ఫూర్తిని తదుపరి దశలో సమాజ అభివృద్ధికి వినియోగించాలని కోరారు. అటుకుల శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. తరగతి గది సమాజాభివృద్ధిని నిర్దేశిస్తుందని, అంతేకాకుండా నాణ్యమైన విద్య వ్యక్తిని ఉన్నత స్థానంలో నిలబెడుతుందని తెలిపారు. ప్రస్తుత విద్యారంగం ఎదుర్కొంటున్న సంక్షోభాన్ని ఆయన వివరించారు. విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయుడు మొగిలయ్య మాట్లాడుతూ.. అణగారిన వర్గాల విద్య కోసం శ్రమించిన సావిత్రిబాయి, జ్యోతిబాపూలేల కృషిని వివరించారు.

ఉపాధ్యాయురాలు మంజుల మాట్లాడుతూ.. తాను జిహెచ్ఎం గా పదోన్నతి పొంది ప్రస్తుతం ఒక ఉన్నత పాఠశాలకు హెచ్ఎం గా వ్యవహరిస్తున్నప్పటికీ మొదటి పాఠశాల పొత్కపల్లి ని ఎన్నటికీ మర్చిపోలేను అన్నారు.

ఈ కార్యక్రమంలో చంద్రమౌళి వ్యాఖ్యాతగా వ్యవహరించగా శ్రీనివాస్ వందన సమర్పణ చేశారు.

# అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు సంక్షేమ పథకాలు



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూన్ 2 (అక్షరంన్యూస్/

తెలంగాణ రాష్ట్రం ఇందిరమ్మ రాజ్యంలో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు సంక్షేమ పథకాలు అందిస్తామని ఎమ్మెల్యే మాలోత్ రాందాసు నాయక్ అన్నారు ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గ కేంద్రంలో ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ సారధ్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల కార్యక్రమంలో ఎమ్మెల్యేమాలోత్ రాందాస్ నాయక్ %ఋూ% రాంబాబు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఇందిరమ్మ లబ్ధిదారులకు ఎమ్మెల్యే రాందాస్ నాయక్ పట్టాలు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఉద్యమకారుల పోరాట ఫలితంగా యూపీఎ చైర్మన్ శ్రీమతి సోనియా గాంధీ సహకారంతో తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని అన్నారు గత ప్రభుత్వ హయాంలో తెలంగాణ రాష్ట్రం అప్పుల మయంగా మారిందని పేదలకు ఎలాంటి సంక్షేమ పథకాలు అందలేదని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ఇందిరమ్మ రాజ్యంలో అర్హులైన పేదవారందరికీ ఇందిరమ్మ ఇల్లు మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ఉచిత కరెంటు మహిళల కోసం సంక్షేమ పథకాలు రైతులకు రైతు భరోసా రెండు లక్షల రుణమాఫీ సంక్షేమ పథకాలు అందించి దేశంలోనే పేరు తెచ్చుకుందని అన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల సంక్షేమం కోసం కృషి చేస్తున్నారని అన్నారు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరుపుకోవాలని ఎంతో ఆనందంగా ఉందని అన్నారు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుక సందర్భంగా వైరా పట్టణంలో ఎమ్మెల్యే రాందాస్ నాయక్ సారధ్యంలో కళా ప్రదర్శనలతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఐదు మండలాల అధికారులు ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



చొప్పదండి /కరీంనగర్,జూన్ 02 (అక్షరం న్యూస్)

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు చొప్పదండి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా జరిగాయి. శాసనసభ్యులు మేడిపల్లి సత్యం కాంగ్రెస్ శ్రేణులతో కలిసి జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు విషయంలో కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో నష్టపోతుందని తెలిసినా తెలంగాణ ప్రజల ఆకాంక్షలను, అమరుల త్యాగాలను గుర్తించి కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు సోనియాగాంధీ సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నారన్నారు. చొప్పదండి పట్టణం లోని ఎన్టీఆర్ చౌరస్తాలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరించి స్వీట్లు పంపిణీ చేశారు. మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ ఆధ్వర్యంలో మార్కెట్ లో జాతీయ జెండా ఆవిష్కరించారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నిజానపురం చందు, పలువురు ప్రజా ప్రతినిధులు, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టు జానీపాషాకు పితృవియోగం..

**తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన మంత్రి పొంగులేటి**

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూన్ 2 (అక్షరంన్యూస్)

ఖమ్మం : జిల్లా కేంద్రానికి చెందిన ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్ , టీడబ్ల్యూజేఎఫ్ నేత షేక్ జానీపాషాకు పితృవియోగం కలిగింది. అతని తండ్రి షేక్ అఫ్జల్ మియా అనారోగ్యంతో ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి కన్నుమూశారు. విషయం తెలుసుకున్న తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి జానీపాషా తండ్రి మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. ఆయన మృతి బాధాకరమని పేర్కొన్నారు. అఫ్జల్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆ అల్లాహ్ ను ప్రార్థించినట్లు తెలిపారు. వారి కుటుంబసభ్యులకు మంత్రి పొంగులేటి ప్రగాఢ సానుభూతిని తెలిపారు..

# గిరిజన హక్కుల సాధనకై రాష్ట్ర స్థాయి ఉద్యమ కార్యాచరణ సభను జయప్రదం చేయాలని కరపత్ర ఆవిష్కరణ



కల్లూరు మండలం హనుమతండ గ్రామంలో ఛలో ఖమ్మం..... చేతిలో ఉన్న

గిరిజన హక్కుల సాధనకై రాష్ట్ర స్థాయి ఉద్యమ కార్యాచరణ సభను జయప్రదం చేయాలని కరపత్ర ఆవిష్కరణ చేసిన, ఎల్ హెచ్ పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాజేష్ నాయక్.రాష్ట్ర కార్యదర్శి.కృష్ణ నాయక్.

ఖమ్మం జిల్లా లంబాడి హక్కుల పోరాట సమితి ధర్మసోత్.దశరథ్ నాయక్.అధ్యక్షతన కరపత్ర ఆవిష్కరణ.

ఈరోజు కల్లూరు మండలం అనుమాతండ గ్రామంలో.చలో ఖమ్మం గోడ పత్రిక ఆవిష్కరణ జరిగింది. తేది: 08.06.2025 ఆదివారం రోజున, సమయం: ఉదయం గం.11:00 ని. లకు, వేదిక:- ఐఎం ఏహాల్, పెవిలియన్ గ్రౌండ్ ఎదురుగా, ఖమ్మం. జరుగనున్న మీటింగ్ కి సంబంధించి నేడు ది.02.06.2025న సంఘ సమావేశంలో నంగారాభేరి %-% లిలంబాడి హక్కుల పోరాట సమితి (ఎలా హెచ్ బీ ఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రాజేష్ నాయక్ . జిల్లా అధ్యక్షులు దశరథ నాయక్.కరపత్రం ఆవిష్కరణ చేసినారు. వారు మాట్లాడుతూ... తెలంగాణ లో ప్రభుత్వం నిర్వహించిన లికులగణనలో లంబాడీల జనాభా బహిర్గతంలి చేయాలి.

గోర్ బోలి భాషను అధికారికంగాలి గుర్తించి, కేంద్ర ప్రభుత్వం 8వ షెడ్యూల్ లో చేర్చాలి.

%ూ% ల 10% రిజర్వేషన్ ను కేంద్ర ప్రభుత్వం 9వ షెడ్యూల్ లో చేర్చాలి.%ూ% ల రిజర్వేషన్ ను కేంద్ర ప్రభుత్వం 7.5% నుండి 14%నికి పెంచాలి.

ఎస్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతిని ఐచ్చిక సెలవుదినంగా కాకుండా సాధారణ సెలవుదినం గా ప్రకటించాలి.గిరిజనులు సాగు చేస్తున్న పోడు భూముల సమస్యలను శాశ్వతంగా పరిష్కరించి, పోడు భూములకు పట్టాలు మరియు లావణి భూములకు పట్టాలు ఇవ్వాలి.

లి ప్రభుత్వం ద్వారా జారీ చేసిన ట్రైబల్ వెల్ఫేర్ జిఇం ఎస్ ఎం ఎస్ ఎన్.ఎం%చీశీ%.18, తేది:16.07.2024 ట్రైబల్ ద్వారా ఏజెన్సీ ప్రాంతంలో 100% శాతం రిజర్వేషన్‌లి అమలు చేయాలి.

మైదాన ప్రాంతంలో ఎస్ టీ%ూ% (గిరిజనులు) కోసం ప్రతి జిల్లా కేంద్రంలో లి%×%. ఏర్పాటులి చేయాలి.

నూతనంగా ఏర్పాటైన %ూ% తండాల గ్రామపంచాయితీలను లిరెవెన్యూ పంచాయితీగాలి గుర్తించాలి.

ఎస్ సి ల గ్రామపంచాయితీల అభివృద్ధి కోసం ప్రత్యేక బడ్జెట్ ను ఏర్పాటు చేయాలి.

ఎస్ టి %ూ%మమ ల కోసం ఏర్పాటు చేసిన సబ్ ప్లాన్ నిధులను గిరిజనుల అభివృద్ధి కోసమే ఖర్చు చేయాలి.

ఎస్ టి మ లకోసం కేటాయించబడి పెండింగ్ లో ఉన్న ట్రైకార్ ఋణాలకు తక్షణమే నిధులు విడుదల చేయాలి.

నిరుద్యోగులకు ప్రకటించిన జాబ్ క్యాలెండర్ ప్రకారం ఉద్యోగాల భర్తీ చేయాలి. నిరుద్యోగుల సమస్యలను శాశ్వతంగా పరిష్కరించాలి.

పై డిమాండ్ల సాధనకై గిరిజన ప్రజలు, మేధావులు, విద్యార్థులు, ఉద్యోగులు భారీ సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ప్రార్థన.

ఈ కార్యక్రమంలో కల్లూరు మండల అధ్యక్షులు బానోత్ నందు నాయక్. తల్లాడ మండల అధ్యక్షులు భూక్య రవి నాయక్ .ప్రధాన కార్యదర్శి రామారావు నాయక్. శీను నాయక్ . ఛీనా నాయక్.బద్రి బాయి .లలితా భవాని బాయి చిలికి బాయిరాము నాయక్. రామకృష్ణ నాయక్. భూపతి నాయక్ వంశీ నాయక్. తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఇరిగేషన్ కార్యాలయం నందు జండా ఆవిష్కరణ చేసిన టిజీ ఐడిసీ చైర్మన్ మువ్వా విజయబాబు

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూన్ 2 (అక్షరంన్యూస్)

హైదరాబాద్: సోమవారం తెలంగాణ ఏర్పాటు అయిన సందర్భంగా జూబ్లీహిల్స్ నందు వున్న తెలంగాణ ఇరిగేషన్ కార్యాలయం నందు జాతీయ జండా ఆవిష్కరించిన టిజీ ఐడిసీ చైర్మన్ మువ్వా విజయబాబు . ఈ కార్యక్రమంలో ప్రసంగిస్తూ నాలుగున్నర కోట్ల ప్రజల ఆత్మగౌరవ నినాదం అని, ఎందరో అమరవీరుల అలుపెరగని పోరాటాలతో సాధించిన అంతిమ విజయం అని వారికి నివాళులు అర్పిస్తూ, తెలంగాణ ప్రజల కాంక్షను తీర్చిన శ్రీమతి సోనియా గాంధీ కి కృతజ్ఞతలు తెలుపుతూ, మన సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వం లో అన్నివిధాలా తెలంగాణ మరెన్నడు లేని విధంగా ముందుకు వెళ్తుంది అని, రాష్ట్ర ప్రజలకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ అధికారులు పాల్గొన్నారు.





## తల్లాడ స్టూడెంట్స్ కు పాఠ్యపుస్తకాలు, ఏకరూపదస్తులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రాగమయి

**నిరుపేదలు గూడు కట్టుకుంటే.. మొదట సంతోషించేది నేనే..సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి..**

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూన్ 2 ( అక్షరంన్యూస్)

తల్లాడ : నిరుపేదల గూడు కట్టుకుంటే నియోజకవర్గంలో మొదట సంతోషించేది నేనేనని.. అది ఇందిరమ్మ రాజ్యంలో నెరవేరుతుందని సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి అన్నారు. సోమవారం తల్లాడ మండలం బిల్లుపాడు గ్రామంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవంలో పాల్గొన్న సందర్భంగా ఎమ్మెల్యే ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి భూమి పూజ చేసి, శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాకే నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని రైతులకు రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు, ఉచిత కరెంట్, గ్యాస్ సబ్సిడీ, సన్న బియ్యం వంటి పథకాలతో నిరుపేదల జీవితాలలో కాంగ్రెస్ ప్రభుత్వం వెలుగులు నింపుతుందని అన్నారు. అనంతరం గవర్నమెంట్ స్కూల్ ల్లో స్టూడెంట్స్ కు తెలంగాణ ప్రభుత్వం అందించిన పాఠ్యపుస్తకాల తోపాటు ఏకరూప దుస్తులు ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సురేష్ కుమార్, ఎంపీడీవో సురేష్ బాబు, కాంగ్రెస్ నాయకులు దగ్గుల రఘుపతి రెడ్డి, దీవెల కృష్ణయ్య, వేమిరెడ్డి కృష్ణారెడ్డి, జక్కంపూడి కిషోర్, తదితరులు పాల్గొన్నారు.



# పాలకుర్తి మండల కేంద్రంలోతెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ...

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 2 (అక్షరంన్యూస్)

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని పాలకుర్తి శాసనసభ్యులు శ్రీమతి మామిడాల యశస్విని గారి ఆహ్వానం మేరకు పాలకుర్తిలో ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలు, కార్యకర్తల భారీ ర్యాలీతో రాజీవ్ చౌరస్తాకు చేరుకోని తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించడం జరిగింది.



అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పాల్గొనడం జరిగింది.

రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా మన ప్రజా ప్రభుత్వం పనిచేస్తుంది. అతి తక్కువ కాలంలోనే అనేక సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టింది. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, గ్యాస్ సిలిండర్ పై 500 సబ్సిడీ, మహిళలకు ఫ్రీ బస్, 10 లక్షల రూపాయల వరకు ఆరోగ్యశ్రీ పెంపు, ఇందిరమ్మ ఇండ్లు, భూ భారతి, సన్న వడ్లకు 500 రూపాయల బోనస్, రేషన్ కార్డు ద్వారా పేదలకు సన్న బియ్యం అందిస్తున్నాము. ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోపే నిరుద్యోగులకు 58 వేల ఉద్యోగాలను భర్తీ చేశాము. త్వరలోనే కొత్త రేషన్ కార్డులను అందించబోతున్నాం. ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుంది. రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ఉపాధి కోసం రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రభుత్వం తీసుకొచ్చింది, ఈ పథకానికి అనుకున్నదానికంటే ఎక్కువ మొత్తంలో దరఖాస్తులు రావడం వల్ల, పైరవీలకు తావులేకుండా పారదర్శకంగా అందించాలనే ఉద్దేశ్యంతో కొంత ఆలస్యం జరిగినా త్వరలోనే అర్హులైనవారందరికీ ఫలితాలు అందుతాయి.

# ఆర్థిక భారాన్ని మోస్తూ ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తున్నాం..





- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు
- ఒకే సంవత్సరం రైతులకు నేరుగా 35 వేల కోట్లకు పైగా నిధులను అందించాం
- సామాన్యుడిలా కలిసిపోతూ పేదల సంక్షేమానికి చిత్తశుద్ధితో కృషి చేస్తున్న జిల్లా కలెక్టర్ కు ప్రత్యేక అభినందనలు
- భక్త రామదాసు కళాక్షేత్రంలో నిర్వహించిన ఖమ్మం నియోజకవర్గం రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో పాల్గొన్న మంత్రి తుమ్మల

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 2 (అక్షరంన్యూస్)

గత పాలకులు రాష్ట్రంపై మోపిన ఆర్థిక భారాన్ని మోస్తూ ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తున్నామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. సోమవారం సాయంత్రం నగరంలోని స్థానిక శ్రీభక్త రామదాసు కళాక్షేత్రం నందు నిర్వహించిన ఖమ్మం నియోజకవర్గ స్థాయి రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల కార్యక్రమాన్ని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, నగర మేయర్ పునుకొల్లు నీరజ, ప్రజాప్రతినిధులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వీడియో రూపంలో ప్రదర్శించారు. ఖమ్మం నియోజకవర్గం వార్షిక నివేదికను తెలియజేశారు.

ఈ సందర్భంగా లిమంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూలి పోలీస్ కుటుంబంలో నుంచి వచ్చినప్పటికీ జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ రైతులు, మహిళలు, ప్రజల అవసరాల పట్ల సానుకూలంగా వ్యవహరిస్తూ, సామాన్యుడిగా వెళ్లి ప్రజలలో కలిసి పోతున్నారని, ప్రభుత్వ పథకాలను ఏ రకంగా అమలు చేస్తే జిల్లా ప్రజలకు మేలు చేయవచ్చు అని ఆలోచించి మానవతా కోణంతో నిర్ణయాలను జిల్లా కలెక్టర్ తీసుకుంటున్నారని, సంవత్సర కాలంలో ప్రజలలో కలెక్టర్ గా మంచి పేరు సంపాదించారని ప్రశంసించారు.

ఖమ్మం నియోజకవర్గం అభివృద్ధి సంక్షేమ పథకాల ఫలాలపై రూపొందించిన నివేదిక ప్రతి ఒక్కరికి చేరేలా అధికారులు చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. గత ప్రభుత్వ పథకాలను కొనసాగిస్తూనే ప్రజల ఆకాంక్షల మేరకు నూతన పథకాలను మహిళలు, రైతులు, యువకులు కేంద్రంగా ప్రజా ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు.

గత పాలకుల నుంచి వచ్చిన ఆర్థిక భారాన్ని మోస్తూ ప్రజల ఆకాంక్షల మేరకు రుణమాఫీ, రైతు భరోసా, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రేషన్ కార్డుదారులకు 10 వేల కోట్లతో సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని అన్నారు. ఒక సంవత్సర కాలంలో రైతులకు 35 వేల కోట్ల పైగా నిధులు నేరుగా అందించామని అన్నారు. నార్లు వేసే కంటే ముందే రైతుల ఖాతాలో రైతు భరోసా నిధులు జమ అవుతాయని మంత్రి తెలిపారు. ప్రభుత్వం ప్రస్తుతం రైతులకు పచ్చిరొట్ట విత్తనాలు, ఇతర ఎరువులు రైతులకు సబ్సిడీతో అందిస్తున్నామని తెలిపారు. అభివృద్ధి కోసం రాష్ట్రంలో సంవత్సరానికి ప్రభుత్వం 40 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని వీటిని సక్రమంగా వినియోగించుకునేలా స్థానిక ప్రజా ప్రతినిధులు కృషి చేయాలని అన్నారు.

నిరు పేదలకు ఇచ్చే నిధులు వృథా కావద్దని అన్నారు. పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా చేస్తున్నామని, కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలని లక్ష్యంతో ప్రభుత్వం పాలన సాగిస్తోందని అన్నారు. సీతారామ ఎత్తిపోతల పథకం త్వరగా పూర్తిచేసి రైతులకు నీరు అందిస్తామని, జాతీయ రహదారుల నిర్మాణం ప్రణాళిక ప్రకారం పూర్తి చేస్తామని అన్నారు.

స్థానిక ప్రజాప్రతినిధులు వారి డివిజన్/వార్డు పరిధిలో ప్రభుత్వం ద్వారా ఎవరికి ఎటువంటి లబ్ధి జరిగిందో వివరాలు సేకరించాలని అన్నారు. పేద ప్రజలు మనపై పెట్టుకున్న విశ్వాసం నెలకొల్పేలా మన పాలన సాగాలని మంత్రి తెలిపారు.

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూలి అమ్మాయి పుడితే పండగ వాతావరణం ఉండాలనే లక్ష్యంతో మా పాప మా ఇంటి మణి దీపం కార్యక్రమాన్ని ఖమ్మం జిల్లాలో గత 12 వారాలుగా విజయవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. జిల్లా అధికారులు ఆడపిల్ల పుట్టిన ఇంటికి వెళ్ళి స్వీట్ బాక్స్ అందించి తల్లిదండ్రులను సన్మానించడం ద్వారా అమ్మాయి పుట్టడం ఒక అదృష్టం అనే భావన వ్యాప్తి చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద అనేక వినూత్న కార్యక్రమాలను అమలు చేస్తున్నామని, స్త్రీ టీ స్టాల్, షీ రాక్స్ సెంటర్, క్యాంటీన్ వంటి 4 వేలకు పైగా వ్యాపార యూనిట్ లను మహిళా సంఘాల ద్వారా ఏర్పాటు చేశామని అన్నారు. మహిళా సంఘాలు ఉత్పత్తి చేసిన పరికరాలు విక్రయించేందుకు ఖమ్మం మహిళా మార్ట్ ను ఇటీవలే మంత్రి ప్రారంభించారని కలెక్టర్ తెలిపారు. భూ భారతి చట్టం క్రింద 640 మంది పైగా లైసెన్స్ సర్వేయర్లకు శిక్షణ అందిస్తున్నా మని, వీటిలో 300 పైగా మహిళలు ఉన్నారని, ఆర్టిసి బస్సులో ఉచిత ప్రయాణం సౌకర్యం వల్ల మహిళలు ఉపాధి అవకాశాలు పెరిగాయని అన్నారు. యువతకు స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ప్రభుత్వ రంగంలో ఉన్న 55 వేలకు పైగా ఖాళీలను మొదటి ఏడాది లోనే భర్తీ చేసిందని కలెక్టర్ తెలిపారు. అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా సమీకృత గురుకులాలను ప్రభుత్వం 200 కోట్ల నిధులతో నిర్మాణ పనులు చేపట్టిందని, ప్రస్తుతం మన జిల్లాలో ఖమ్మం ,పాలేరు, మధిర అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో వీటిని నిర్మాణానికి టెండర్లు పూర్తి చేశామని, అదేవిధంగా సత్తుపల్లి, వైరా నియోజకవర్గంలో యంగ్ ఇండియా సమీకృత స్కూల్స్ త్వరలో టెండర్లు చేపడతామని అన్నారు.

అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల పేరిట స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా 32 కోట్లతో ప్రభుత్వ పాఠశాలలో మౌళిక వసతుల కల్పించే పనులు పూర్తి చేశామని అన్నారు. వుయ్ కెన్ లెర్న్ అనే స్కీం క్రింద 60 పాఠశాలల్లో విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్ కోర్సు నేర్పామని, రాబోయే సంవత్సరంలో 200 పాఠశాలలకు దీన్ని విస్తరిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.

రికార్డు స్థాయిలో జిల్లాలో వరి సాగు జరిగిందని, 300 కు పైగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు సేకరణ పూర్తి చేశామని, రైతులకు రెండు సీజన్లు కలిపి దాదాపు 150 కోట్లకు పైగా సన్న రకం ధాన్యానికి బోనస్ చెల్లించామని, ప్రజలకు రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని అన్నారు. లాభదాయక వ్యవసాయం ప్రోత్సహించేందు కు ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగు ప్రోత్సహిస్తుందని, గత 12 నెలల కాలంలో నూతనంగా దాదాపు 30 వేల ఎకరాల రైతులు ఆయిల్ పామ్ సాగు చేసేందుకు డీడీలు చెల్లించారని కలెక్టర్ తెలిపారు. రైతు నేస్తం కార్యక్రమం క్రింద రైతు వేదికలలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆధునిక సాగు పద్ధతులపై శాస్త్రవేత్తలతో రైతులకు అవగాహన కల్పిస్తున్నామని అన్నారు.మహిళల ఆరోగ్యాన్ని కాపాడేందుకు పేదల ఇంటికి గ్యాస్ సిలిండర్ అందిస్తున్నామని, గ్యాస్ సిలిండర్ భారం పేదలపై పడకుండా ప్రభుత్వం 500 రూపాయలకే సబ్సిడీతో సరఫరా చేస్తుందని అన్నారు. పేదలకు సొంతింటి కల నెరవేర్చేందుకు అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా ప్రజల జీవన విధానం మారిపోతుందని, ప్రజలలో ధైర్యం పెరుగుతుందని కలెక్టర్ తెలిపారు.ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ లో ముందస్తుగా 3 వేల 500 ఇండ్లను ప్రభుత్వం మంజూరు చేస్తుందని, రాబోయే రోజుల్లో అర్హులైన అందరికీ దశలవారీగా ఇందిరమ్మ ఇండ్లు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని కలెక్టర్ తెలిపారు.

ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూలి ప్రజా ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేసిందని, మహిళా సంఘాలు ఆర్థికంగా బలోపేతం అవ్వాలని వడ్డీ లేని రుణాలు అందిస్తున్నా మని అన్నారు. మహిళ ఆర్థికంగా స్థిర పడితే కుటుంబం బాగుపడుతుందని ఉద్దేశంతో ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.

రైతులు, యువత అన్ని వర్గాల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. మా పాప- మా ఇంటి మణి దీపం కార్యక్రమం ద్వారా జిల్లాలో ఆడపిల్ల పుట్టిన తల్లిదండ్రులను జిల్లా కలెక్టర్, జిల్లా అధికారులు వెళ్లి స్వీట్ బాక్స్ అందించి సన్మానిస్తున్నారని, ఇటువంటి మంచి కార్యక్రమం ప్రారంభించిన కలెక్టర్ కు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

జడ్పి సీఈవో దీక్ష రైనా మాట్లాడుతూ,లి ప్రజల సుదీర్ఘ పోరాటాల ఫలితంగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని, ప్రత్యేక రాష్ట్ర సాధనకు అనేక పోరాటాలు జరిగాయని, అమరులు వారి ప్రాణాలను త్యాగం చేశారని ఆమె గుర్తు చేశారు. రాష్ట్రం ఏర్పడిన 11 సంవత్సరాల తర్వాత ఐక్యతకు, అభివృద్ధికి చిహ్నంగా తెలంగాణ రాష్ట్రం నిలిచిందని అన్నారు. వ్యవసాయం, సాంకేతికత, వైద్యం వంటి అన్ని రంగాలలో తెలంగాణ రాష్ట్రం అద్భుత ప్రగతి సాధించిందని అన్నారు. దేశంలోని ప్రతి అభివృద్ధి ప్రమాణాల్లో తెలంగాణ రాష్ట్రం అత్యున్నత స్థానంలో నిలుస్తుందని ఆమె తెలిపారు.అంతకుముందు కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు నిర్వహించిన కళా ప్రదర్శనలు వీక్షకులను ఆకట్టుకున్నాయి. అనంతరం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతులకు నాణ్యత గల విత్తనాలను పంపిణీ చేశారు. మెప్మా క్రింద 178 మహిళా సంఘాలకు 10 కోట్ల రూపాయల బ్యాంకు లింకేజీ రుణాల చెక్ ను మంత్రి అందజేశారు.

ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహ్రా , మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ షఫీ ఉల్లా, డిప్యూటీ సీఈవో నాగపద్మజ, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, రైతులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.








## తెలంగాణ అమరవీరుల త్యాగాలు మరువలేనివి

**ఘనంగాతెలంగాణ అవతరణ దినోత్సవం వేడుకలు**



పెద్దపల్లి సెటనర్ కాలనీ /అక్షరం న్యూస్/

స్థానిక సెంటినరీ కాలనీ లోని తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ రాష్ట్ర 12వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు శ్రీమతి సోనియా గాంధీ అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం పార్లమెంట్ లో ప్రత్యేక తెలంగా బిల్ ప్రవేశ పెట్టి దానికి ఆమోదం తెలపడం జరిగింది అదే విధంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పౌరసరఫరాల శాఖ మంత్రి గా ఉన్న దుద్దిల్ల శ్రీధర్ బాబు శాసన సభ లో తెలంగాణ ముసాయిదా బిల్లు కి ఆమోదం కోసం తన మంత్రి పదవికి కూడా రాజీనామా చేశారు అని అన్నారుఅదే విధంగా మొన్న జరిగిన కాళేశ్వర ముక్తేశ్వర సరస్వతి పుష్కరాల సందర్భంగా ఈ ప్రాంతానికి చెందిన కాటం సత్యం ని కాళేశ్వర ఆలయ డైరెక్టర్ గా నియామించగా ఆయనను శాలువాతోసన్మానం చేయడం సంతోషంగా ఉందని అన్నారుఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు నూనె రాజేశం ముదిరాజ్, మాజీ జడ్పిటిసి గంట వెంకట రమణారెడ్డి,టౌన్ అధ్యక్షులు కాటం సత్యం,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మోత్కూరి అవినాష్ గౌడ్,యూత్ కాంగ్రెస్ నాయకులు మార్కొండ సంతోష్ గౌడ్,బంక్ మల్లేష్ గౌడ్,గుగ్గులోతు ప్రవీణ్ కుమార్,కొట్టే రమేష్,బత్తుల శంకర్, కనవెన సది తది తరులు పాల్గొన్నారు

## జీలుగు విత్తనాలు అందుబాటులో ఉన్నాయి... ఏవో భాస్కర్



ఓదెల/ పెద్దపల్లి జూన్ 02(అక్షరం న్యూస్) జీలుగు విత్తనాలు అందుబాటులో ఉన్నాయని రైతులు వాటిని వినియోగించుకోవాలని వ్యవసాయ అధికారి భాస్కర్ పేర్కొన్నారు ఈ సందర్భంగా అక్షరం పత్రులతో మాట్లాడుతూమండలం లో నీ ఆగ్రోస్ కనగర్తి, డీసీఎంఎస్ పోత్కపల్లి కేంద్రాలలో జీలుగా విత్తనాలు అందుబాటు లో ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి భాస్కర్ ఒక ప్రకటన లో తెలిపారు. జీలుగా లాంటి పచ్చి రొట్టె ఎరువులు వేసుకోవడం వలన భూసారం పెరగడం తో పాటు, రైతుకు రసాయనిక ఎరువుల వాడకం తగ్గి పంట పెట్టుబడి తగ్గుతుంది అని అన్నారు. జూన్ 10 వ తేదీ వరకు జీలుగా విత్తనాలు విత్తుకోవచ్చు అని అన్నారు. రైతు సోదరులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి అని తెలిపారు.

## ఎకో టూరిజం అభివృద్ధి కి ప్రణాళికాబద్ధ చర్యలు...

**రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు**

**సఫారీ వాహనాన్ని ప్రారంభించిన డిప్యూటీ సీఎం.**



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 2 (అక్షరంన్యూస్)

జిల్లాలో ఎకో టూరిజం అభివృద్ధి కి ప్రభుత్వం ప్రణాళికాబద్ధ చర్యలు చేపడుతున్నట్లు డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. పులిగుండాల ఎకో టూరిజం కోసం సఫారీ వాహనాన్ని సోమవారం పెరేడ్ గ్రౌండ్ వద్ద రాష్ట్ర డిప్యూటీ సీఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ, పులిగుండాల వద్ద ఎకో టూరిజం అభివృద్ధి కార్యక్రమం లో భాగంగా నూతన సఫారీ వాహనాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పర్యావరణ పరిరక్షణతో పాటు పర్యాటక వృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ తెలంగాణ ప్రభుత్వం అడుగులు వేస్తున్నట్లు తెలిపారు. పులిగుండాల వంటి ప్రాంతాలను ఎకో టూరిజం హబ్‌లుగా అభివృద్ధి చేయడం వల్ల, ప్రాకృతిక సంపదను పరిగణనలోకి తీసుకుంటూ, అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. ఈ సఫారీ వాహనాల ద్వారా సందర్శకులకు అరణ్యంలోని వన్యప్రాణులను సురక్షితంగా దగ్గర నుండి వీక్షించే అవకాశం కలుగుతుందని, ఇది పర్యాటక వృద్ధికి తోడ్పడటమే కాకుండా, స్థానికులకు ఉపాధి అవకాశాలను కల్పిస్తుందని డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, అటవీ శాఖ అధికారులు టాస్క్ ఫోర్స్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నేడు వైరా లో విద్యుత్ సరఫరా కు అంతరాయం..

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 2/వైరా (అక్షరంన్యూస్)

వైరా సబ్ స్టేషన్, వైరా టౌన్ -2 ఫీడర్ లో మరమ్మతుల కారణంగా ఫిషర్ కాలనీ, శాంతి నగర్, సంత బజార, కోటయ్య హాస్పిటల్ ఏరియా, యాదవ్ బజార, మహాలక్ష్మి టెంపుల్ ఏరియా, బీసీ కాలనీ పరిసర ప్రాంతంలో ఉదయం 8.00 నుండి 10.00 వరుకు విద్యుత్తు సరఫరా లో అంతరాయం కలుగుతుందని వైరా విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ పి. సుందర్ కుమార్ కోరారు.కావున గృహ, వాణిజ్య, రైతులు ఇతర విద్యుత్ వినియోగదారులు, అందరు కూడా విద్యుత్ శాఖ వారికి సహకరించాలని ఏఈ సుందర్ కుమార్ కోరారు.

# పేదల ముఖంలో చిరునవ్వు చూడడమే లక్ష్యంగా పాలన....

- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- గ్రామాలలో భూ సమస్యల పరిష్కారానికి చర్యలు..
- పారదర్శకంగా సంక్షేమ పథకాల అమలు
- తిరుమలాయపాలెం మండలంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన మంత్రివర్యులు పొంగులేటి



ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ జూన్ 2 (అక్షరంన్యూస్)

పేదల ముఖంలో చిరునవ్వు చూడడమే లక్ష్యంగా ఇందిరమ్మ ప్రభుత్వం పాలన సాగిస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.

సోమవారం మంత్రి, తిరుమలాయపాలెం మండలంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. తిరుమలాయపాలెం మండలంలోని రఘునాథ పాలెం గ్రామంలో బీటీ, సీసీ రోడ్డు, సైడ్ డ్రైన్ల నిర్మాణ పనులకు, గోల్ తండా, దమ్మాయిగూడెం గ్రామాల్లో బీటీ రోడ్ల నిర్మాణ పనులకు, గోపాలపురం, చింతపల్లి స్టేజి గ్రామంలో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు, కొక్కిరేణి గ్రామంలో జెడ్.పి.హెచ్.ఎస్. పాఠశాలలో అదనపు తరగతి గదులు, సీసీ రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా లిమంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూలి ఇందిరమ్మ ప్రభుత్వం పేదల సంక్షేమం, అభివృద్ధి ప్రాధాన్యతగా భావిస్తూ పాలన సాగిస్తుందని అన్నారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ పరిమితి 10 లక్షలకు పెంపు, పేద కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా, మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం, రైతులకు 2 లక్షల రుణమాఫీ, సన్న వడ్లకు క్వింటాల్ కు 500 రూపాయల బోనస్, సన్న బియ్యం సరఫరా, రాష్ట్ర వ్యాప్తంగా మొదటి విడత 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వంటి అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. గ్రామాలలో సిసి రోడ్లు వేస్తున్నామని అన్నారు.

తరతరాల నుండి మనకు ఉన్న ఆస్తుల పట్ల గత ప్రభుత్వం ధరణి పేరుతో అభద్రత కల్పించిందని, రైతులకు ఉన్న భూ సమస్యలను అధికారులు నేరుగా గ్రామాలకు వచ్చి పరిష్కరించి భూ భద్రత కల్పించే దిశగా భూ భారతి చట్టం ద్వారా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.

గత ప్రభుత్వం మన మీద అప్పుల భారం పెట్టినప్పటికీ ఆర్థిక పరిస్థితిని బాగు చేసుకుంటూ ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. ప్రతి గ్రామం, మండలంలో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూనే అభివృద్ధి పనులు సైతం చేపట్టామని, పేదలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్ఇ యాకుబ్, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు..

## ఖమ్మం రూరల్ మండలంలోని టి.సి. వి. రెడ్డి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన పాలేరు నియోజకవర్గం రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో పాల్గొన్న ఖమ్మం ఆర్డిఓ




ప్రజల సంక్షేమం, అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా చర్యలు... ఖమ్మం రెవెన్యూ డివిజన్ అధికారి నరసింహా రావుప్రజల సంక్షేమం, అభివృద్ధికి ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకుంటున్నట్లు ఖమ్మం రెవెన్యూ డివిజన్ అధికారి జి. నరసింహా రావు అన్నారు.

సోమవారం సాయంత్రం ఖమ్మం రూరల్ మండలంలోని టి.సి.వి. రెడ్డి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన పాలేరు నియోజకవర్గ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో ఖమ్మం రెవెన్యూ డివిజన్ అధికారి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.

పాలేరు నియోజకవర్గం వారిగా ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఆర్డిఓ తెలియజేశారు.ఖమ్మం రెవెన్యూ డివిజన్ అధికారి నరసింహా రావు మాట్లాడుతూలి ప్రజా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను అధికారులు చిత్తశుద్ధితో అమలు చేస్తున్నారని, ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అర్హులైన ప్రతి ఒక్కరికి దశలవారీగా సంక్షేమ పథకాలు చేరుతాయని, సంక్షేమ పథకాలను ఖమ్మం జిల్లాలో పూర్తి పారదర్శకంగా అమలు చేస్తున్నామని ఆర్డీవో తెలిపారు.అంతకుముందు కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు నిర్వహించిన కళా ప్రదర్శన వీక్షకులను ఆకట్టుకున్నాయి.

ఈ కార్యక్రమంలో హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, తహశీల్దార్లు రాంప్రసాద్, వెంకటేశ్వర్లు, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించిన తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు.

తల్లాడ పట్టణం నందు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక తల్లాడ రింగు రోడ్డు సెంటర్ నందు జాతీయ జెండా ఎగురవేసి ఘనంగా వేడుకలు నిర్వహించి మిఠాయిలు పంచిన తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కృషి చేసిన అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించారు రాష్ట్ర అభివృద్ధిలో ప్రతి ఒక్కరి పాత్ర కీలకమన్నారు అన్ని వర్గాల అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని కాంగ్రెస్ నాయకులు అందరూ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండలం బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దగ్గుల రఘుపతి రెడ్డి గారు, కిసాన్ సెల్ అధ్యక్షులు ఎర్రి కృష్ణారావు, భూక్య అంజయ్య, బొడ్డు వెంకటేశ్వరరావు, మూకర ప్రసాద్, మోత్కూరు శ్రీనివాసరావు, యూత్ ఉపాధ్యక్షులు వారాల అజయ్, తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ షేక్ జమాల్, బుచ్చిబాబు, కె.పి , ధూపాటి రవి కిషోర్ రాజు, శ్రీనివాసరాజు, హుస్సేన్ పాషా తదితరులు



ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## ఓదెల నాయకులతో సమావేశమైన మాజీ ఎమ్మెల్యే దాసరి



ఓదెల/ పెద్దపల్లి జూన్ 02(అక్షరం న్యూస్)

అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో ఎండగట్టాలి దాసరి మనోహర్ రెడ్డి ఈ సందర్భంగాపెద్దపల్లి లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఓదెల బిఆర్ఎస్ పార్టీ యూత్ ముఖ్య నాయకులతో సమావేశం ఏర్పాటు చేసినారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ మోసపూరితమైన అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ఎండగట్టాలని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికల హామీలు ఇచ్చినటువంటి అనేక హామీలన్నీ కూడా విస్మరించడం జరిగిందన్నారు. ఆరు గ్యారెంటీ ల పేరుతో తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్నారని ఇకనైనా ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలని డిమాండ్ చేశారు.గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ అబద్ధపు హామీలన్నీ కూడా ప్రజలందరికీ వివరిస్తూ గ్రామ గ్రామాన నిలదీయాలని యువకులకు దిశా నిర్దేశం చేశారు.రానున్న కాలంలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ యూత్ మండల అధ్యక్షుడు మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్,కోమల్ రెడ్డి,మద్దెల శ్రీనివాస్,జోంగోని వెంకటేష్,అంజిరెడ్డి,మేర్గు మణికంఠ,మద్దూరి కుమారస్వామి,గడ్డం శ్యాంకుమార్, గుండేటి అరవింద్, గుండేటి మహేందర్,అంబాల కుమార్,పూర్ణచందర్ రెడ్డి,రాసాల అశోక్, అంబాల కళ్యాణ్,కొండ్ర రవీందర్,కృష్ణ,గూడూరు కుమార్,కమలాకర్ తదితరులు పాల్గొన్నారు

## కొత్తగూడలో స్వరాష్ట్ర తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**జాతీయ జెండా త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరణ చేసిన వజ్జ సారయ్య కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు.**

మహబూబాబాద్ జిల్లా/ కొత్త గూడ/ జూన్ 2(అక్షరం న్యూస్) మండలంలోని కొత్తగూడ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ అనసూయ సీతక్క వారి సూచనల మేరకు జూన్ 2 తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు గ్రామ కమిటీ నాయకులు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించినారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు త్రివర్ణ పతాకం జాతీయ జెండాను ఆవిష్కరణ చేశారు తదనంతరం వారు మాట్లాడుతూ జూన్ 2 స్వరాష్ట్ర స్వప్నం సాకారం అయిన రోజుఆరున్నర దశాబ్దాల ఆకాంక్షలు నెరవేరిన రోజునాలుగున్నర కోట్ల ప్రజల ఆత్మగౌరవ నినాదం ఎందరో అమరవీరుల త్యాగాల ఫలితం అలుపెరగని పోరాటాలతో సాధించిన అంతిమ విజయం అసాధ్యాభావనను, సుసాధ్యాం చేసిన శుభదినం స్వేచ్ఛ, సమానత్వం, సంక్షేమం, అభివృద్ధితో విరాజిల్లుతున్న మన ప్రజాపాలనకు నిలువెత్తు నిదర్శనం..తెలంగాణ ప్రజల కాంక్షను తీర్చిన తల్లి, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన శ్రీమతి సోనియా గాంధీ గారికి కృతజ్ఞతలు తెలుపుతూ..బిరాష్ట్ర ప్రజలకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శు భాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చల్ల నారాయణరెడ్డి, కొత్తగూడ బ్లాక్ అధ్యక్షులు సుంకరబోయిన మొగిలి.లావణ్య వెంకన్న జిల్లా నాయకులు, బానోత్ విజయ రూప్సింగ్ ఎక్స్ ఎంపీపీ %ఒ% జిల్లా ప్రధాన కార్యదర్శి. పులుసం పుష్పలత ఎక్స్ జెడ్పీటిసి. బిట్ల శ్రీనివాస్ మండల ప్రధాన కార్యదర్శి.ఇర్ప రాజేశ్వర్ మండల అధికార ప్రతినిధి.బోయినేని ప్రశాంత్ రెడ్డి యూత్ మండల అధ్యక్షులు.వల్లపు రంజిత్ జిల్లా ఓబీసీ నాయకులు. నోముల ప్రశాంత్ యాదవ్ జిల్లా యూత్ నాయకులుసిరిగిరి సురేష్ మండల సోషల్ మీడియా. కే దాసుప్రసాద్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు.బోడ ఈరియా నాయక్ ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు.కట్టోజు భిక్షపతి బీసీ సెల్ మండల నాయకులు. శిరబోయిన సాయి యాదగిరి కిరణ్. మెకానిక్ కృష్ణ జితేందర్ తదితరులు పాల్గొన్నారు

## రాజేంద్రప్రసాద్ వ్యాఖ్యలపై రచ్చ వద్దు

**సోషల్ మీడియా ప్రచారాలపై నటుడు అలీ**

తెలుగు సినిమా పరిశ్రమలో సీనియర్ నటుడిగా, కామెడీ కింగ్గా పేరొందిన రాజేంద్ర ప్రసాద్ ఇటీవల దర్శకుడు ఎస్వీ కృష్ణారెడ్డి జన్మదిన వేడుకల్లో కమెడియన్ అలీపై అనుచిత వ్యాఖ్యలు చేసి వివాదంలో చిక్కుకున్న సంగతి తెలిసిందే. ఈ సంఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో రాజేంద్ర ప్రసాద్పై తీవ్ర విమర్శలు వచ్చాయి. ఈ నేపథ్యంలో, ఈ వివాదంపై కమెడియన్ అలీ స్పందిస్తూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు, రాజేంద్ర ప్రసాద్ను సమర్థిస్తూ మీడియాను ఉద్దేశించి కీలక సందేశం ఇచ్చారు. రాజేంద్ర ప్రసాద్ గారికి మాట తూలింది. సరదాగా అన్నారు, దీన్ని తీసుకుని మీడియా మిత్రులు వైరల్ చేస్తున్నారు. ఆయన మంచి ఆర్టిస్ట్, ఆయన దుఃఖంలో ఉన్నారు. ఇటీవలి కాలంలో ఆయనకు అమ్మ లాంటి కూతురు చనిపోయింది. అందుకోసం ఆయన కావాలని చెప్పింది కాదు. కావాలని ఈ విషయంలో రచ్చ చేయకండి, ఆయన పెద్దాయన అని అన్నారు. అలీ ఈ స్పందనతో రాజేంద్ర ప్రసాద్ను సమర్థిస్తూ, ఆయన వ్యాఖ్యలు సరదాగా చేసినవేనని, దాన్ని అతిగా పెద్దది చేయొద్దని మీడియాను కోరారు.

## అక్టోబర్ 17నరానున్న సిద్దూ ..తెలుసు కదా !

సిద్దూ జొన్నలగడ్డ హీరోగా తెరకెక్కుతోన్న చిత్రం 'తెలుసు కదా'. నీరజ కోన దర్శకురాలిగా పరిచయం కానున్నారు. తాజాగా ఈ సినిమా విడుదల తేదీని ప్రకటించారు. సిద్దు తన స్టైల్లో ఫన్నీగా దీన్ని రివీల్ చేశారు. రాశీ ఖన్నా, శ్రీనిధి శెట్టి ఇద్దరు సిద్దుతో వీడియో కాల్ మాట్లాడుతున్నట్లు-చూపిస్తూ.. అక్టోబర్ 17న ఈ సినిమా విడుదల కానున్నట్లు తెలిపారు

## మీ నెగెటివ్ ప్రచారం నా సినిమాను ఆపలేవు

- నా అభిమానులంతా నా వెంటే ఉన్నారు
- నటుడు ధనుష్ ఆవేశ పూరిత స్పీచ్

కుబేర'తో బాక్సాఫీసు వద్ద సందడి చేసేందుకు సిద్ధమయ్యారు నటుడు ధనుష్ . ఆయన, నాగార్జున కలిసి నటించిన చిత్రం 'కుబేర'. ఈ పాన్ ఇండియా చిత్రాన్ని శేఖర్ కమ్ముల తెరకెక్కించారు. రష్మిక కథానా యికగా నటించారు. ఇది జూన్ 20న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ సందర్భంగా తాజాగా చెన్నైలో ఆడియో లాంచ్ ఈవెంట్ను నిర్వహించారు. ఇందులో ధనుష్ పవర్ఫుల్ స్పీచ్తో అభిమానుల్లో ఉత్సాహాన్ని నింపారు. నేనెప్పుడు నా బెస్ట్ ఇవ్వడానికే ప్రయత్నం చేస్తుంటాను. నాపై, నా సినిమాలపై ఎంత నెగెటివ్ ప్రచారం చేస్తారో చేసుకోండి. నా సినిమాల విడుదలకు ముందు నెలకు రెండుసార్లు ఏదోఒక విషయంలో ట్రోల్స్ చేస్తూనే ఉంటారు. అయినా మీరేం చేయలేరు. ఎందుకంటే నా అభిమానులు ఎప్పుడూ నాతో ఉన్నారు. ఇలాంటి సర్కస్లు మానుకోండి. ఇక్కడ ఉన్నవారంతా నా అభిమానులు మాత్రమే కాదు.. వీరంతా 23 సంవత్సరాలుగా నా వెంటే ఉంటు-న్నారు. మీరెంత నెగెటివ్ ప్రచారం చేసినా వీరంతా ఎప్పటికీ నాతోనే ఉంటారని ధనుష్ పవర్ఫుల్ స్పీచ్తో అదరగొట్టారు. ఇక అభిమానులను ఉద్దేశిస్తూ సంతోషం ఎప్పుడూ మనలోనే ఉంటుందని దాన్ని బయట వెతుక్కోవద్దని సూచించారు. ఆనందంగా జీవించాలని మనం బలంగా కోరుకోవాలి. అది మనలోనే.. మనతోనే ఉంటుంది. నా వరకూ నేను మంచి భోజనం చేసి సంతోషిస్తాను. అదే నాకు ఆనందం. మన సంతోషానికి మించింది ఏమీ ఉండదని తెలిపారు. ఇక ఇదే ఈవెంట్లో దర్శకుడు శేఖర్ కమ్ముల మాట్లాడుతూ.. ధనుష్ నటనపై ప్రశంసలు కురిపించారు. 'కుబేర'లో ఈ పాత్ర ధనుష్ కాకుండా మరెవ్వరూ చేయలేరన్నారు.

# ఖరీదైన వస్తువులకు నేను దూరం: మృణాల్



మనకు తెలిసి సెలబ్రిటీల లైఫ్ అంటే లగ్జరీ గుర్తుకు వస్తుంది. వారు మామూలుగా చిన్న చిన్న బ్రాండ్స్ వాడారు. అన్ని బ్రాండెడ్ వస్తువులనే ఎక్కువగా వాడుతుంటారు. కాస్ట్లీ వాచ్లు, కారులు, బట్టలు ఇలా ప్రతి ఒక్కటి లక్షల్లోనే ఉంటాయి. ఆ మధ్య త్రిష ఈవెంట్లకు రెండు లక్షల డ్రెస్ వేసుకొచ్చింది. అయితే మృణాల్ మాత్రం ఇందుకు భిన్నంగా ఉంటుంది.. 'సీతారామం' సినిమా ద్వారా పరిచయమైన ఈ హీరోయిన్ ఆ తర్వాత 'హాయ్ నాన్న' చిత్రంతో మంచి విజయం అందుకుంది. ప్రస్తుతం పాత్రలకు ప్రాధాన్యత ఉన్న చిత్రాలు ఎంచుకుంటూ దూసుకుపోతుంది. అయితే..తాజాగా ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. తనకి డ్రస్సుల పైన ఎక్కువ డబ్బులు ఖర్చు పెట్టడం ఇష్టం ఉండదని.. ఇప్పటివరకు కొన్ని నా ఖరీదైన డ్రెస్ కేవలం 2000 అని చెప్పుకొచ్చింది. ఇద్దంతా నమ్మశక్యంగా లేదు కదా.. ఎందుకంటే ఈ మధ్య కాలంలో నార్మల్ పీపుల్ వేలకు వేల డ్రెస్లు వేసుకుంటున్నారు. ఒక స్టార్ హీరోయిన్ అయి ఉండి ఇలా మాట్లాడటం చూసి.. 'ఈ హీరోయిన్ ఇంత పొదుపరిలా ఉంది' అని కామెంట్ లో పెడుతున్నారు అభిమానులు. కొంతమంది మాత్రం మృణాల్ చెప్పింది నిజమే అని.. తను డబ్బు విలువ తెలిసి ప్రవర్తిస్తుందని అభినందిస్తున్నారు.



## కమల్ క్షమాపణలు చెప్పేవరకు థగ్లైఫ్ ఆపాల్సిందే

**కర్ణాటక ఫిలిం బాడీ హెచ్చరికలు**

కమల్ హాసన్ తన కొత్త సినిమా థగ్ లైఫ్ కర్ణాటకలో విడుదల కష్టంగానే ఉంది. ఆయన క్షమాపణ చెబితే తప్ప విడుదలకు అంగీకరించమని అక్కడి సినీ వర్గాలు హెచ్చరించాయి. కన్నడ తమిళం నుంచి పుట్టిందని కామెంట్స్ చేయడం వివాదానికి కారణమైంది. కర్ణాటకలోని ప్రజలు, పలు సంఘాలు కమల్ హాసన్ తీరును తప్పుపట్టాయి. ఆయన సినిమా విడుదలకు అనుమతించబోమని హెచ్చరించాయి. కమల్ హాసన్ తన వ్యాఖ్యలకు క్షమాపణలు చెప్పకుంటే, ఆయన సినిమా థగ్ లైఫ్ను రాష్ట్రంలో విడుదలకు అనుమతించ బోమని కర్ణాటక ఫిలిం బాడీ హెచ్చరించింది. ఆయన క్షమాపణ చెప్పకపోతే, థగ్ లైఫ్ కర్ణాటకను నడవదు. ఇది ఇండస్ట్రీ గురించి కాదు, ఇది రాష్ట్రం గురించి. రాజకీయ పార్టీలు కూడా వ్యతిరేకిస్తున్నాయి, కన్నడ అనుకూల సంస్థలు ఆయన స్పందించాల్సిందేనని స్పష్టం చేస్తున్నాయి. ఆయన క్షమాపణ లేకుండా సినిమా విడుదల కష్టం. మా ఎగ్జిబిటర్స్, డిస్ట్రిబ్యూటర్స్ కమల్ హాసన్ సినిమాను ప్రదర్శించేందుకు సిద్ధంగా లేరు. ఈ సినిమా ఇక్కడ ఎలా విడుదల అవుతుందని కర్ణాటక ఫిల్మ్ చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు ఎం. నరసింహలు అన్నారు.కమల్ హాసన్ చేసిన వ్యాఖ్యలు కన్నడ నాట తీవ్ర వివాదంగా మారాయి. అధికార కాంగ్రెస్తో పాటు- బీజేపీ నేతలు కూడా కమల్ హాసన్ తీరును తప్పుపడుతున్నారు. కర్ణాటక సీఎం సిద్ధరామయ్య మాట్లాడుతూ.. కన్నడకు సుదీర్ఘ చరిత్ర ఉందని, అది కమల్ హాసన్కి తెలియదని అన్నారు. బీజేపీ స్టేట్ చీఫ్ బీవై విజయేంద్ర క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.మరోవైపు, తనకు క్షమాపణ చెప్పే ఆలోచన లేదని కమల్ హాసన్ స్పష్టం చేశారు. తాను తప్పు చేశానని అనుకుంటేనే క్షమాపణలు చెబుతానని చెప్పారు.

# మ్యాచ్ విన్నింగ్ ఇన్నింగ్స్ ఆడిన శ్రేయస్ అయ్యర్

ఐపీఎల్ 2025 రెండో క్వాలిఫయర్ మ్యాచ్ ఒక థ్రిల్లర్ సినిమా కంటే తక్కువేం కాదు. వర్షం కారణంగా రాత్రి 9.45 గంటలకు ప్రారంభమైన మ్యాచ్ తెల్లవారుజామున 2 గంటల ప్రాంతంలో ముగిసింది. పంజాబ్ కింగ్స్, ముంబై ఇండియన్స్ జట్ల మధ్య జరిగిన ఈ మ్యాచ్ చాలా ఉత్కంఠభరితంగా సాగింది. అయితే పంజాబ్ కింగ్స్ ఐదు సార్లు ఛాంపియన్స్ అయిన ముంబై ఇండియన్స్ను ఓడించడంలో విజయవంతమైంది. ఈ మ్యాచ్లో అత్యధిక స్కోరు సాధించారు. రెండు ఇన్నింగ్స్లలో 400 కంటే ఎక్కువ పరుగులు వచ్చాయి. పంజాబ్ 19 ఓవర్లలో 204 పరుగుల లక్ష్యాన్ని ఛేదించింది. పంజాబ్ కింగ్స్ గెలవడానికి 8 ఓవర్లలో 95 పరుగులు అవసరం. పంజాబ్ ఇన్నింగ్స్లోని 13వ ఓవర్ను ముంబై ఇండియన్స్ జట్టుకు చెందిన రీస్ టోప్లీ బౌలింగ్ చేశాడు. ఈ ఓవర్ మ్యాచ్ టర్నింగ్ పాయింట్గా మారింది. శ్రేయస్ అయ్యర్ ఆ ఓవర్లోని రెండు, మూడు, నాల్గవ బంతుల్లో వరుసగా హ్యాట్రిక్ సిక్సర్లు బాదాడు. ఈ ఓవర్లో మొత్తం 19 పరుగులు వచ్చాయి. ఇక్కడి నుంచి మ్యాచ్ నెమ్మదిగా పంజాబ్ వైపు మొగ్గు చూపడం ప్రారంభించింది.




4వ స్థానంలో బ్యాటింగ్కు వచ్చిన పంజాబ్ కింగ్స్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ తన జట్టు కోసం కెప్టెన్సీ ఇన్నింగ్స్ ఆడాడు. 204 పరుగుల లక్ష్యాన్ని ఛేదించడంలో శ్రేయస్ అయ్యర్ కీలక పాత్ర పోషించాడు. శ్రేయస్ అయ్యర్ 212.20 స్ట్రైక్ రేట్తో బ్యాటింగ్ చేసి 41 బంతుల్లో 87 పరుగులు చేశాడు. శ్రేయస్ అయ్యర్ ఇన్నింగ్స్లో 5 ఫోర్లు, 8 సిక్సర్లు ఉన్నాయి. శ్రేయస్ అయ్యర్కు సాటి ఎవరూ లేరు. ముంబై బౌలర్లు అతనితో పోరాడుతూ కనిపించారు.పంజాబ్ కింగ్స్ ఐపీఎల్ 2025లో ఫైనల్కు చేరుకుంది. అక్కడ ఆర్సీబీతో పంజాబ్ తలపడనుంది. పంజాబ్ కింగ్స్ రెండో సారి ఐపీఎల్ ఫైనల్కు చేరుకుంది. 2014లో ముందుగా పంజాబ్ కింగ్స్ ఫైనల్ ఆడింది. అక్కడ పంజాబ్ కేకేఆర్పై ఓటమిని ఎదుర్కోవలసి వచ్చింది. 2014లోనే పంజాబ్ చివరిసారిగా ప్లేఆఫ్స్కు అర్హత సాధించింది.

## శశాంక్ సింగ్పై శ్రేయస్ అయ్యర్ ఆగ్రహం

పంజాబ్ కింగ్స్ రెండో క్వాలిఫైర్ మ్యాచ్లో ముంబై ఇండియన్స్ను 5 వికెట్ల తేడాతో ఓడించి ఫైనల్కు దూసుకుపోయింది. కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ 87 పరుగుల విజయవంతమైన ఇన్నింగ్స్ ఆడాడు, అయితే మ్యాచ్ తర్వాత అతను చాలా కూల్గా ఉన్నట్లు కనిపించాడు కానీ అయ్యర్ తన జట్టు సభ్యుడు శశాంక్ సింగ్ పై మాత్రం చాలా కోపంగా ప్రదర్శించాడు, మ్యాచ్ ముగిసిన తర్వాత అతన్ని తిట్టాడు, కోపంగా ఏదో చెప్పాడు. చేతులు కలపకుండా వెళ్లిపోయాడు.

నరేంద్ర మోదీ క్రికెట్ స్టేడియంలో జరిగిన ఈ క్వాలిఫైర్ మ్యాచ్లో ముంబై ఇండియన్స్ పంజాబ్ కింగ్స్ ముందు 204 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. పంజాబ్ 19 ఓవర్లలో లక్ష్యాన్ని ఛేదించింది. ఈ విజయంతో %ఞా% చరిత్రలో రెండవసారి ఫైనల్కు చేరుకుంది. శ్రేయస్ అయ్యర్ తన కెప్టెన్సీలో 3 వేర్వేరు జట్లను ఫైనల్కు చేర్చిన తొలి కెప్టెన్ అయ్యాడు. పంజాబ్ లీగ్ దశను పాయింట్ల పట్టికలో నంబర్-1 స్థానంలో ముగించింది. వాస్తవానికి శశాంక్ సింగ్ బ్యాటింగ్కు వచ్చినప్పుడు, పంజాబ్ మ్యాచ్ను గెలవడానికి చాలా



క్లోజ్గా ఉంది. కానీ శశాంక్ 17వ ఓవర్లో 2 పరుగులు చేసి రన్ అవుట్ అయ్యాడు. ఆ సమయంలో పంజాబ్కు గెలవడానికి 21 బంతుల్లో 35 పరుగులు అవసరం. శశాంక్ వేగంగా పరుగెత్తలేదు, అందుకే అయ్యర్ ఆ సమయంలో చాలా కోపంగా ఉన్నాడు. ఎందుకంటే దీని తర్వాత మరో వికెట్ పడితే పంజాబ్ ఒత్తిడిలో పడే అవకాశం ఉంది.మ్యాచ్ ముగిసిన తర్వాత శశాంక్ అయ్యర్ ముందుకు వచ్చినప్పుడు అతని కోపం బయటపడింది. వీడియోలో శ్రేయస్ ఏదో తిడుతున్న విషయం కూడా వీడియోలో కనిపిస్తోంది. అతను కోపంగా అతనితో మాట్లాడాడు. శశాంక్ ఆ సమయంలో తలదించుకొని వెళ్లిపోయాడు, ఇద్దరూ చేతులు కూడా కలపలేదు. శశాంక్ ఈ సీజన్లో 13 ఇన్నింగ్స్లో 145.95 స్ట్రైక్ రేట్తో 289 పరుగులు చేశాడు. ఇందులో 2 హాఫ్ సెంచరీలు ఉన్నాయి.ఇప్పుడు పంజాబ్ కింగ్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మధ్య నరేంద్ర మోదీ స్టేడియంలో జూన్ 3న టైటిల్ పోరు జరగనుంది. రెండు జట్లు తమ తొలి %ఞా% ట్రోఫీని గెలవాలనే ఉద్దేశ్యంతో బరిలోకి దిగుతాయి. ఈ సీజన్లో రెండు జట్ల మధ్య 3 మ్యాచ్లు జరిగాయి, 2లో %ఇఃభ% 1లో పంజాబ్ గెలిచింది. అయితే మూడు మ్యాచ్లలో లక్ష్యాన్ని ఛేదించిన జట్టే గెలిచింది.

# నా వ్యాఖ్యలు వక్రీకరిస్తే చేసేదేమీ లేదు

**నటుడు రాజేంద్ర ప్రసాద్**

సీనియర్ నటుడు రాజేంద్రప్రసాద్ నటించిన తాజా చిత్రం 'షష్టిపూర్తి' 'లేడీస్ -టైలర్' విడుదలైన 38 ఏళ్ల తర్వాత ఆయన, అర్చన ప్రధాన పాత్రల్లో ఈ చిత్రంలో నటించారు. పవన్ ప్రభ దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమా మే 30న ప్రేక్షకుల ముందుకువచ్చింది. తాజాగా ఈ టీమ్ సక్సెస్ మీట్ను నిర్వహించింది. అందులో రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ.. తాను ఎప్పుడూ సరదాగా ఉంటానని అన్నారు. ఇళయరాజా పుట్టినరోజు నాడు ఈ సినిమా సక్సెస్ మీట్ నిర్వహించడం నాకెంతో ఆనందంగా ఉంది. ఆయనకు నేనంటే ఎంతో అభిమానం, ప్రేమ. ఈ మధ్య కొన్ని కార్యక్రమాల్లో నేను మాట్లాడిన మాటలను కొందరు తప్పుగా అర్థం చేసుకున్నారు. అది మా సంస్కారం మీద ఆధారపడి ఉంటుంది. వాటిని తప్పుగా అర్థం చేసుకోవడం మీ ఖర్మ. నేనైతే ఇలానే ఎప్పుడూ సరదాగానే ఉంటాను. మీడియాను నా కుటుంబంగా భావిస్తాను. నన్ను మీరంతా అన్నయ్య అని పిలవడం నా అదృష్టం అన్నారు. ఈ మధ్య ఓ కార్యక్రమంలో నేను పరిచయం చేసిన హీరోయిన్, యాక్టర్ గురించి సరదాగా మాట్లాడాను. వాటిని తప్పుగా అనుకున్నారు. నేను ఇలానే ఉంటాను. ఎందుకంటే అన్నయ్యను కాబట్టి. పెళ్లిపుస్తకం నుంచి షష్టిపూర్తి వరకూ కెరీర్ సక్సెస్ఫుల్గా నడిచింది. మీ అందరూ ఈ సినిమాను అదరించినందుకు ధన్యవాదాలు. మనం నటించే సినిమాల్లో మనం కనిపించకూడదు.. పాత్రలే కనిపించాలి. నాతో వర్క్ చేసిన నటీనటులంతా నాతో సరదాగానే ఉంటారు. అందులో తప్పేం లేదు అని రాజేంద్ర ప్రసాద్ చెప్పారు. ఎన్నో భిన్నమైన పాత్రల్లో నటించే అవకాశం వచ్చింది. అది దేవుడిచ్చిన వరం. నిజ జీవితంలో సవాళ్లను ఎలా ఎదుర్కొంటామో.. సినిమాల్లోని పాత్రల్లో వచ్చే వాటిని కూడా ఎదుర్కోవాలి. అది ఆర్టిస్టుల బాధ్యత. షష్టిపూర్తిలో నా బాధ్యతను నిర్వర్తించాను. మీరంతా ఆదరించారు. ఇలాంటి పాత్రలే చివరి శ్వాస వరకూ చేయాలని కోరుకుంటాను. నాపై అభిమానం చూపుతున్న అందరికీ పాదాభివందనం అని తెలిపారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609

## ఎన్టిపిసి రామగుండంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





**జ్యోతి నగర్ జూన్ 2 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఎన్టీపీసీ రామగుండంలో సోమవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. రామగుండం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్
చందన్ కుమార్ సమంత జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. బెలూన్ లు ఎగరవేశారు.
. అనంతరం తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలపించారు.ఈ సందర్భంగా చంద్రన్ కుమార్ సమంతా మాట్లాడుతూ తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధిని ప్రశంసిస్తూ, రాష్ట్రాన్ని ఓ ఔద్యోగిక కేంద్రంగా అభివర్ణించారు. ఈ అభివృద్ధిలో ఎన్టిపిసి రామగుండం కీలక పాత్ర పోషిస్తున్నదని ఆయన వివరించారు. అలాగే రాష్ట్ర ఆవిర్భావానికి ప్రాణత్యాగాలు చేసిన అమరులను స్మరించుకుంటూ, తెలంగాణ సంస్కృతి దేశ సంపదగా నిలుస్తుందని చెప్పారు.కేంద్ర జాతీయ ద్వైపాక్షిత కమిటీ సభ్యులు ఐఎన్టీయూసీ నేత బాబర్ సలీం పాషా రాష్ట్ర హక్కుల కోసం జరిగిన ఉద్యమంలో ఎదుర్కొన్న కష్టాలను, ప్రజల పోరాట స్ఫూర్తిని గుర్తుచేశారు. రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమానికి జనరల్ మేనేజర్లు లోక్ కుమార్ త్రిపాఠి, తెలంగాణ జిఎం ముకుల్ రాయ్, ఆపరేషన్స్ జి యం కే.సీ. సింఘా రాయ్, యూనియన్ ప్రతినిధులు కృష్ణయ్య రాజేశ్వర్ నవనీత్ కుమార్ మహేందర్ రాజ నర్సయ్య ఏజీఎం బిజయ్ కుమార్ సిక్దార్ కార్పోరేటర్ కొలీపాక సుజాత సంఘాల సభ్యులు హాజరయ్యారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ప్రాణత్యాగం చేసిన అమరుల స్మృతిలో రెండు నిమిషాలు మౌనంగా నిలిచారు. ఇది ఐక్యత, త్యాగం, గౌరవం వంటి విలువలను గుర్తుచేసే ఘట్టంగా నిలిచింది.కార్యక్రమం చివరిలో గగనతలంలో గాలిపటాలు విడిచారు.విభిన్న విభాగాల అధికారులతో పాటు యూనియన్, సంఘాల ప్రతినిధులు, స్థానిక సంస్థల సభ్యులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

## ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 2 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఎమ్మెల్యే మక్కాన్సింగ్ జాతీయ జెండా ఎగరవేశారు. తెలంగాణ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ తెలంగాణ రాష్ట్ర స్థాపనకు పాటుపడిన ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలిపారు.అయన ఈ సందర్భంలో మాట్లాడుతూ, “తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలను అందుబాటులోకి తీసుకొస్తోంది. ఇందిరమ్మ ఇళు ,, , రాజీవ్ యువ వికాస్ పథకాల ద్వారా పేదలకు ఆర్థిక సహాయం అందించడంలో ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఒక్కో కుటుంబానికి రూ. 4 లక్షల వరకు నిధులు మంజూరు చేస్తున్నాం,” అని వెల్లడించారు.అయన ఇంకా ప్రజలను అభినందిస్తూ, రాష్ట్ర అభివృద్ధికి అందరూ భాగస్వాములవ్వాలని, ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.వేదికపై స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, పార్టీ కార్యకర్తలు, సాధారణ ప్రజానీకం భారీగా హాజరయ్యారు.

## వైరా మున్సిపాలిటీ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం వేడుకలు..




**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 2/ వైరా (అక్షరంన్యూస్)**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా వైరా మున్సిపాలిటీ కార్యాలయం నందు మున్సిపల్ కమిషనర్ చింతా వేణు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తదనంతరం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో భాగంగా జూన్ 2 నుండి సెప్టెంబర్ 10 వరకు జరుగు వంద రోజుల యాక్షన్ ప్లాన్ సంబంధించి ప్రతిజ్ఞ మరియు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ చింతా వేణు , మెప్మా టిఎంసి బండారుపల్లి వెంకటేశ్వర్లు , ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ బి వెంకట్రావు , కార్యాలయ సిబ్బంది, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు ఎన్టిపిసి మిలీనియం హాల్లో హెల్త్ కార్డుల పంపిణీ

**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 2 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా రెండవ రోజైన మంగళవారం భూగర్భ, ఉపరితల మురుగునీటి కాలువలు శుభ్రం చేసే విధులు నిర్వహిస్తున్న పారిశుధ్య సిబ్బందికి హెల్త్ కార్డులు పంపిణీ చేయనున్నారు. ప్రధానమంత్రి జన ఆరోగ్య యోజన, నేషనల్ యాక్షన్ ఫర్ మెకనైజ్డ్ శానిటేషన్ ఎకో సిస్టమ్ లో భాగంగా అందజేస్తున్న ఈ హెల్త్ కార్డులతో కుటుంబ సభ్యులతో సహా ఐదు లక్షల రూపాయల వరకు గుర్తించబడిన ఆసుపత్రులలో నగదు రహిత వైద్య చికిత్స పొందడానికి అవకాశం ఉంటుంది.ఎలాంటి ప్రీమియ%శీ% చెల్లించనవసరం లేదు. రామగుండం శాసన సభ్యులు ఎం ఎస్ రాజ్ ఠాకూర్, నగర పాలక సంస్థ ప్రత్యేకాధికారి ,జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష చేతులమీదుగా ఎన్ టి పి సి మిలీనియం హాల్ లో మంగళవారం ఉదయం 10 గంటలకు నిర్వహించే కార్యక్రమంలో మొదటి విడతలో 18 మందికి హెల్త్ కార్డులను పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేసినట్లు అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), కమీషనర్ (ఎఫ్ ఎ సి ) అరుణ శ్రీ తెలిపారు.

# 100 రోజుల సమగ్ర ఆరోగ్య శిబిరాలు

### ... జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి



**పెద్దపల్లి ప్రతినిధి జూన్ 2 అక్షరం న్యూస్**

నేటి నుండి 100 రోజుల సమగ్ర ఆరోగ్య శిబిరాలను వివిద ఆరోగ్య కేంద్రాలలో నిర్వహిస్తున్నాము అని జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డాక్టర్ అన్నా ప్రసన్న కుమారి అన్నారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ లోని మిని సమావేశ మందిరంలో మేల్ హెల్త్ అసిస్టెంట్ లకు మరియు జిల్లాలోని ఐ.సి.టి.సి కేంద్రాలలో పనిచేయుచున్న సిబ్బందికి సమావేశం నిర్వహించి ఈ కార్యక్రమము పై దిశా నిర్దేశం చేశారు. ఇందులో మేల్ హెల్త్ అసిస్టెంట్ వారి పరిదిలోని శిబిరాలకు ప్రజలను మొబిలైజ్ చేసి పరీక్షలు చేయించాలని ఆదేశించారు. ఈ సమగ్ర ఆరోగ్య శిబిరాలకు వైద్య పరీక్షలు చేయుటకు వైద్యాధికారి, రక్త పరీక్షలు నిర్వహించుటకు ల్యాబ్ టెక్నిషియన్ మరియు కేసులకు అవసరమైనచో కౌన్సిలింగ్ చేయుటకు కౌన్సిలర్ లు పాల్గొంటారు. ఈ కార్యక్రమములో వివిద ఆరోగ్య పరీక్షలు అనగా డయాబెటిస్, బి.పి., హిమోగ్లోబిన్, ర్యాండమ్ బ్లడ్ శాంపిల్ పరీక్షలు మరియు క్షయ వ్యాది నిర్ధారణకు స్ఫూటమ్ పరీక్షలు కూడా నిర్వహించబడును వీటితో పాటు పురుషులు మరియు స్త్రీలకు సోకే జననేంద్రియాల అంటువ్యాదులు, తెల్లబట్ట అయ్యేవారికి కూడా పరీక్షలు నిర్వహించబడును అని అన్నారు. ఈ పరీక్షలు గతంలో డయాబెటిస్, టి.బి. స్క్రీనింగ్ లో పాల్గొనని వారు మరియు ఈ వ్యాదులకు మందులు వాడే వారు కూడా ఫాలో అప్ కోసం కూడా ఈ సమగ్ర ఆరోగ్య శిబిరాలను వినియోగించుకోవాలని కోరారు. వీరు కాకుండా మిగతా వారు కూడా సమగ్ర ఆరోగ్య శిబిరాలను వినియోగించుకోని వారి ఆరోగ్య స్థితిని తెలుసుకోవాలని అన్నారు.
ఈ శిబిరాలు జూన్ మాసంలో 3 న బస్తీదవాఖాన, చందాపల్లి 4న పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పెద్దపల్లి, 5న బస్తీదవాఖానా, రంగంపల్లి గ్రామం, 6న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, రాగినేడు, 9న గ్రామపంచాయతి, రంగాపూర్ గ్రామం, 10న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, రాఘవాపూర్, 11న పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, రామగుండం, 12న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, రామగుండం, 13న పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, 5 ఇంక్లైన్, 16న పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, అడ్డగుంటపల్లి, 17న పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, లక్ష్మీపూర్, 18న పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, అల్లూర్, 19న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, గర్రెపల్లి, 20న హెల్త్ వెల్ నెస్ సెంటర్, పూసాల, 21న హెల్త్ వెల్ నెస్ సెంటర్, దొంగతుర్తి, 23న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, మేడారం, 24న హెల్త్ వెల్ నెస్ సెంటర్, అప్పన్న పేట, 25న హెల్త్ వెల్ నెస్ సెంటర్, వెన్నంపల్లి, 26న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, కూనారం, 27న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, కొలనూర్, 28న హెల్త్ వెల్ నెస్ సెంటర్, కనగర్తి, 30న హెల్త్ వెల్ నెస్ సెంటర్, ఖిలావనపర్తి ల నందు నిర్వహిస్తాము అని అన్నారు. ఈ శిబిరాలలో అందించే ఆరోగ్య పరీక్షలను ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమములో డా. కె.వి. సుధాకర్ రెడ్డి, ప్రోగ్రామ్ అధికారి (ఎన్.టి.ఇ.పి.), డా. ఆర్. రాజమౌళి, ప్రోగ్రామ్ అధికారి (ఎన్.సి.డి), డా. బి. శ్రీరాములు, ప్రోగ్రామ్ అధికారి (ఎన్.సి.వి.బి.డి.సి), డా. వి. వాణిశ్రీ, ప్రోగ్రామ్ అధికారి (యం.హెచ్.ఎన్), డా. బి. కిరణ్ కుమార్, ప్రోగ్రామ్ అధికారి (సి.హెచ్.ఐ)లు పాల్గొన్నారు. జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి, పెద్దపల్లి.

# తెలంగాణ రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలబడడంలో

### అందరి బాధ్యత ఉంది... అడిషనల్ కలెక్టర్ అరుణశ్రీ












**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 2 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఎందరో త్యాగాల ఫలితంగా ఆవిర్భవించిన తెలంగాణ రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపేందుకు ప్రతి ఒక్కరు తమ వంతు కృషి చేయాలని అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) జె. అరుణ శ్రీ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకొని రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో సోమవారం జాతీయ పతాకాన్ని ఎగురవేసిన అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు నగర అభివృద్ధి , సంక్షేమం ధ్యేయంగా “ఒక మార్పు %-% అభివృద్ధికి మలుపు “ అనే నినాదంతో జూన్ 2 నుండి సెప్టెంబర్ 10, 2025 వరకు 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలు చేయయనున్నట్లు తెలిపారు . ఈ వంద రోజుల కార్యక్రమంలో భాగంగా ప్రదానంగా పారిశుద్ధ్య నిర్వహణ తో పాటు మెరుగైన వసతుల కల్పన పై దృష్టి సారించనున్నన్నట్లు తెలిపారు. వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక విజయవంతంగా చేపట్టేందుకు అందరూ సహకరించాలని కోరారు. ఈ సంధర్భంగా వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక పోస్టర్ ను ఆవిష్కరి%శీ%చి కార్యక్రమాన్ని ప్రారంభించారు . అనంతరం వంద రోజుల ప్రణాళిక విజయానికి , మున్సిపల్ అభివృద్ధికి పాటుపడతానని అందరితో ప్రతిజ్ఞ చేయించారు. ఆ తరువాత పచ్చజెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. నగర పాలక సంస్థ కార్యాలయం నుండి మున్సిపల్ టి జంక్షన్ మీదుగా గోదావరిఖని ప్రదాన చౌరస్తా వరకు స్వశక్తి సంఘాల మహిళలు , ఆర్ పిలు , మున్సిపల్ అధికారులు సిబ్బంది ర్యాలీ గా తరలివెళ్ళి అమరవీరుల స్తూపం కూడలి చుట్టూ మానవ హారం గా ఏర్పడ్డారు. అనంతరం వంద రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా చేపట్టే కార్యక్రమాల్లో భాగస్వాములమవుతామని డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి వారితో గోదావరి ప్రదాన చౌరస్తాలో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సంధర్భంగా తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు తెలంగాణ రాష్ట్ర గీత%శీ% “జయ జయ హే తెలంగాణ “ తో పాటు అమర వీరుల త్యాగాలను స్మరిస్తూ పలు గీతాలు ఆలపించారు. ఈ కార్యక్రమాల్లో నగర పాలక సంస్థ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామన్ , ఎ.సి.పి. శ్రీహరి , ఆర్ ఓ ఆంజనేయులు , డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జమీల్ , ఎ ఇ తేజస్విని , టి పి ఓ నవీన్ , సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్ , సానిటరీ ఇన్స్పెక్టర్లు నాగ భూషణం , కుమార స్వామి , ఆర్ ఐ శంకర్ రావు , సీనియర్ అకౌంటెంట్ లు రాజ్ కుమార్ , రవి తేజ , మెప్మా టి ఎం సి మౌనిక , నాయకులు పాతపెల్లి ఎల్లయ్య ,బాల రాజ్ కుమార్ , ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ మధుకర్ , సి ఓ లు , ఆర్ పి లు , మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎంతో మంది అమరవీరుల త్యాగ ఫలితంగానే తెలంగాణ

**సింగరేణి సంస్థ తెలంగాణలోనే ముఖ్య భూమిక పోషిస్తుందని**

**ఆర్జి-3, ఏ పి ఏ జీఎం కొలిపాక నాగేశ్వరరావు**

**ఆర్.జీ-3, ఏ.పి.ఏ ఏరియాల్లో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**

**రామగిరి (పెద్దపల్లి జిల్లా) జూన్ 02 అక్షరం న్యూస్ :**

ఎంతోమంది అమరవీరుల త్యాగ ఫలితమే తెలంగాణ అని తెలంగాణలో సింగరేణి సంస్థ ముఖ్య భూమిక పోషిస్తుందని ఆర్జి-3, ఏ పి ఏ జీఎం కొలిపాక నాగేశ్వరరావు అన్నారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని సింగరేణి సంస్థ రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్టు ఏరియాల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరైనారు. వేడుకల్లో భాగంగా ఉదయం రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణం లోని తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ అమరవీరులకు పూలతో నివాళులు అర్పించారు. తదుపరి స్థానిక రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణం నుండి జి.యం కార్యాలయం వరకు నిర్వహించిన తెలంగాణ రన్ లో సింగరేణి అధికారులు, కార్మిక సంఘాల నాయకులు, ఉద్యోగులు, సేవా సభ్యులు, అధిక సంఖ్యలో పాల్గొని తెలంగాణ ధూంధాం పాటలతో జానపద గీతాలపై నృత్య ప్రదర్శన చేసి అందరిని ఆకట్టుకున్నారు. జీ.ఎం.కార్యాలయంలో ఆర్జీ- 3, ఎపిఎ జియం కొలిపాక నాగేశ్వరరావు జాతీయ పతాకావిష్కరణ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అంతేకాకుండా సాయంత్రం క్రీడా ప్రాంగణంలో నిర్వహించినటువంటి సభా కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఆర్.జి.-3, ఎపిఎ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు, ఇతర అతిథులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి సభను ప్రారంభించారు. అనంతరం కేక్ కట్ చేసి అందరికీ పంచారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూసింగరేణి సంస్థ తెలంగాణలోనే ముఖ్య భూమిక పోషిస్తుందని, విద్యుత్ అవసరాల నిమిత్తం బొగ్గును వెలికి తీసి సరఫరా చేయడం జరుగుతుందని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన 11 సంవత్సరాలలో సింగరేణి సంస్థ ఎంతో అభివృద్ధి సాధించినదని, రాష్ట్ర విద్యుత్ అవసరాల కోసం సోలార్ విద్యుత్ కేంద్రాలను ఏర్పాటు చేసి సంస్థ ఎంతో ముందుకు వెళ్తుందని ఎంతో మంది అమరవీరుల త్యాగ ఫలితంగానే తెలంగాణ వచ్చినదని అన్నారు. అందరికి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.తదుపరి ఏరియాలో ఉత్తమ ఉద్యోగులుగా ఎంపికైన ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. గత సంవత్సరం కోల్ ఇండియా స్థాయిలో నిర్వహించిన వివిధ ఆటల పోటీలలో గెలుపొంది పథకాలు సాధించిన ఆర్జీ-3, అడ్రియాల ప్రాజెక్టు ఏరియాల ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. తదుపరి ఉత్తమ సేవా సభ్యులకు బహుమతులను అందజేశారు. అనంతరం స్థానిక కళాకారులు తెలంగాణ జానపద గీతాలను ఆలపించారు. అంతేకాకుండా సింగరేణి ఉద్యోగులు, స్థానిక కళాకారులు, వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు, సేవా సభ్యులు తెలంగాణ జానపద గీతాలపై నృత్యాలను ప్రదర్శించి అందరినీ అలరించారు.ఈ కార్యక్రమము లో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం.రామచంద్ర రెడ్డి, కోట రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం ప్రతినిధి జి.శ్రీనివాస్, ఎస్వోటు జిఎంలు యం.రామ్మోహన్, బి.వి.సత్యనారాయణ, సేవా అధ్యక్షురాలు వెంకట లక్ష్మి నాగేశ్వరరావు, ఏరియా ఇంజనీర్ వై.వి. శేఖర బాబు, ఫైనాన్స్ ఏజీఎం పీ.శ్రీనివాసులు, ప్రాజెక్ట్ అధికారులు జె. రాజశేఖర్, ప్రవీణ్ వి ఫాంటింగ్, సివిల్ డిజిఎం రాజేంద్ర కుమార్, పర్సనల్ విభాగాధిపతి బి. సుదర్శనం, లతో పాటు వివిధ గనుల, విభాగాల అధిపతులు, అధికారులు, కార్మిక సంఘాల నాయకులు, ఉద్యోగులు సేవా సభ్యులు పాల్గొన్నారు.








# బిజెపి ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జూన్ 02 అక్షరం న్యూస్:**
రామగిరి మండల బిజెపి ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. రామగిరి మండల అధ్యక్షుడు కొండు లక్ష్మణ్ సోమవారం రామగిరి మండలం సెంటినరీ కాలనీలో జాతీయ పథకాన్ని ఆవిష్కరించి అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా తెలంగాణ వచ్చేటప్పటికి ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను ప్రస్తుతం అప్పుల తెలంగాణగా తీర్చిదిద్దిన ఘనత టిఆర్ఎస్ మరియు కాంగ్రెస్ కే దక్కుతుందన్నారు. కేవలం పదవులకు ఆశపడి పదవి దాహంతో అనేక ఉచిత హామీలతో ప్రజలను మభ్యపెట్టి ఓట్లు కొల్లగొట్టడం సరికాదన్నారు అదేవిధంగా కొనసాగితే తెలంగాణ అంధకారంలోకి వెళుతుందని ఆయన అన్నారు. అధికారంలోకి వచ్చిన రాజకీయ పార్టీలు కేవలం విద్యా, వైద్యం, రైతంగం మీదనే దృష్టి సారించాలని అంతేతప్ప నెరవేర్చలేని హామీలు ఇచ్చి రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టొద్దని భవిష్యత్ తరాలకు మార్గదర్శిని చూపేలా ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు ఈగ శ్రీనివాస్, కొత్త కమలాకర్, యువ నాయకులు కందుల రమేష్ , చిదురాల శివ, నాంసాని మహేష్, మైద%శీ% సందీప్, గసిరెడ్డి నాగరాజు, సాయిరాం, కలికోట రమణాచారి తదితరులు పాల్గొన్నారు.

# తహసిల్దార్ కార్యాలయంలో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జూన్ 02 అక్షరం న్యూస్:**
రామగిరి మండలం తహసిల్దార్ కార్యాలయంలో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రామగిరి తాసిల్దార్ పి సుమన్ జాతీయ పతావిష్కరణ చేసి రాష్ట్ర ప్రజలకు రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమములో నాయబ్ తహశీల్దార్ మానస, సీనియర్ సహాయకులు సంపత్, గిర్ధవార్లు మహేష్ బాబు, రవిశంకర్, మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఓసి1 గనిలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**-తెలంగాణ అమరులకు జోహార్లు**
**-సకలజనుల సమ్మెలోని సింగరేణి ఉద్యోగులకు ధన్యవాదాలు**
**-ఉత్తమ ఉద్యోగికి సన్మానం.**



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) జూన్ 02 అక్షరం న్యూస్:**
ఆర్జీ -3 ఓసి1 ఆపరేషన్స్ సైట్ కార్యాలయంలో సోమవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉద్యోగుల సమక్షంలో తెలంగాణ పోరాటంలో పాల్గొన్న ప్రొఫెసర్ జయశంకర్ ఫోటోకు పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ప్రాజెక్టు అధికారి జే రాజశేఖర్ జాతీయ జెండా ఎగురవేసి వందన సమర్పణ చేశారు. భారీ కేకు కటింగ్ చేసి ఉద్యోగులకు పంచారు. ఈ సందర్భంగా ఆర్జీ3 ఏరియా ఉత్తమ ఉద్యోగిగా ఎన్నికై సెంటినరీ కాలనీ రాణిరుద్రమ స్టేడియంలో జరగబోయే సాయంత్రం వేడుకల్లో ఏరియా జనరల్ మేనేజర్ గారిచే సన్మానం అందుకోబోతున్న ఓసి1 ఈపీ ఆపరేటర్ తాటికొండ శ్రీనివాస్ ను చేనేత కండువాతో ఘనంగా సన్మానించి జ్ఞాపిక అందజేశారు. 60 ఏళ్లు కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో సంతోషంగా అన్ని గనులు, కార్యాలయాలల్లో సంబరాలు చేసుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు. తెలంగాణ పోరాటంలో ప్రాణాలు అర్పించిన అమరులకు జోహార్లు అర్పించారు. సకల జనుల సమ్మెలో సింగరేణి ఉద్యోగుల పాత్రను గుర్తు చేసి ధన్యవాదాలు తెలిపారు. యాజమాన్యం నిర్వహించిన ఈ కార్యక్రమంలో గని మేనేజర్ డి రమేష్, ఐఎన్టియూసి కేంద్ర కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్, గని పిట్ కార్యదర్శి గునిగంటి వెంకటస్వామి, ఏఐటియూసి పిట్ కార్యదర్శి డిటి రావు, అధికారుల సంఘం ప్రతినిధి బైరి రమేష్, రక్షణాధికారి ఏ కోటయ్య, అధికారులు వినాయక్, కిషన్, సంక్షేమ అధికారి సాయి కృష్ణ, ఉద్యోగ సంఘ నాయకులు కొలిపాక సారయ్య, మాడుగుల ప్రభాకర్ రెడ్డి, అల్లం తిరుపతి, పింగిలి సంపత్ రెడ్డి, కట్కూరి శ్రీనివాస్ రెడ్డి, ఐరేని ఉదయ్, కాంటెవాడ బుగ్గాజీ అధికారులు, సూపర్వైజర్లు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# భూ సమస్యలు లేని రాష్ట్రంగా చేయడం కొసమె రెవిన్యూ సదస్సులు - ఆర్డిఒ గంగయ్య

**పెద్దపల్లి ప్రతినిధి జూన్ 2 అక్షరం న్యూస్**



ప్రభుత్వం తెలంగాణాను భూ సమస్యలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దుటకై ప్రతిష్టాత్మకంగా చేసిన భూభారతి చట్టం-2025 , భూభారతి నియమావళి-2025 అమలు పరచుటకై జూన్-3, 2025 వ నుండి రాష్ట్ర వ్యాప్తముగా రెవెన్యూ సదస్సులను నిర్వహించుటకై ఆదేశాలు జారీ చేయడం జరిగినది. అందులో భాగంగా పెద్దపల్లి డివిజన్ లోని అన్నీ మండలాలలోని రెవెన్యూ గ్రామాలలో జూన్-3, 2025 వ నుండి జూన్-20, 2025 వ వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుంది. ఇట్టి సదస్సులలో అధికారుల బృందాలు రెవెన్యూ గ్రామాల వారీగా సందర్శించి రైతుల నుండి భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుంది కావున రైతులందరు భూసమస్యల అర్జీలతో పాటు సంబంధిత పత్రాలు జత చేసి అధికారులకు అందించాలని ఆర్డిఒ కొరారు.

# మొదటి విడత ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో రూమ్ నెంబర్ 224 నందు పి.డి హౌసింగ్ కార్యాలయం ప్రారంభించిన జిల్లా కలెక్టర్

**పెద్దపల్లి , ప్రతినిధి జూన్-02 అక్షరం న్యూస్**
జిల్లాలోని పైలెట్ గ్రామాలలో మొదటి విడత మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో రూమ్ నెంబర్ 224 నందు పి.డి హౌసింగ్ నూతన కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ,లి తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని చేపట్టిందని, ఈ పనులను పరవేక్షించేందుకు తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ కార్యాలయం పెద్దపెల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో మొదటి అంతస్తు రూమ్ నెంబర్ 224 నందు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు.
పెద్దపల్లి జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు కింద గ్రామాలలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని, క్షేత్రస్థాయిలో జరుగుతున్న ఇండ్ల నిర్మాణ పనుల పురోగతి వివరాలను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో అప్ డేట్ చేయాలని అన్నారు. మొదటి విడత పైలెట్ గ్రామాల్లో మంజూరు చేసిన ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతం అయ్యేలా సంబంధిత లబ్ధిదారులను మోటివేట్ చేయాలని అన్నారు. రెండవ విడత క్రింద మంజూరైన ఇందిరమ్మ ఇండ్లు ప్రొసీడింగ్స్ పంపిణీ చేసిన లబ్ధిదారులకు పంచాయతీ కార్యదర్శుల సహకారంతో నిర్మాణ పనులకు మార్కింగ్ చేయాలని, లబ్ధిదారుల ఇంటి నిర్మాణ పురోగతి ఆధారంగా వారికి ప్రభుత్వం నుంచి త్వరగా బిల్లులు అందే విధంగా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, ప్రాజెక్ట్ డైరెక్టర్ హౌసింగ్ రాజేశ్వర్, ఏఈ, హౌసింగ్ సిబ్బంది, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు. జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయం, పెద్దపల్లిచే జారీ చేయనైనది.



# తెలంగాణను దేశంలో అగ్ర స్థానంలో నిలిపేలా తెలంగాణ రైజింగ్-2047 పాలసీ రూపకల్పన

**- రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారద**

**1,21,698 మంది రైతుల ఖాతాలో 88 కోట్ల 86 లక్షల రూపాయల రైతు భరోసా నిధులు జమలి**
**అకాల వర్షాలతో పంట నష్టపోయిన 3556 ఎకరాలకు పదివేల చొప్పున పరిహారం జమలి**
**మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం ద్వారా జిల్లా మహిళలకు 139 కోట్ల 40 లక్షలు ఆదాలి**
**అర్హులందరికీ గృహ జ్యోతి, 500 రూపాయల గ్యాస్ సిలిండర్ పథకాల అమలులి**
**యాసంగి లో 812 కోట్ల విలువైన 3 లక్షల 51 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలులి**
**రాజీవ్ యువ వికాసం కింద అర్హులైన నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి యూనిట్ల మంజూరులి**
**భూ భారతి చట్టంతో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారంలి**
**ఉగాది నుండి పేద ప్రజలకు రేషన్ ద్వారా తన బియ్యం సరఫరాలి**
**పెద్దపెల్లి జిల్లాలో నూతనంగా 4 వేల 467 కుటుంబాలకు రేషన్ కార్డ్ జారిలి**
**ఇందిరా మహిళా శక్తి క్రింద మహిళల ఆర్థిక ఎదుగుదలకు తోడ్పాటులి**
**ఎస్సీ వర్గీకరణ, బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ తో సామాజిక తెలంగాణ సాధనకు కృషిలి**
**జిల్లా ఆసుపత్రిలో ఆధునిక సాంకేతికత క్లిష్టమైన సర్జరీలు విజయవంతంగా నిర్వహణలి**
**రామగుండం నగర కార్పొరేషన్ పరిధిలో 58 కోట్ల పైగా ఖర్చు చేసి అభివృద్ధి పనులు పూర్తిలి**
**రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో పాల్గొన్న రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్**



**పెద్దపల్లి , ప్రతినిధి జూన్ -02 అక్షరం న్యూస్**
తెలంగాణను దేశంలో అగ్ర స్థానంలో నిలిపేలా తెలంగాణ రైజింగ్-2047 పాలసీ రూపకల్పన చేసి ప్రజా ప్రభుత్వం అమలు చేస్తుందని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారద అన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో పరేడ్ గ్రౌండ్స్ లో నిర్వహించిన రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారద ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సోమవారం ఉదయం ముఖ్య అతిథి పోలీసు గౌరవ వందనం స్వీకరించి , అమరవీరుల స్థూపానికి నివాళు లర్పించి, జాతీయ పతాకావిష్కరణ చేసారు. అనంతరం ముఖ్య అతిథి తన సందేశాన్ని తెలియజేసారు. ఆడబిడ్డలు ఆనందంగా ఉన్న ఇంట మహాలక్ష్మి తాండవిస్తుంది. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు, ట్రాన్స్ జెండర్లకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం పథకాన్ని ప్రవేశపెట్టిందని, దీని ద్వారా మన జిల్లాలో ఇప్పటి వరకు మహిళలకు 139 కోట్ల 40 లక్షల రూపాయలను ఆదా అయ్యాయని పేర్కొన్నారు. నాటి నాటికి పెరుగుతున్న గ్యాస్ సిలిండర్ ధరల భారం మహిళలపై పడకుండా గ్యాస్ సిలిండర్ ను సబ్సిడీ పై 500 రూపాయలకే ప్రజా ప్రభుత్వం సరఫరా చేస్తుంది, మన పెద్దపల్లి జిల్లాలో ఇప్పటి వరకు లక్షా 17 వేల 856 కుటుంబాలకు గ్యాస్ సిలిండర్లను సబ్సిడి పై సరఫరా చేసి సంబంధిత లబ్దిదారుల బ్యాంక్ ఖాతాలలో 14 కోట్ల 3 లక్షల రూపాయలు సబ్సిడీ సొమ్ము జమ చేశామని మహిళా కమిషన్ చైర్ పర్సన్ పేర్కొన్నారు. గృహ జ్యోతి పథకం క్రింద 200 యూనిట్ల లోబడి విద్యుత్ వినియోగిస్తున్న ప్రజలకు ప్రభుత్వం ఉచితంగా విద్యుత్ అందిస్తుంది మన జిల్లాలో విద్యుత్ పంపిణీ సంస్థలకు 74 కోట్ల 23 లక్షల రూపాయలను గృహ జ్యోతి క్రింద చెల్లించి 1,31,187 కుటుంబాలకు ఉచితంగా విద్యుత్ సరఫరా చేయడం జరిగిందని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద మన జిల్లాలో మహిళా సంఘాల చే 27 స్టిచ్చింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసి పాఠశాల విద్యార్థుల ఏకరూప దుస్తులను కుట్టిస్తున్నామని , 4 క్యాంటీన్, మొబైల్ ఫిష్ రిటైల్ ఔట్ లెట్ లు ఏర్పాటు చేశామని, రెండు సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ల స్థాపన వంటి వివిధ కార్యక్రమాల అమలుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. రైతు సంక్షేమానికి మొదటి ప్రాధాన్యత కల్పించిందని, ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీ పూర్తి చేశామని తెలిపారు. యాసంగి సీజన్ నుంచి పెట్టుబడి సహాయాన్ని 12 వేల రూపాయలకు పెంచి పెద్దపల్లి జిల్లాలో 1,21,698 మంది రైతుల ఖాతాలో 88 కోట్ల 86 లక్షల రూపాయల రైతు భరోసా నిధులు జమ చేసామని మహిళా కమీషన్ చైర్ పర్సన్ అన్నారు. మార్చ్ ఏప్రిల్ నెలలో కురిసిన అకాల వర్షాలకు పంట నష్టపోయిన 3556 ఎకరాలకు పదివేల చొప్పున పరిహారం జమ చేయడం జరిగిందని అన్నారు. యాసంగి సీజన్ లో 50 వేల 108 మంది రైతుల వద్ద నుండి రూ. 812 కోట్ల విలువ గల 3 లక్షల 51 వేల 616 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేసి 48 గంటలలోగా చెల్లింపులు చేసామని తెలిపారు. సన్న రకం ధాన్యానికి 500 రూపాయల బోనస్ ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. జిల్లాలో ఆయిల్ పామ్ పంటను 2923 ఎకరాలలో సాగు చేస్తున్న 1104 మంది రైతులకు కోటి 85 లక్షల సబ్సిడీ అందించామని అన్నారు. రామగుండం నగర కార్పొరేషన్ పరిధిలో గత సంవత్సరం 58 కోట్ల 43 లక్షలు, పెద్దపల్లి పట్టణంలో 10 కోట్ల విలువ గల అభివృద్ధి పనులను పూర్తి చేశామని అన్నారు. చందంపల్లి రాంపల్లి వద్ద నిర్మించిన డబ్బులు బెడ్ రూమ్ ఇండ్లకు మౌలిక సదుపాయాల కల్పన పనులు పూర్తి చేసి లబ్ధిదారులకు పంపిణీ చేసేందుకు సిద్ధం చేశామని అన్నారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ కవరేజిని 5 లక్షల నుంచి 10 లక్షలకు పెంచి 163 కొత్త వ్యాధులను ఆరోగ్య శ్రీ పరిధిలోకి తెచ్చామని , జిల్లాలో 24 వేల 285 మంది రోగులకు 57 కోట్ల 84 లక్షల రూపాయల విలువ గల క్షత్రియ చికిత్సలను ఆరోగ్యశ్రీ పథకం కింద ఉచితంగా నిర్వహించాం. పెద్దపెల్లి జిల్లా ఆసుపత్రిలో ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ క్లిష్టమైన సర్జరీ లను విజయవంతంగా నిర్వహిస్తున్నాం. నూతనంగా డిస్ట్రిక్ట్ కేంద్రం ఏర్పాటు చేసి 31 మంది పసిపిల్లలకు గుండె శాస్త్ర చికిత్సలను ఉచితంగా పూర్తి చేశామని, నూతనంగా సైకాలజిస్ట్ డెంటల్ ఆడియో లాజిస్టిక్ కంటి చత్రపతి సంబంధించిన విభాగాలను ప్రారంభించి మెరుగైన సేవలు అందిస్తున్నామని, 2డి ఎకో సేవలు ప్రారంభించామని, 20 పడక లతో నవజాత శిశువుల కోసం ప్రత్యేక వార్డు ఏర్పాటు చేసినట్లు మహిళా కమిషన్ చైర్ పర్సన్ తెలిపారు. భావితరాల మెరుగైన భవిష్యత్తుకు మంచి విద్యే పునాది. మన జిల్లాలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా 15 కోట్ల 81 లక్షలుఖర్చు చేసి ప్రభుత్వ పాఠశాలలో అభివృద్ధి పనులు పూర్తి చేశామని తెలిపారు. రాబోయే విద్యా సంవత్సరంలో ఏఐ టూల్స్ , ఐ.ఎఫ్.పి ప్యానల్స్ ద్వారా విద్యార్థులకు బోధించుటకు జిల్లాలోని 2724 మంది



ఉపాధ్యాయులకు శిక్షణ అందించామని, వేసవి కాలంలో ప్రభుత్వ పాఠశాలల్లో సమ్మర్ క్యాంపులు నిర్వహించి 3500 పైగా విద్యార్థుల విద్యా ప్రమాణాలు పెరిగేందుకు కృషి చేశామని తెలిపారు. అంతర్జాతీయ స్థాయిలో సౌకర్యాలను కల్పిస్తూ ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో 20 నుంచి 25 ఎకరాల విస్తీర్ణంలో ఎస్సీ, ఎస్టీ , బీసీ, మైనార్టీ విద్యార్థుల కోసం సమీకృత రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలలను నిర్మిస్తున్నామని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ, బీసి లకు 42 శాతం రిజర్వేషన్ తో సామాజిక తెలంగాణ సాధనకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఉపకార వేతనాలు, ఫీజు రీయింబర్స్ మెంట్ క్రింద ప్రస్తుతం సంవత్సరం జిల్లాలోని 3,549 మంది ఎస్సీ విద్యార్థులకు 3 కోట్ల 6 లక్షల రూపాయలు, 310 మంది ఎస్టీ విద్యార్థులకు 85 లక్షలు, 21,882 మంది బీసీ, ఈబీసీ విద్యార్థులకు 31 కోట్ల 98 లక్షలకు పైగా నిధులను విడుదల చేశామని అన్నారు. నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి యూనిట్లు పంపిణీ చేసేందుకు రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రవేశ పెట్టామని అన్నారు. గత ఏడాది 611 మందికి ఉపాధి కల్పిస్తూ జిల్లాలో 41 కోట్ల పెట్టుబడితో 53 వ్యాపార యూనిట్ లకు అనుమతులు మంజూరు చేసామని, ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం క్రింద 3 కోట్ల రూపాయల సబ్సిడీతో 51 యూనిట్ లను మంజూరు చేశామని, టీ - ప్రైడ్, టీ - ఐడియా క్రింద 84 సేవా రంగ, తయారీ రంగ పరిశ్రమలకు 7 కోట్ల 68 లక్షల సబ్సిడీ రిలీజ్ చేసిందని అన్నారు. అనంతరం ముఖ్య అతిథి జిల్లాలో రైతులకు దయచేసి నా వరి వంగడాలను ( విత్తనాలను) పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు, రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, మహిళ కమిషన్ రాష్ట్ర సభ్యురాలు కటారి రేవతి రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఏ. అన్నయ్య గౌడ్, పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఈర్ల స్వరూప, అదనపు కలెక్టర్లు జె .అరుణశ్రీ, డి.వేణు, డి.సి.పి. కరుణాకర్, ఆర్.డి.ఓ. బి.గంగయ్య, కలెక్టరేట్ ఏ. ఓ. శ్రీనివాస్, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# రామగుండం పోలీస్ కమిషనరేట్ లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

## జెండా ఎగురవేసిన పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా , ఐపీఎస్.,





**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 2 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం రామగుండం పోలీస్ కమిషనరేట్ లో ఘనంగా ఉత్సవాలు నిర్వహించారు. రామగుండం పోలీస్ కమిషనర్ పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా, రామగుండం పోలీస్ కమిషనరేట్ ఆవరణలో జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి మంచిర్యాల జోన్ ల ప్రజలకు మరియు కార్యాలయ అధికారులకు, సిబ్బందికి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపినారు.

ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత భారతదేశంలో ఉన్న మిగతా రాష్ట్రాల కంటే తక్కువ సమయంలో అభివృద్ధి పథంలో నడుస్తోంది. సమాజంలో శాంతియుత వాతావరణం ఉన్నప్పుడే సమాజ అభివృద్ధి వేగవంతం అవుతుందన్నారు. ప్రస్తుతం అన్ని రంగాల్లో తెలంగాణ అభివృద్ధి చెందుతుందని తెలంగాణ అభివృద్ధిలో పోలీస్ శాఖ అన్ని స్థాయిలలో భాగస్వామ్యం అవుతూ శాంతిభద్రతల పరిరక్షణలో దేశంలోనే అగ్రస్థానంలో నిలిచిందని, తెలంగాణ ఏర్పడిన తర్వాత ప్రతి ఒక్క విషయంలో తెలంగాణ ముందంజలో ఉంది. ఇదే విధంగా భవిష్యత్తులో కష్టపడి పని చేసి ప్రజల సంక్షేమం పై దృష్టి పెట్టి పోలీస్ శాఖ తరపున సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ప్రజలకు మరింత అందుబాటులో ఉంటూ సేవలు అందించడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుంది. మహిళ భద్రత అనేది తెలంగాణ రాష్ట్రంలో మొదటి ప్రాధాన్యతలో ఉంది దానిలో భాగంగా షీ టీమ్స్ ఏర్పాటు చేయడం జరిగింది. పోలీసులు నిరంతరం శాంతిభద్రతలు కాపాడటంలో ఎంతో శ్రమించి ప్రజల రక్షణ కోసం శ్రమించి, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తూ ఎలాంటి లా అండ్ ఆర్డర్ సమస్యలు లేకుండా తెలంగాణ పోలీసులు దేశంలోనే అత్యున్నత ఆధునిక సాంకేతికతను ఉపయోగిస్తున్న పోలీస్ వ్యవస్థగా పేరు పొందినది అని తెలిపారు. మనం అమలు చేస్తున్న పద్ధతులను దేశంలోని ఇతర రాష్ట్రాల పోలీసులు వచ్చి పరిశీలించి వివరాలు తెలుసుకొని వెళ్లడం జరుగుతుంది. భరోసా సెంటర్ లు ఏర్పాటు చేసి బాధితులకి భరోసా, అండగా పోలీసులు ఉన్నారని నమ్మకం కల్పించడం, కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుంది. తెలంగాణ ఏర్పడిన నుండి తెలంగాణ ప్రాంతంలో అసాంఘిక మావోయిస్టు మరియు టెర్రరిస్టు కదలికలు చర్యలు లేకుండా ప్రశాంత వాతావరణంలో ప్రజల జీవన సాగించడం జరుగుతుంది. అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో ఇన్ఫోర్స్మెంట్ వర్క్ నిర్వహించడం జరుగుతుంది. ప్రజలలో పోలీస్ పై ఒక మంచి భావన ఏర్పడింది. గంజాయి నిర్మూలనలో భాగంగా డ్రగ్ కంట్రోల్ టీమ్ లనీ ఏర్పాటు చేసి అక్రమ రవాణా, సరఫరా, సేవించడం పై పటిష్టమైన ఇన్ఫర్మేషన్ వ్యవస్థను ఏర్పాటు చేసుకొని పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేసి వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది . గంజాయి రహిత ప్రాంతంగా మార్చాలని ఉద్దేశంతో ప్రజలకు అవగాహన కల్పిస్తూ కౌన్సెలింగ్లు నిర్వహిస్తున్నాం. భవిష్యత్తులో పోలీస్ వారికి ప్రజలందరూ సహాయ సహకారాలు అందించాలని భవిష్యత్తు రాష్ట్ర అభివృద్ధిలో పోలీస్ శాఖ ప్రత్యేకమైన స్థానం ఉండాలని సీపీ గారు ఆకాంక్షించారు.

లి2024 సంవత్సరంలో గ్రూప్-1 మరియు గ్రూప్-%×××% సర్వీసుల పరీక్షల నిర్వహణలో సమర్థవంతంగా నిర్వహించడానికి నిర్దేశించిన పరిపాలనా ప్రక్రియల అమలులో పోలీస్ నోడల్ అధికారిగా టీజీపీఎస్సీ పరీక్షలకు పోలీస్ వైపు నుండి మొత్తం ఇన్ఛార్జ్గా అధికారులకు మార్గనిర్దేశం చేసిన పనితీరు ,విధులను గుర్తించి పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్మన్ ఇచ్చిన ప్రశంస పత్రం ను అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి రాజు, ఏ ఆర్ ఏ సి పి ప్రతాప్ లకు , లకు సిపి గారి చేతుల మీదుగా ప్రశంస పత్రాలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ సి రాజు స్పెషల్ బ్రాంచ్ ఏసిపి మల్లారెడ్డి, గోదావరిఖని రమేష్, ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాస్ ప్రతాప్, సురేందర్, ఏవో శ్రీనివాస్, సిఐలు ఇన్స్పెక్టర్లు ఆర్ఐ లు, సూపరింటెండెంట్ లు ఆర్ఎస్ ఎస్ఐ లు,ఎస్సైలు సిపిఓ సిబ్బంది స్పెషల్ పార్టీ సిబ్బంది ఏఆర్ సిబ్బంది పాల్గొన్నారు.



# ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు..

### ప్రొఫెసర్ జయశంకర్ సార్ ను తెలంగాణ జాతిపితగా ప్రకటించాలి.. బీపీ నాయక్

### ఆపరేషన్ కగర్ సరైన చర్య కాదు, ప్రభుత్వాలు శాంతి చర్చలు జరపాలి.. తెల్లాకుల శ్రీనివాస్





**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూన్ 2/వైరా (అక్షరంన్యూస్)**

బోనకల్: మండల కేంద్రంలోని స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ పెద్దలతో కలిసి బీపీ నాయక్ పాల్గొన్నారు. పంచాయతీ కార్యదర్శి కోలా రాజేశ్వరి జాతీయ పతాకావిష్కరణ చేశారు. మాజీ గ్రామ సర్పంచ్ సైదా నాయక్, గ్రామ పెద్దలు, రాజకీయ నాయకులతో కలిసి తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా బీపీ నాయక్ మాట్లాడుతూతెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈ శుభ సందర్భంలో మన రాష్ట్రం యొక్క సంస్కృతి, చరిత్ర, ప్రజల ఐక్యతను గుండెల్లో నింపుకుందాం. తెలంగాణ అభివృద్ధి, సౌభాగ్యాలతో సరికొత్త శిఖరాలను అధిరోహించాలని ఆశిద్దాం అని అన్నారు. తెలంగాణ ఉద్యమ నేపథ్యం, జెంటిల్మెన్ అగ్రిమెంట్, ఇడ్లీ సాంబార్ గోబ్యాక్ ఉద్యమం, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం వంటి పలు కీలక ఘట్టాలను తెలియజేశారు. మలి దశ లో సకలజనుల సమ్మె, వంట వార్పు, రైలు రోకో లాంటి సబ్బండ వర్గాల కృషిని, ముఖ్యంగా ఉస్మానియా విద్యార్థుల పోరాటాలను కొనియాడారు. తెలంగాణ ఉద్యమానికి సహకరించిన మర్రి చెన్నారెడ్డి, కొండా లక్ష్మణ్ బాపూజీ, ప్రొఫెసర్ జయశంకర్ సార్, ప్రొఫెసర్ కోదండరాం, కెసిఆర్ లాంటి ఉద్యమకారుల కృషిని గుర్తు చేశారు.ఎంతోమంది అసువులు బాసిన విద్యార్థులను విద్యార్థి నాయకులను స్మరించుకున్నారు, ఈ సందర్భంగా వారికి ఘన నివాళులు అర్పించారు. చట్టబద్ధంగా నాలుగు కోట్ల మంది ప్రజల యొక్క కలలను నిజం చేసిన లితల్లి సోనియమ్మనిలి ప్రత్యేకంగా కొనియాడారు. అనితర కష్టసాధ్యమైన విద్యార్థి యొక్క బలిదానాలను, తెలంగాణ ప్రజల యొక్క ఆకాంక్షలను గుర్తించి ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు కచ్చితంగా కావాల్సిందేనని యూపీఏ ప్రభుత్వ నేతృత్వంలో రాష్ట్రం సిద్ధించినందుకు యావత్ తెలంగాణ లోకం మొత్తం సోనియాగాంధీకి రుణపడి ఉంటామని తెలియజేశారు. మండల సిపిఎం నాయకులు తెల్లాకుల శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు మోర్ల వంశీ లు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటానికి మద్దతు ఇచ్చిన కమ్యూనిస్టు సోదరులను రాష్ట్ర ఉద్యమకారులుగానే గుర్తించాలని ఆపరేషన్ కగార్లి పేరుతో హింసను ప్రేరేపించడం సరైన నాయకత్వం కాదని విమర్శించారు. డాక్టర్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నక్సల్స్ తో చర్చలు జరిపి విజయం సాధించారని, చర్చలతోనే సమస్యలకు పరిష్కారం దొరుకుతుంది తప్ప హింస మార్గం కాదని తెలియజేశారు. నూతనంగా ఏర్పడిన గ్రామ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు బానోతు జ్వాలా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల బాధలు తెలుసుకుని రూపాయి రూపాయి కూడపెట్టి ప్రజల కష్టాలు తీరుస్తుందని, ప్రతిపక్షాల విమర్శలకు లొంగిపోకుండా ప్రభుత్వానికి మద్దతుగా ఉండాలని గ్రామ అభివృద్ధిలో భాగమవ్వాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు బండి వెంకటేశ్వర్లు, మరీదు శ్రీను, సిపిఎం పార్టీ గ్రామ అధ్యక్షులు ఉప్పర శ్రీను, బిజెపి నాయకులు గుగులోత్ నాగేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుగులోతు వేణు గోపాల్, మల్లెల ఉపేందర్, గంగుల గోపి,గుగులోత్ చందు,గంగుల శ్రీను, అరుణ్, ఆత్మకూరీ నాగేశ్వరరావు పంచాయతీ సిబ్బంది తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి క్యాంప్ కార్యాలయంలో ఘనంగా రాష్ట్ర అవతరణ వేడుకలు..

### జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ..

### హాజరైన మాజీ ఎమ్మెల్సీ బాలసాని, మేయర్ పునుకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్

### అధిక సంఖ్యలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూన్ 2 (అక్షరంన్యూస్)**

ఖమ్మం: తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని నగరంలోని గట్టయ్య సెంటర్ లో గల ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి క్యాంపు కార్యాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పునుకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహరా మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలర్పించిన వారి త్యాగం మరువలేనిదన్నారు. తెలంగాణ ఏర్పడి 12వ సంవత్సరంలోకి వచ్చామని, అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందని తెలిపారు.

దేశంలో ఆదర్శంగా నిలిచేలా.. ముందుకు సాగుతున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ మానుకొండ రాధా కిషోర్, టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ సభ్యులు, కార్పొరేటర్లు, పార్టీ వివిధ విభాగాల అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆర్.జి 1 ఏరియాలో ఘనంగా "తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు"





**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 2 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని రామగుండం ఏరియా-1 ఆద్వర్యంలో ఉదయం జియం ఆఫీసు నందు ముఖ్య అతిథి ఆర్జీ-1 జిఎం లలిత్ కుమార్ మరియు సేవా అధ్యక్షురాలు శ్రీమతి అనిత లలిత్ కుమార్ జెండా ఎగుర వేసి తెలంగాణ వేడుకల నుప్రారంభించారు. అనంతరం ముఖ్య అతిథులు, యూనియన్ నాయకులు, అధికారులు, ఉద్యోగులు తెలంగాణ తల్లి చిత్రపటమునకు, ప్రొఫెసర్ స్వర్గీయ శ్రీ జయ శంకర్ సార్ మరియు అమర వీరుల చిత్ర పటాలకు, అమరవీరుల స్తూపానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించటం జరిగింది. అనంతరం జాతీయ జెండా ఆవిష్కరించి తెలంగాణ గీతాలపనతో వేడుకలను ప్రారంభించడము జరిగింది. అనంతరం వందలాది కళాకారులు ఆధికారులు, ఉద్యోగులతో జిఎం కార్యాలయం వద్ద పచ్చా జెండా ఊపి "తెలంగాణ రన్" ప్రారంభించడం జరిగినది. ఇట్టి "తెలంగాణ రన్" జిఎం కార్యాలయం నుండి చౌరస్తా, చౌరస్తా నుండి జియం ఆఫీసు వరకు ఘనంగా నిర్వహించటం జరిగింది. జిఎం కార్యాలయం వద్ద గల తెలంగాణ తల్లి విగ్రహానికి జియం మరియు అధికారులు, యూనియన్ నాయకులు, ఉద్యోగులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ట్టి "తెలంగాణ రన్" జియం ఆఫీసు నుండి చౌరస్తా వరకు సాగగా ఇందులో వివిధ సాంస్కృతిక కళాకారులు ఒగ్గు డోలు విన్యాసాలు, నృత్య కళకారులు, భవాని పోతురాజుల వేషాలు, మహిళల డప్పు చప్పుళ్ళు, బోనాలు, కోలాటం, బతుకమ్మలు, డిజే సౌండ్ సిస్టంతో నృత్యాలు చేస్తూ వివిధ ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి సమ్మర్ కోచింగ్ విద్యార్థులు, అధికారులు, యూనియన్ నాయకులు, సింగరేణి సేవా సమితి సభ్యులచే వివిధ సాంప్రదాయ ప్రదాన వేడుకలు ఆకట్టుకొన్నాయి.





అనంతరం చౌరస్తాలో మానవ హారంగా నిలబడి కళకారుల నృత్యా విన్యాసాలతో హోరెత్తించారు. అనంతరం జియం ఆఫీసు వద్ద గల తెలంగాణ తల్లి విగ్రహానికి జియం మరియు అధికారులు యూనియన్ నాయకులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జియం లలిత్ కుమార్ మాట్లాడుతూ సుదీర్ఘ కాలం పోరాట ఫలితం ద్వారా సాధించిన తెలంగాణ రాష్ట్రం అని ఇది అమరవీరుల త్యాగ ఫలితమని బంగారు తెలంగాణ సాధనలో మన వంతు కర్తవ్యంగా నిర్దేశించిన లక్ష్యాల ఉత్పత్తి సాధించి బంగారు తెలంగాణకు బాటలు వేద్దాం అని తెలిపారు. ఈ తెలంగాణను మన వంతు అగ్రభాగాన నిలుపుటకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. ఇట్టి వేడుకలలో అధిక సంఖ్యలో ఉద్యోగులు, సూపర్ వైజర్లు, యూనియన్ ప్రతినిధులు, అధికారులు, వారి కుటుంబ సభ్యులు మరియు పట్టణ ప్రాంత పురజనుల ందరూ పాల్గొని విజయ వంతం చేయటం జరిగింది. సాయంత్రం జవహార్ లాల్ నెహ్రూ స్టేడియం పలు సాంస్కృతిక కార్యాక్రమాలు, జబర్దస్త్ కళాకారులచే ఘనంగా కార్యక్ర మం వివిధ రకాల రుచికరమైన వంటకాల స్టాళ్ళను ఏర్పాటు చేయటం జరిగిందని జీఎం తెలిపారు. ఈ కార్యక్రమములో జియం క్వాలిటీ బైద్య, ఏఐటియుసి సెంట్రల్ సెక్రటరి కే.స్వామి, డిప్యూటీ సెక్రటరీ మడ్డి ఎల్లయ్య, డిజియం పర్సనల్ కిరణ్ బాబు, అధికారులు దాసరి వెంకటేశ్వర్లు, ఆంజనేయులు,సాయి ప్రసాద్, ఆంజనేయ ప్రసాద్, కర్ణ, జితేందర్ సింగ్, వరప్రసాద్, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి,సీనియర్ పిఓ శ్రావణ్ కుమార్, హనుమంతరావు, వీరారెడ్డి గనుల ఫిట్ సేక్రటరిలు, సంక్షేమ అధికారులు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ వేడుకలు..
# జాతీయ జెండాను ఆవిష్కరించిన నెల్లూరి కోటేశ్వరరావు





**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూన్ 2 (అక్షరంన్యూస్)**

భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. పార్టీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు జాతీయ జెండాను ఆవిష్కరించి, జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ ముందు నుండి బిజెపి చిన్న రాష్ట్రాలకే మొగ్గు చూపుతుందని, అందులో భాగంగానే పార్లమెంటులో తెలంగాణ రాష్ట్ర ప్రజల వాణిని వినిపించి రాష్ట్ర ఆవిర్భావానికి పునాది వేసిందని గుర్తు చేశారు. రాష్ట్ర ఆవిర్భావానికి ఆజ్యం పోసింది బిజెపినేనని, కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు ప్రజలను మభ్యపెడుతూ రాష్ట్రాన్ని దోచుకుంటున్నాయని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 12ఏళ్లు పూర్తయినప్పటికీ ప్రజలకు అందాల్సిన ఫలాలను దక్కకుండా చేస్తూ గత బీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్‌లు తీవ్రంగా మోసగిస్తున్నాయని విమర్శించారు. కేంద్రం నుండి వచ్చే అభివృద్ధి ఫలాలకు స్థానిక ప్రభుత్వాలు తమ ముద్ర వేసుకుంటూ పబ్బం గడుపుతున్నాయని, అంతకు మించి చేసే అభివృద్ధి ఏమీలేదని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసే దిశగా కాంగ్రెస్ పాలకులు ముందుకు సాగాలని, లేనిపక్షంలో బిజెపి రాష్ట్ర రథసారధి కిషన్‌రెడ్డి నేతృత్వంలో ఉద్యమాలకు కూడా వెనుకాడబోమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు గెంట్యాల విద్యాసాగర్, సన్నే ఉదయ్ ప్రతాప్, గోంగూర వెంకటేశ్వరరావు, మందడపు సుబ్బారావు, జ్వాలా నర్సింహారావు, అల్లిక అంజయ్య యాదవ్, రుద్ర ప్రదీప్, శ్యాంరాథోడ్, మందడపు సరస్వతి తదితరులు పాల్గొన్నారు.సుధాకర్‌రెడ్డి శుభాకాంక్షలు.. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఖమ్మం జిల్లా ప్రజలకు బిజెపి జాతీయ నాయకులు, కర్నాటక, తమిళనాడు కో%-%ఇన్‌చార్జ్ పొంగులేటి సుధాకర్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ జిల్లా కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ సందర్భంగా పార్టీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావుకు ఫోన్ చేసి కార్యక్రమంలో పాల్గొన్న పార్టీ శ్రేణులకు తన అమూల్య సందేశాన్ని వినిపించారు.

## స్థానిక ఉద్యమాలే పుల్లారావుకు నివాళి.. వై విక్రమ్..





**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 2 (అక్షరంన్యూస్)**

ఖమ్మం నగరంలోని స్థానిక సమస్యలపై పోరాటాలు చేసి వాటిని పరిష్కారం చేయడమే పార్టీ నాయకుడు చిలకమర్రి పుల్లారావుకు అందించే ఘనమైన నివాళి అని సిపిఎం పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ పేర్కొన్నారు . సోమవారం రిక్కాబజార్ సెంటర్ లో జరిగిన పార్టీ వన్ టౌన్ నాయకుడు సిహెచ్ పుల్లారావు సంస్మరణ సభలో వై విక్రమ్ మాట్లాడారు. మరణం తర్వాత కూడా ప్రజల మనస్సుల్లో వుండే వ్యక్తులు కొద్దిమంది మాత్రమే వుంటారని అటువంటి వారిలో పుల్లారావు ఒకరు అని తెలిపారు. చిన్నప్పుడే నుంచి వామపక్ష భావాలకు ఆకర్షణతో ప్రజా ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొన్నారు అని తెలిపారు. డివైఎఫ్ ఐ సంఘంలో వుండి గుట్కా తదితర చెడు వ్యసనాలకు వ్యతిరేకంగా అనేక పోరాటాలు చేశారని తెలిపారు.

ఇప్పుడు వున్న వెంకటగిరి బ్రిడ్జి కోసం ఆనాడు సంవత్సరాల తరబడి పోరాటాలు జరిగాయి అని ఆ ఉద్యమంలో పుల్లారావు పాత్ర మరువలేనిది అని తెలిపారు. రోజూ వారీ ప్రజా సమస్యలపై నిరంతరం ఆందోళనలు చేసాడని, ప్రజల కష్టసుఖాల్లో తనవంతు సహాయం చేశాడని తెలిపారు. స్థానిక సమస్యలపై పుల్లారావు పోరటా స్ఫూర్తిని తీసుకుని రాబోయే కాలంలో ఖమ్మం అసెంబ్లీ పరిధిలో వున్న ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహించడమే ఆయనకు ఇచ్చే ఘనమైన నివాళి అని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా పలు కుటుంబాలు పార్టీలో జాయిన్ అయ్యారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు యర్రా శ్రీనువాసురావు, జిల్లా కమిటీ సభ్యులు ఎం ఏ జబ్బార్, దొంగల తిరుపతిరావు, ఎస్ నవీన్ రెడ్డి, వన్ టౌన్ కార్యదర్శి %బాఖ% నాగులు మీరా, నాయకులు వజేనేపల్లి శ్రీనువాసురావు, వంజాకుల లక్ష్మీనారాయణ, నాగిశెట్టి.యాదగిరి, ఎస్ కె బేగం, అజితా , సత్తార్, పర్వీదా, పుట్టా రవి , దాసరి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## మేము ఉద్యమకారులం.. కేసీఆర్ బాధితులం..

### కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి.. కేసీఆర్ పతనానికి మేమే కారణం..
### మీ బాధితులం కావాలనుకోవడం లేదు.. అమరవీరుల స్థూపం వద్ద ఉద్యమకారులకు ఘన నివాళి.. తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం చేయాలని బత్తుల సోమయ్య ఆధ్వర్యంలో ఉపముఖ్యమంత్రి భట్టికి వినతి..



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 2 (అక్షరంన్యూస్)**

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తుల సోమయ్య ఆధ్వర్యంలో ఖమ్మంలోని అమరవీరుల స్థూపం దగ్గర ఘన నివాళులర్పించారు. అనంతరం సోమయ్య మాట్లాడుతూ...వేల మంది విద్యార్థుల ప్రాణ త్యాగమే నేటి తెలంగాణ రాష్ట్రం, కానీ

గత 12 ఏళ్లుగా ఉద్యమ కారుల కుటుంబాలకు చేసింది ఏమి లేదు.., కేవల పది కేజీల పూలు జల్లి నివాళులర్పించి, చేతులు దులుపుకుంటున్నారు. ఒక్కప్పుడు నిధులు, నీళ్లు, నియామకాల కోసం.., మాత్రమే కాదు.. పరాయి పాలన నుంచి విముక్తి కోసం పోరాటం చేశామని అన్నారు. కానీ నేడు స్వ రాష్ట్రంలో సొంత పాలకులపై హక్కులు సాధించుకునేందుకు అడుక్కునే పరిస్థితి దాపురించిందనీ ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లలను పోగొట్టుకున్న తల్లుల ఘోష గత ప్రభుత్వానికి వినిపించలేదు.., వాళ్ళ ఉషారు తగిలి ఆ ప్రభుత్వం నామరూపాలు లేకుండా పోయిందని అన్నారు. తెలంగాణ ఇచ్చారని.., ఉద్యమకారుల ఆవేదన అర్థం చేసుకుంటారని.., ప్రతి ఊరు తిరిగి కాంగ్రెస్ పార్టీని గెలిపించుకున్నామని అన్నారు. ఎన్నికల ముందు మేనిఫెస్టోలో ఉద్యమకారులకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడంలో మీనమేషాలు లెక్కపెడుతున్నారు.

తెలంగాణలో దోచుక్కున డబ్బు విదేశాల్లో ఎక్కడ దాచుకుంటున్నారో ప్రజలు గమనిస్తూనే ఉన్నారని, గత పాలకులు అలా చేస్తే.., ప్రస్తుత పాలకులు అందాల పోటీల పేరుతో వేల కోట్ల రూపాయలు ఎవరి పాలు చేస్తున్నారో సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. గత పదేళ్లు వెలమ దొరలు పాలించి దోచుకున్నారు.., నేడు రెడ్డి దొరలు అదే బాటలో ప్రయాణం చేస్తున్నారని ఆరోపించారు. ఖమ్మం జిల్లాకు త్రి మూర్తుల్లాంటి ముగ్గురు మంత్రులు ఉన్నారని ఆశపడ్డాం..,, కానీ మా ఆశలు అడియాశలు చేస్తున్నారని సోమయ్య అన్నారు. అధికారంలోకి వచ్చి 18 నెలలు గడుస్తున్నా.., ఎన్నడూ కూడా ఉద్యమ కారుల గురించి ఆలోచన చేసిన పాపాన పోలేదని, వాళ్ళ కుటుంబాలను పలకరించిన పాపాన పోలేదని ఆరోపించారు. గొప్పలు చెప్పుకోవడానికి పరిమితమవుతున్నారేతప్పా.., మా ఆవేదన అర్థం చేసుకోవడం లేదని బత్తుల సోమయ్యా అగ్రంహం వ్యక్తం చేశారు. ఎప్పుడూ మాట్లాడినా

6 గ్యారెంటీల గురించే తప్పా.. ఉద్యమకారుల గురించి వాళ్ళ నోటి నుంచి ఒక్క మాట కూడా రాలేదని అన్నారు. ఎంత సిగ్గు చేటు.. ఉద్యమకారులకు ఇచ్చిన హామీలపై ఇప్పటికైనా ఒక ప్రకటన చేయక పోతే మరో ఉద్యమానికి ఖమ్మం నుంచే నాంది పలుకుతామని హెచ్చరించారు. ఉద్యమాలు మాకు కొత్త కాదని, అమరవీరుల సాక్షిగా శభధం చేశారు.

ఉపముఖ్యమంత్రి వినతి...అనంతరం పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు హాజరైన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ను సోమయ్య ఆధ్వర్యంలో కలిశారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో లో ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని వినతి పత్రం అందజేశారు. దీనికి భట్టి సానుకూలంగా స్పందించారు. ముఖ్యమంత్రితో చర్చించి త్వరలోనే సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం సోమయ్య తెలంగాణ ఉద్యమంపై రాసిన పుస్తకాన్ని ఉప ముఖ్యమంత్రి కి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా అధ్యక్షుడు అంబాల రామారావు, ప్రధాన కార్యదర్శి అంగిడి బిక్షం, సీనియర్ ఉద్యమకారుడు కోయ వెంకటనారాయణ, మలి దశ ఉద్యమకారులు తునికి పాటి లక్ష్మణ చారి, ఎస్ కే ఫక్రుద్దీన్, ఎస్.కె అఫ్జల్, అశోక్ సింగ్, కుర్రి ముత్తయ్య, ఉల్లోజు వెంకన్న, వడితీయా రాజేష్ నాయక్, ఉల్లంగి పద్మ, లక్ష్మీకాంతమ్మ, జాగాటి నాగేశ్వరరావు, రామాంజనేయులు, గజ్జల ఎల్లయ్య, ఎల్. రామస్వామి, కాలింగ్ గురువయ్య, ఏపూరి సత్యనారాయణ, పెద్దపాక విజయ్ కుమార్, గుగులోతు మంగి లాల్, ఆంగోతు రామ్మూర్తి, కూరపాటి కృష్ణమూర్తి, వడ్డే బోయిన వెంకటేశ్వర్లు, బొల్లికొండ పాపయ్య, తుడుం వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## సోనియా గాంధీ వల్లే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు

### అమెరికాలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు.. టీపీసీసీ ఎన్నారై సెల్ కన్వీనర్ యల్మారెడ్డి నరేందర్ రెడ్డి



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూన్ 2 (అక్షరంన్యూస్)**

సోనియా గాంధీ వల్లే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగిందని టీపీసీసీ ఎన్ఆర్ఐ సెల్ కన్వీనర్ యల్మారెడ్డి నరేందర్ రెడ్డి తెలిపారు టిపిసిసి ఎన్ ఆర్ ఐ యల్మారెడ్డి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో అమెరికాలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సందర్భంగా అమెరికా తెలుగు ప్రజలందరూ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిపిసిసి ఎన్ఆర్ఐ సెల్ కన్వీనర్ యల్మారెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఏర్పాటు కొరకై ఎన్ని అడ్డంకులు ఎదురైనా మొక్కవోని దీక్షతో సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసిందని సోనియాగాంధీకి తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ రుణపడి ఉన్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గడ్డంపల్లి రవీందర్ రాహుల్ నందిగామ వెంకటరెడ్డి పాల్గొన్నారు.

## రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్ ఫ్యాక్టరీలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 2 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్ఎఫ్‌సిఎల్) ఉద్యోగులు సోమవారం పలు కార్యక్రమాలను ఉత్సాహంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన అలోక్ సింగ్‌హాల్ (సీఈఓ), ఉదయ్ రాజ్హంసా (సీజీఎం ప్రాజెక్టు) జాతీయ పతాకాన్ని ఆవిష్కరించడంతో వేడుకలు ప్రారంభమయ్యాయి. జాతీయ పతాకాన్ని గౌరవించడం ద్వారా ఉద్యోగులు దేశం, రాష్ట్రం పట్ల తమ అంకితభావాన్ని చాటారు. ఈ సందర్భంగా అలోక్ సింఘాల్ తెలంగాణ ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. వ్యవసాయ, రసాయన రంగాల అభివృద్ధిలో ఆర్ఎఫ్‌సిఎల్ తోటి ఉద్యోగుల పాత్రను కొనియాడారు. సంస్థ నుండి నిరంతర మద్దతు ఉంటుందని తెలిపారు. రాష్ట్రం మొత్తంలో యూరియా ఉత్పత్తిలో 25 శాతం మేరకు ఆర్ఎఫ్‌సిఎల్ వంతుగా ఉండటాన్ని గర్వకారణంగా అభివర్ణించారు. ఆర్ఎఫ్‌సిఎల్‌లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు రాష్ట్ర విజయాలను స్మరించుకోవడంలో ఉద్యోగుల ఐక్యత, గర్వానికి ప్రతీకగా నిలిచాయి. రాష్ట్ర అభివృద్ధి, శ్రేయస్సు పట్ల సంస్థ నిబద్ధతను బలపరిచాయి. ఉద్యోగుల మధ్య స్నేహ భావం పెంపొందించి, శక్తివంతమైన పని వాతావరణాన్ని సృష్టించాయి.


## నూతనకల్ గ్రామంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం వేడుకలు..



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 2/ తల్లాడ (అక్షరంన్యూస్)**

తల్లాడ మండల పరిధిలోని నూతనకల్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ ఈ సందర్భంగా తెలంగాణ అమరవీరులకు నివాళులు అర్పించి, జెండా ఆవిష్కరణ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా ఏఈఓ త్రివేణి పంచాయతీ సెక్రటరీ శీలం రాంబాబు పాల్గొని జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా యువ నాయకుడు అడపా అనిల్ చౌదరి, కళ్యాణ్ పు వెంకటయ్య, వీరబాబు ముదిరాజ్, గ్రామ పంచాయతీ సిబ్బంది.గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తల్లాడ మండల బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు..



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 2/ తల్లాడ (అక్షరంన్యూస్)**

తల్లాడ పట్టణం నందు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక తల్లాడ రింగు రోడ్డు సెంటర్ వాజ్పేయి విగ్రహం దగ్గర జాతీయ జెండా ఎగురవేసి ఘనంగా వేడుకలు నిర్వహించి మిఠాయిలు తల్లాడ మండల బీజేపీ నాయకులు. పంచిపెట్టారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు చల్లా నాగులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కృషి చేసిన అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించారు, తెలంగాణ అభివృద్ధి బీజేపీ తో మాత్రమే సాధ్యమవుతుంది అన్నారు ఈ కార్యక్రమం లో జిల్లా కౌన్సిల్ నెంబర్ గాదె కృష్ణారావు బీజేపీ సీనియర్ నాయకులు ఆపతి రామారావు ఉద్దగిరి రామారావు మల్లిడు వెంకటేశ్వర్లు ప్రధాన కార్యదర్శి పెరికి కిరణ్ మండల నాయకులు కొత్త సత్యనారాయణ రెడ్డి తల్లపురెడ్డి భాసివిరెడ్డి సంగీతం సాయిచంద్ చౌడ నాగేశ్వరరావు వేము అశోక్ కటికి నరసింహారావు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.